ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.

Publisher & Editior:9391690609,office:7893003409

aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

సుప్రభ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 7 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 231 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

**బంగాళాఖాతంలో అల్పపీడనం..!**

**వచ్చే ఐదురోజులు తేలికపాటి వర్షాలు..!**



12లో


CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# పాలమూరు కరువు పాపం కాంగ్రెస్‌దే

- -దత్తత తీసుకున్న నాయకులు కశికెడు నీళ్లు తేలె
- -పాలమూరు కష్టం తొలగింది స్వరాష్ట్రంలోనే
- -గద్వాల ప్రాంతాన్ని గబ్బు పట్టించింది ఎవరు?
- -నీలం హయాంలోనేవాల్మీకి బోయలకు అన్యాయం
- -ఆంధ్రాలో ఎస్టీలు తెలంగాణలో బీసీలెట్లయిండ్రు?
- -ఎస్టీల్లో చేర్చాలని తీర్మానిస్తే కేంద్రం పట్టించుకోలె
- -పెండింగ్ ప్రాజెక్టులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసినం
- -కరివెన రిజర్వాయర్ పూర్తితో లక్షన్నర ఎకరాలకు నీళ్లు
- -పచ్చబడ్డ రాష్ట్రాన్ని కరగనాకేందుకే ఆ పార్టీల ఆరాటం
- -50 ఏండ్ల వెతలను మర్చిపోవద్దు.. మళ్లీ మోసపోవద్దు
- -దేవరకద్ర, గద్వాల, మక్తల్, నారాయణపేట
- -ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు








**హైదరాబాద్, నవంబర్ 6 (అక్షరం న్యూస్):**
ఒకేరోజు నాలుగు సభలతో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలమూరును సుడిగాలిలా చుట్టేశారు. దేవరకద్ర, గద్వాల, మక్తల్, నారాయణపేట ప్రచార సభలు పాలమూరు గుండెచప్పుడును వినిపించాయి. భారీగా తరలివచ్చిన ప్రజలు బీఆర్ఎస్ వెంటేనని నినదించారు. పాలమూరు 50 ఏండ్ల బాధలకు బాధ్యులెవరో వివరిస్తూ సాగిన అధినేత కేసీఆర్ పదునైన ప్రసంగం ప్రజలను ఆలోచింపజేసింది. ఉమ్మడి పాలమూరు కరువుకు కాంగ్రెస్ పార్టీనే కారణమని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు గోస తప్పదని, ఇందుకు మన పక్కనే ఉన్న కర్ణాటకే ప్రత్యక్ష ఉదాహరణ అని హెచ్చరించారు. కర్ణాటకలో వ్యవసాయానికి ఐదు గంటల కరెంటే ఇస్తున్నారని, కరెంటు కోతలతో నీళ్లలేక పంటలు ఎండుతుండటంతో అక్కడి కాంగ్రెస్ సర్కారుపై ప్రజలు తిరగబడుతున్నారని చెప్పారు. 'విద్యుత్ ఉన్నటువంటి గద్వాల, వనపర్తి సంస్థాలతో ఒకనాడు పాలుగారిన జిల్లాగా పేరొందిన పాలమూరును సమైక్య రాష్ట్రంలో కరువు గతిపట్టించారు.

మిగతా 2లో..

## నవంబర్ 30న కేసీఆర్ సినిమా
# బ్లాక్‌బస్టరే

### సెంచరీ కొట్టడం ఖాయం : మంత్రి కేటీఆర్

**వేములవాడ (అక్షరం న్యూస్):**
నవంబర్ 30న కేసీఆర్ సినిమా బ్లాక్ బస్టర్ కొట్టబోతోందని, సెంచరీ కొట్టడం ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వేములవాడ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మన తెలంగాణ స్టోరీకి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం మన నాయకుడు, మన ముఖ్యమంత్రి కేసీఆర్. ఇది బ్లాక్ బస్టర్. అవతల కాంగ్రెస్ సినిమాకు.. కన్నడ ప్రొడ్యూసర్, ఢిల్లీ డైరెక్టర్,

మిగతా 2లో..




## ఢిల్లీలో ప్రమాదస్థాయిలో
# వాయు కాలుష్యం..
### వారం రోజులు స్కూళ్లకు సెలవులు

న్యూఢిల్లీ : దీపావళికి ముందే ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. నవంబర్ 13 నుంచి 20 వరకూ వాహనాల రాకపోకలకు సంబంధించి మళ్లీ సరి-బేసి విధానం అమలుకానుంది. మరోవైపు నిర్మాణ పనులకు బ్రేక్ ఇవ్వడంతో పాటు 10, 12 తరగతులు మినహా మిగిలిన తరగతులను నవంబర్ 10 వరకూ నిలిపివేశారు. ఇక సోమవారం

మిగతా 2లో..



# ద్రోహుల 'చేతు'ల్లో తెలంగాణ పెట్టొద్దు

**కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయం**
**రేవంత్, ఉత్తమ్ మాటమీద నిలబడరు**
**ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలి: హరీశ్**
**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేశ్ ముదిరాజ్**



2లో..

# ముమ్మరంగా తనిఖీలు

**హైదరాబాద్ , నవంబర్ 6 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు కొనసాగుతున్నాయి. ప్రతి నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు తనిఖీలు చేసి నగదు, అక్రమ మద్యం పట్టుకొంటున్నాయి. సోమవారం హైదరాబాద్ జిల్లాలో రూ.1,63, 300ల నగదును సీజ్ చేశాయి. ఇప్పటివరకు రూ.3,49,75,450 నగదును సీజ్ చేసినట్టు ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. పోలీస్ అథారిటీ ద్వారా రూ.1, 82,85,265ల నగదు సీజ్ చేశామన్నారు. ఇప్పటికీ రూ.48,83, 66,411 నగదును సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. 600 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి.



# స్థానిక పోలీసులకు పోలింగ్ విధులు వద్దు

**ఓటింగ్ ప్రసారాలపై నిరంతర పర్యవేక్షణ**
**చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ వికాస్‌రాజ్**




**హైదరాబాద్ , నవంబర్ 6 (అక్షరం న్యూస్):**
పోలింగ్ కేంద్రాల వద్ద స్థానికంగా విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి డ్యూటీలు వేయొద్దని తెలంగాణ ఎన్నికల ప్రధాన అధికారి వికాజ్‌రాజ్ సూచించారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలో వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖలకు చెందిన పోలీస్ నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణకు ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను వివరించారు.

మిగతా 2లో..

# పాలమూరు కరువు పాపం కాంగ్రెస్‌దే

కృష్ణా నది పక్కనే పారుతున్నా గుక్కెడు నీళ్లకు నోచుకోలేదు. గద్వాల జిల్లాను గబ్బుపట్టించారు. కృ ష్ణా, తుంగభద్ర మధ్యలో ఉండే నడిగడ్డ ప్రాంతాన్ని ఎటూకాకుండా ఆగం చేసి.. కరువు ప్రాంతంగా మా ర్చిన పార్టీ కాంగ్రెస్సే. జిల్లాను దత్తత తీసుకున్న ముఖ్యమంత్రులు కూడా పునాదిరాళ్లు వేశారు తప్ప కశికెడు నీళ్లు కూడా తెచ్చిన పాపానపోలేదు. తెలంగాణ ప్రాజెక్టులను నాటి ఆంధ్ర పాలకులు రద్దు చేసి నా ఏ కాంగ్రెస్ నాయకుడు నోరు మెదపలేదు. అనంతపురం వరకు మా కృష్ణానీళ్లు తీసుకోపో అని మంగళహారతులు పట్టారు' అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

స్వరాష్ట్రంలోనే కరువు వెతలు తీరాయని వివరించారు. పెండింగ్ ప్రాజెక్టుల పూర్తితో పచ్చదనం పరుచుకుంటున్నదని, పాలమూరు ఎత్తిపోతలు పూ ర్తయితే ఇక ఢోకా ఉండదని తెలిపారు. పచ్చబడ్డ తెలంగాణను కరగనాకేందుకే కాంగ్రెస్, బీజేపీల ఆరాటం తప్ప ప్రజల కోసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవరకద్ర, మక్తల్, గద్వాల, నారాయణపేటలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాదసభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొని, ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంటు మాయమవుతుందని, ధరణిని తీసేస్తారని.. అదే జరిగితే మళ్లీ పైరవీకారులు, దళారుల రాజ్యమే వస్తుందని హెచ్చరించారు. ఓటేసే ముందు ఆలోచించాలని, బీఆర్ఎస్‌నే అఖండ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

మీ బిడ్డ కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించండి

కాంగ్రెస్ రాజ్యంలో నెట్టెంపాడు 20 వేల ఎకరా లు కూడా పారేది కాదని, ఇవాళ 1.60 లక్షల ఎకరాలకు పారుతుందని కేసీఆర్ తెలిపారు. రేలంపాడు రిజర్వాయర్ పెద్దగా చేసి నీళ్లు తీసుకెళ్తే ఇవాళ కొంచెం గద్వాల పచ్చబడ్డదని, గట్టు మండలానికి కూడా నీళ్లు కావాలని ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి అడిగితే గట్టు ఎత్తిపోతల పథకం చేపట్టామని, పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గద్వాలను జిల్లా కేంద్రం చేసుకున్నామని, అద్భుతమైన కలెక్టరేట్‌తోపాటు అన్ని ఆఫీసుల సముదాయాన్ని నిర్మించుకున్నామని తెలిపారు. తెలంగాణ రాకముందు గద్వాల ఎట్లుండేదో? ఇప్పుడు ఎట్లున్నదో? ఒకసారి ఆలోచించాలని సూచించారు. గద్వాల ప్రజల బిడ్డ కృష్ణమోహన్ రెడ్డిని గతం కంటే మరో 10 వేల ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆయకట్టులో మక్తల్ నంబర్ 1

సంగంబండ రిజర్వాయర్, బీమా ప్రాజెక్టు ఎన్నో ఏండ్ల కలని, కాంగ్రెస్, తెలుగుదేశం పాలకులు గెలికి అక్కడ పెట్టారు తప్ప వేటినీ పూర్తి చేయలేదని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాతే వాటిని పూర్తిచేశామని, సంగంబండ రిజర్వాయర్, భూత్పూర్ రిజర్వాయర్ నుంచి వస్తున్న నీళ్లతో మక్తల్, కృష్ణమండలం, మాగనూరు, నర్వ, అమరచింత తదితర మండలాల్లో దాదాపు 2 లక్షల ఎకరాలకు నీళ్లు పారుతున్నాయని, నేడు తెలంగాణలో అతి ఎక్కువ ఆయకట్టున్న నియోజకవర్గాల లెక్కతీస్తే మక్తల్ నంబర్ వన్ స్థానంలో ఉందని సంతోషం వ్యక్తంచేశారు.

ఆ నీటితోనే నేడు 150 చెరువులను నింపుతున్నామని, మక్తల్ పూర్తిగా పచ్చబడటం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి మాట గట్టిగా ఉన్నా మనసు మాత్రం వెన్నలాంటిదని తెలిపారు. తండ్రి నర్సిరెడ్డి తరహాలోనే రామ్మోహన్‌రెడ్డి మంచి ప్రజా నాయకుడిగా ఎదిగారని, ఆయన బాటలోనే నడుస్తున్నారని వివరించారు. రామ్మోహన్‌రెడ్డిని గెలిపిస్తే ఆత్మకూరు రెవె న్యూ డివిజన్‌సహా ఇతర అన్ని డిమాండ్లను నూరుశాతం పూర్తిచేస్తామని, ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే ఉత్తర్వులు జారీచేస్తామని భరోసా ఇచ్చారు. గతంకంటే మరో 10 వేల ఎక్కువ మెజార్టీతో రామ్మోహన్‌రెడ్డిని గెలిపించాలని, ఎన్నికలైన తర్వాత తానే స్వయంగా మక్తల్ విచ్చేసి ఒకరోజంతా పార్టీ నాయకులు, అధికారులతో గడిపి మక్తల్‌కు కావాల్సిన పనులన్నీ చేసిపెడతానని హామీ ఇచ్చారు.

పథకాల సాయం కూడా పెంచుతాం

తెలంగాణ రాకముందు మంచినీళ్లు, కరెంటు, సాగునీళ్లు లేవని, వలసలు, కరువులు, భయంకరమైన పేదరికం ఉండేదని కేసీఆర్ గుర్తుచేశారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత మూడు-నాలుగు నెలలు ఆర్థిక నిపుణులతో మేధోమథనం చేసి ఒక ప్రణాళిక వేసుకుని పింఛన్లను వెయ్యికి పెంచామని, ఆ తర్వాత 2 వేలు చేశామని, కల్యాణలక్ష్మి పథకాన్ని కూడా 50 వేలతో మొదలు పెట్టి లక్ష చేశామని వివరించారు. రాష్ట్ర ఆదాయం పెరుగుతున్న రీతిలోనే, ఉద్యోగుల వేతనాలను పెంచుతున్న తరహాలోనే సంక్షేమ పథకాల కింద అందించే సాయాన్ని పెంచుతూ పోతున్నామని తెలిపారు.

ఎన్నికల తర్వాత మార్చిలో పింఛన్లను తొలుత రూ.3 వేలకు పెంచనున్నామని, ఐదేండ్లలో 5 వేలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో మూడు కోట్ల టన్నుల ధాన్యం పండుతున్నదని, ఈనేపథ్యంలోనే రాష్ట్రంలోని 93 లక్షల మంది రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యాన్ని అందించనున్నామని వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా దళితబంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్ అని, రాష్ట్రంలోని ప్రతి దళితకుటుంబానికి రూ.10 లక్షలు అం దించేవరకూ పథకం కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేస్తామని, అందరూ మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.

మనం గొడగొడ ఏడ్సుకుంట వలసపోయిన నాడు ఒక కాంగ్రెస్, బీజేపోడు ఎవడన్నా జై తెలంగాణ అన్నడా? మన చెవులతో విన్నామా? మనం జై తెలంగాణ అంటే.. మనల్నే జైళ్లో ఏసిన్రు. చంపినరు. కొట్టినరు. లాఠీచార్జీలు చేసి అనేక కేసులు పెట్టినరు. కానీ.. ఏనాడూ జై తెలంగాణ అనలేదు.
-సీఎం కేసీఆర్

స్వరాష్ట్రంలో తీరిన కరువు

స్వరాష్ట్రంలో పాలమూరు రూపురేఖలు మార్చినట్టు సీఎం కేసీఆర్ వివరించారు. నాటి మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్యేల సాయంతో పెండింగ్‌లో ఉన్న నెట్టెంపాడు, బీమా, కల్వకుర్తి, కోయిల్‌సాగర్‌వంటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేశామని వివరించారు. పాలమూరు ప్రాజెక్టు ద్వారా నారాయణపేట, మహబూబ్‌నగర్, కొడంగల్, మక్తల్, దేవరకద్ర, జడ్చర్ల, షాద్‌నగర్ అన్ని ఎగువ ప్రాంతాలకు సైతం నీళ్లు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించామని, కాలువల తవ్వకం పనులు టెం డర్ల దశల్లో ఉన్నాయని, ఎన్నికల తర్వా త ఏడెనిమిది మాసాల్లో పనులు పూర్తి చేసి నీళ్లు ఇస్తామని భరోసా ఇచ్చారు.

వచ్చిన తెలంగాణ గట్టున పడాలె. పల్లెలు సల్లగా ఉండాలె. వ్యవసాయం స్థిరీకరణ జరగాలె. దానికోసం రైతుబంధు స్కీమ్ తీసుకొచ్చాం. అయినప్పటికీ మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అని మాట్లాడుతున్నారు. రైతుబంధు దుబారానా? రేవంత్ 4 గంటల కరెంట్ వేస్ట్ అని, 3 గంటలు ఇస్తే సరిపోతుందని అంటున్నాడు. వాళ్లను నమ్మి ఓటేస్తే కరెంట్, రైతుబంధు మాయమైతది. 24 గంటల కరెంటు కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలె.
-సీఎం కేసీఆర్

చేతికి ఓటేస్తే కరెంటు మాయం?

పక్కనే ఉన్న కర్ణాటకలో దారుణమైన పరిస్థితులున్నాయని, అక్కడి రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టిపోస్తున్నారని కేసీఆర్ తెలిపారు. అయినా అక్కడి ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇక్కడికి వచ్చి తాము 5 గంటలు కరెంటు ఇస్తున్నామని చెప్తున్నారని, 24 గంటలు కరెంటు ఇచ్చే రాష్ట్రానికి వచ్చి 5 గంటల కరెంటిస్తామని మాట్లాడేందుకు ఇజ్జతన్నా ఉండాలని నిప్పులు చెరిగారు. కర్ణాటక ప్రజలు నమ్మి ఓటేస్తే ఇప్పుడు 4 గంటలు కూడా కరెంటు ఇస్తలేరని వివరించారు. 'కాంగ్రెస్‌ను మళ్లీ తీసుకువచ్చుకుని కరెంటు మా యం చేసుకుందామా?' అని ప్రశ్నించారు. తాము గెలిస్తే ఆ ధరణిని కూడా తీసి బంగాళాఖాతంలో వేస్తామని రాహుల్‌గాంధీతోపాటు కాంగ్రెస్ నేతలందరూ చెప్తున్నారని, మరి ధరణి తీసేస్తే మరి పరిస్థితి ఏంటి? అని ప్ర శ్నించారు. కాంగ్రెస్‌నే బంగాళాఖాతం లో విసిరేయాలని, ఆ పని చేస్తనే తెలంగాణ బాగుంటదని పిలుపునిచ్చారు.

వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చేందుకు కృషిచేస్తాం

పాత పాలమూరు జిల్లాలోనే వాల్మీకి బోయలు అతిపెద్ద సంఖ్యలో ఉంటారని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. వారిని ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో నీలం సంజీవరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఆంధ్రా ప్రాంతంలోని బోయలను ఎస్టీల్లో చేర్చి, తెలంగాణ బో యలను మాత్రం బీసీల్లో చేర్చారని వివరించారు. ఆ కాంగ్రెస్ మొదటి సీఎం చేసిన పాపంవల్ల ఇప్పటికీ మనం బాధపడుతున్నామని తెలిపారు. వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చాలని ఇప్పటికే తెలంగాణ శాసనసభ రెండుసార్లు తీర్మానం చేసి, కేంద్రానికి పంపినట్టు గుర్తుచేశారు. అయినా మోదీ ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్టు కూడా లేదని, ఇప్పటికీ నిర్ణయం తీసుకోవడంలేదని మండిపడ్డారు. ఎన్నికల తర్వాత వాల్మీకుల తరఫున అవసరమైతే ఉద్యమం చేసైనా సరే కేంద్రం మెడలు వంచి వారికి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు.

ఆళ్ల కాదు.. చెక్‌డ్యామ్ వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి చాలా గట్టోడని, ఆయన పేరు ఇక నుంచి ఆళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి కాదని, చెక్‌డ్యామ్ వెంకటేశ్వర్‌రెడ్డి అని సీఎం కేసీఆర్ అభివర్ణించారు. పట్టుబట్టి 30 చెక్‌డ్యామ్‌లు మంజూరు చేయించి.. సుమారు లక్ష ఎకరాల్లో పంటలు పండించే స్థితికి తీసుకొచ్చారని కొనియాడారు. అలాంటి యువ నేతలను గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. చెట్లు పుట్టలు తిరిగి కరివెన రిజర్వాయర్ కట్టుకొన్నామని, అతి త్వరలోనే కరివెన ద్వారా 70 వేల ఎకరాలకు నీళ్లు పారుతాయని, వెరసి దేవరకద్రలోని లక్షా 50 వేల ఎకరాలకు నీళు అందుతాయని భరోసా ఇచ్చారు.

ఆ పార్టీలకు ఓటేందుకెయ్యాలి?

పిడికెడు మందితో ఉద్యమాన్ని ప్రారంభించి ఉప్పెనలా పోరాడితే, చావు నోట్లో తలపెడితే గత్యంతరం లేక తెలంగాణ ఇస్తామని చెప్పి ఒప్పుకొని కూడా ఏడాది కాలయాపన చేశారని, వందల మందిని బలితీసుకొని తెలంగాణ ఇచ్చారని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ సమాజం ఎంత వ్యతిరేకించినా, జబర్దస్తీగా కాంగ్రెస్ పాలకులు ఉన్న తెలంగాణను ఊడగొట్టి ఆంధ్రల కలిపారని, వందల మందిని కాల్చి చంపారని, తెలంగాణ దుస్థితికి కాంగ్రెస్సే కారణమని మండిపడ్డారు. పదేండ్లలో రాష్ట్రానికి మోదీ చేసింది గుండుసున్నా అని, మరి ఆ రెండు పార్టీలకు ఓటెందుకు వెయ్యాలని నిలదీశారు. 157 మెడికల్ కాలేజీలు దేశంలో కడితే.. తెలంగాణకు ఒక మెడికల్ కాలేజీ ఇయ్యలేదని, కొత్త జిల్లాలకు నవోదయ పాఠశాలలు ఇవ్వాలని చట్టంలో ఉన్నా తెలంగాణకు ఒక్కటీ ఇవ్వలేదని, నూరుసార్లు లేఖలు రాసినా స్పందన లేదని, మరి అలాంటి బీజేపీకి ఓటెందుకు వేయ్యాలని ప్రశ్నించారు. ఓటేసే ముందు ఆలోచించాలని, ఏమాత్రం పొరపాటు చేసినా వైకుంఠపాళి ఆటలో పెద్దపాము మింగినట్లయితదని, మళ్లీ మొదటికే వస్తామని హెచ్చరించారు.

పచ్చని పంటల నారాయణపేటే నా కోరిక

నారాయణపేట జిల్లా తెలంగాణలోనే ప్రత్యేకత కలిగి ఉన్నదని కేసీఆర్ తెలిపారు. తెలంగాణలో హైదరాబాద్ మున్సిపాలిటీ తర్వాత ఏర్పాటైన రెండో మున్సిపాలిటీ నా రాయణపేటని, ఆ తర్వాతనే చాలా మున్సిపాలిటీలు ఏర్పాడ్డాయని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందుకు ఉద్యమంలో నారాయణపేటలో అనేక సభలు పెట్టామని, ఆ రోజు ఎక్కడ చూసినా ఎడారిగా కనిపించేదని, పంటలు లేవని, వాన పడితే దేవుడి దయ, మొత్తం నారాయణపేట నుంచి బొం బాయికి బస్సులు, వలసలపాలైనం, కరువుల పాలయ్యామని గుర్తుచేశారు. రాజేందర్‌రెడ్డిని గెలిపిస్తే జిల్లా చేస్తామని చెప్పామని, హామీని నిలబెట్టుకున్నామని, ఎమ్మెల్యే, ప్ర స్తుత బీఆర్ఎస్ అభ్యర్థి రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నారాయణపేట ఎంతో అభివృద్ధిని సాధించిందని ప్రశంసించారు.

నారాయణపేటను జిల్లాగా చేయడంతోపాటు మెడికల్ కాలేజీ వచ్చిందని, నర్సింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీలతో అనేక సంస్థలను కూడా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. రాజేందర్‌రెడ్డి చురుగ్గా ఉంటారని, నియోజకవర్గాన్ని అన్ని విధాలు అభివృద్ధి చేసేందుకు అంకితాభావం తో కృషి చేస్తున్నారని అభినందించారు. పాలమూరు ఎత్తిపోతలతో సాగునీళ్లు రానున్నాయని, జయమ్మ చెరువును కూడా నింపేందు కు చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. కర్ణాటక బార్డర్‌లోని కానుగుర్తి వద్ద ఎత్తు ప్రదేశంలో రిజర్వాయర్ కట్టి లిఫ్ట్ పెట్టి నియోజకవర్గంలోని ఎత్తయిన ప్రాంతాలకు కూడా నీరందిస్తామని చెప్పారు. రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పాలమూరులో గంజికేంద్రాలు పెట్టిందే కాంగ్రెస్. జిల్లాను దత్తత తీసుకున్న సీఎంలు కూడా ఏమీ చేయలేదు. వలసపోయినా.. గొడగొడ ఏడ్చినా.. ఎవరూ మాట్లాడలేదు. మంత్రి పదవులిస్తే నోర్లు మూశారు. కాంట్రాక్టులు పట్టుకొని పైకి వచ్చారు తప్ప ఎప్పుడూ కాంగ్రెస్, బీజేపీ నేతలు మాట్లడలేదు. తెలంగాణ జెండా ఎత్తలేదు.
-సీఎం కేసీఆర్

కాంగ్రెస్ పాలనలోనే పాలమూరు సర్వనాశనం

కాంగ్రెస్ పాలనలోనే ఉమ్మడి పాలమూరు సర్వనాశనం అయ్యిందని కేసీఆర్ మండిపడ్డారు. 'పక్కనే కృష్ణమ్మ ఉన్న ఫలితమేమీ లేకపాయె.. పాలమూరు, నల్లగొండ, ఖమ్మంమెట్టు పండలు ఎండిపా యె' అని ఉద్యమంలో తానే స్వయంగా పాటలు రాశానని వివరించారు. 'గంజికేంద్రాలు పెట్టిందే కాంగ్రెస్. తుంగభద్ర, కృష్ణానదులు ఒర్సుకుంటా పారే జిల్లాలో గంజి, అంబలి కేంద్రాలు పెట్టించారు. తెలంగాణ ప్రాజెక్టులను నాటి ఆంధ్ర పాలకులు రద్దు చేసినా ఏ కాం గ్రెస్ నాయకుడు నోరు మెదపలేదు' అని మండిపడ్డారు. 1974లో నాడు బచావత్ ట్రిబ్యునల్ నదుల నీళ్ల పంపకాలు చేస్తుంటే పాలమూరుకు చెందిన ఒక్క కాంగ్రెస్ నేత కూడా తమకు నీళ్లు కావాలని అడగలేదని అన్నారు. 40-50 ఏండ్లపాటు కరువును, వలసలను అనుభవించిన తీరును జిల్లా మర్చిపోవద్దని, ఆ గతి పట్టించిన కాంగ్రెస్‌ని తరిమికొట్టాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

మళ్లీ వచ్చేది కారే.. సీఎం కేసీఆరే..

దేవరకద్ర ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

మూసాపేట, నవంబర్ 6: కాంగ్రెస్, బీజేపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మళ్లీ వచ్చేది కారే.. సీఎం కేసీఆరే అని ఎక్సైజ్ శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్ స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర లో సోమవారం జరిగిన ప్రజాఆశీర్వాద సభ లో మంత్రి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ లో 10 మంది సీఎం అభ్యర్థులున్నారని, సీఎం కుర్చీ కోసం కొట్లాడుతూనే ఉంటారని ఎద్దేవా చేశారు. 50 చోట్ల అభ్యర్థులు లేక ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి టికెట్లు కేటాయించారని తెలిపారు. బీఆర్ఎస్‌లో టికెట్లు ఆశించి భంగపడ్డ వారికి కాంగ్రెస్ టి కెట్లు ఇచ్చిందని, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, గద్వాలలో ఎవరికి టికెట్లు ఇచ్చిందో గమనించాలని తెలిపారు. బీఆర్ఎస్ వదిలేసిన వారిని పట్టుకొని మేం గెలుస్తున్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఆ పార్టీ అధ్యక్షుడికి దమ్ముంటే గాంధీభవన్‌లో కూర్చొని అభ్యర్థులను ప్రకటించాలని సవాల్ విసిరారు. పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం అవుతుందని చెప్పారు.

## స్థానిక పోలీసులకు పోలింగ్ విధులు వద్దు

రాజకీయ కార్యక్రమాలను వీడియోలు తీయడంపై అన్ని వీడియో నిఘా బృందాలకు శిక్షణ ఇవ్వాలని, అయితే వారు మొబైల్ ఫోన్లతో కాకుండా కచ్చితంగా కెమెరాలతోనే చిత్రీకరించాలని పరిశీలకులు సూచించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి, పెండింగ్‌లో ఉన్న అన్ని 6వ నంబరు ఫారాలను నవంబర్ 10 లోగా పరిష్కరించాలని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి అజయ్ వీ నాయక్, మాజీ ఐపీఎస్ అధికారి దీపక్ మిశ్రా, ప్రత్యేక వ్యయ పరిశీలకుడు రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి బాలకృష్ణన్ పాల్గొన్నారు.

వాస్తవ వార్తలు ప్రసారయ్యేలా చూడాలి

పోలింగ్ రోజున ఏదైనా ప్రతికూల వార్త ప్రసారమైతే నోడల్ అధికారి వెంటనే వాస్తవ వివరాలను తెలుసుకొని, వాటిని తిరిగి సంబంధిత ఛానళ్లకు తెలియచేసి వాస్తవ సమాచారం ప్రసారమయ్యేట్టు చూడాలని అధికారులకు సూచించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వారి సామర్థ్యం మేరకు పని చేయాలని డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ అజయ్ బాదూ, ఆదేశించారు. పంకజ్ శ్రీవాస్తవ్, డైరెక్టర్, ప్రత్యేక వ్యయ పరిశీలకుడు బాలకృష్ణన్ మధ్యాహ్నం సీఈవో కార్యాలయంలో ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సీనియర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం..!

ఉత్తర తమిళనాడు, పరిసర ప్రాంతాల్లో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుఫానుగా మారిందని, దాని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల వైపు గాలులు వీస్తున్నాయని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని.. వనపర్తి, మహబూబాబాద్, రంగారెడ్డి , నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో గడిచిన 24 గంటల్లో వాన కురిసింది.మరో వైపు పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి చేరాయి. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 15.5 డిగ్రీలకు చేరాయి. హైదరాబాద్ నగరంలో 22.8 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు 18-21 డిగ్రీల మధ్య ఉంటాయని.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 31-33 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు. ఆవర్తనం కారణంగా ఏపీలోనూ వర్షాలు కురుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

శ్రీసత్యసాయి, బాపట్ల, కృష్ణా, అనంతపురం, కర్నూలు, నంద్యాల, కడప జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతరామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

## ద్రోహుల 'చేతు'ల్లో తెలంగాణ పెట్టొద్దు

**హైదరాబాద్ , నవంబర్ 6 (అక్షరం న్యూస్):** కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను ద్రోహుల చేతుల్లో పెట్టొద్దని మంత్రి హరీశ్‌రావు కోరారు. ఫేక్‌గాళ్ల మాటలు నమ్మి రిస్క్‌లో పడొద్దని హితవు పలికారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వద్దనుకొని కాంగ్రెస్‌కు ఓటేసి రిస్క్ తీసుకుందామా? ఎకరానికి ఏడాదికి రూ. 10 వేలు ఇస్తున్న ప్రభుత్వాన్ని వద్దనుకుని కాంగ్రెస్‌కు ఓటేసి రిస్క్ తీసుకుందామా? అని ప్రజలను ప్రశ్నించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత నగేశ్ ముదిరాజ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి హరీశ్‌రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ పదేండ్లలో హైదరాబాద్‌లో కర్ఫ్యూ అనేదే లేకుండా ప్రజలు సుఖంగా, సంతోషంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే వారు కుర్చీల కోసం మతకల్లోలాలు సృష్టిస్తే మనకు రిస్క్ కదా అని పేర్కొన్నారు. వాళ్లకు ఓటేసి మనమెందుకు రిస్క్‌లో పడాలని ప్రశ్నించారు. కండ్లతో చూసింది.. చెవులతో విన్నది నమ్మాలని సూచించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ, ఇతర పార్టీలు కలిసి పోటీచేస్తే ఈసారి పొత్తులేకుండా పరోక్షంగా కలిసి పనిచేస్తున్నాయని ఆరోపించారు. రేవంత్, ఉత్తమ్‌కుమార్ మాట మీద నిలబడే వ్యక్తులు కాదని, ఏం చూసి వారికి ఓటెయ్యాలని ప్రశ్నించారు. పదేండ్ల ముందు, ఇప్పుడు తెలంగాణ ఎట్లుందనే విషయాన్ని ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

పాటలను మార్చి రాస్తున్నారు

అప్పట్లో 'తలాపున పారుతుంది గోదారి.. నీ చేను చెలక ఎడారి' అని, 'పల్లెపల్లెన పల్లేర్లు మొలిచే' అంటూ పాటలు రాసి తెలంగాణ కరువును కవులు కండ్లకు కట్టారని మంత్రి హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా పచ్చటి పొలాలు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. వీటిని చూసి ఇప్పుడు 'పల్లెపల్లెన పసిడి పంటలు పండె' అని పాటలు మార్చి రాయాల్సి వస్తున్నదని తెలిపారు.

గతంలో 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు' అని రాశారని.. నేడు ప్రతి నియోజకవర్గంలో 100 పడకల దవాఖాన, ప్రతి జిల్లాకు ఓ మెడికల్ కాలేజీ వచ్చాయని పేర్కొన్నారు. వలసలు తగ్గాయని, ఇపుడు ఇతర రాష్ట్రాల వారే ఇక్కడికి వలస వస్తున్నారని తెలిపారు. పది రాష్ట్రాల కూలీలకు పని కల్పిస్తున్నామని వివరించారు. మళ్లీ వచ్చేది కేసీఆరేనని, కాంగ్రెస్‌కు ఓటేసి ఎందుకు రిస్క్ తీసుకోవాలని ప్రశ్నించారు. హైదరాబాద్ న్యూయార్క్‌లా ఉందని సినిమా హీరో రజనీకాంత్ మెచ్చుకున్నారని, ఇక్కడున్న కాంగ్రెస్ గజనీగాళ్లకు మాత్రం ఇంకా అర్థం కావడం లేదని అన్నారు.

34 ఏండ్లు పనిచేసినా గుర్తింపు రాలే

తాను కాంగ్రెస్‌లో 34 ఏండ్లు పనిచేసినా తగిన గుర్తింపు లభించలేదని నగేశ్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలో బీసీలను మనుషులుగా కూడా చూడడం లేదని, పొన్నాల ఏడ్చుకుంటూ పార్టీని వీడారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్సీ ఎం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

## నవంబర్ 30న కేసీఆర్ సినిమా బ్లాక్‌బస్టరే

గుజరాత్ యాక్టర్. సినిమా అట్టర్ ఫ్లాప్ డిజాస్టర్. ఇది బ్లాక్ బస్టర్, అది డిజాస్టర్. రేపు తెలంగాణను ఎవరూ నడపాలనేది మోదీ, రాహుల్ కాదు డిసైడ్ చేయాల్సింది.. తెలంగాణ గల్లీ డిసైడ్ చేయాలి. ఢిల్లీ కాదు. మళ్లా ఢిల్లీకి మన జుట్టు ఇస్తే ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి దిగుతడు. ఏదో మాట్లాడి ఆగం చేస్తరు. వేములవాడలో పోటీ చేస్తున్నది లక్ష్మీనరసింహారావు కాదు.. కేసీఆర్ అనుకోవాలి. మీరు అవతలి పార్టీకి ఓటేస్తే.. అది పోయేది ఢిల్లీకి, గుజరాత్‌కు.. ఆ తర్వాత అన్యాయం జరిగేది మనకు. వేములవాడకు ఇండస్ట్రీలు తేవాలి అన్నారు. మంచి మెజార్టీతో గెలిపించండి. మీ నియోజకవర్గాన్ని నేను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తాను. మీకు ఇద్దరు ఎమ్మెల్యేలు అనుకోని ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలి. మెజార్టీ విషయంలో సిరిసిల్లతో పోటీ పడాలని కేటీఆర్ సూచించారు.

ఆ రోజు సిక్స్ పాయింట్ ఫార్ములా తుంగలో తొక్కిన ఇందిరాగాంధీ.. మనుమడు రాహుల్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడు. ఇక్కడికి వచ్చి సిక్స్ గ్యారెంటీలు అంటుండు.. సిక్స్ గ్యారెంటీ కాదు రాహుల్ గాంధీ. నవంబర్ 30న నిన్ను తెలంగాణ సిక్స్ కొట్టుడు ఖాయం. విరాట్ కోహ్లీ సెంచరి కొట్టినట్టు కేసీఆర్ సెంచరీ కొట్టి వంద సీట్లతో తప్పకుండా గవర్నమెంట్ ఏర్పాటు చేసుడు కూడా ఖాయం. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ అంటే నమ్మకం, భరోసా. సెంటిమెంట్లకు, ఆయిట్‌మెంట్లకు పడిపోకండి. మూడుసార్లు ఓడిపోయాను దండం పెడుతా అంటే పడిపోకండి. కులం కూడు పెట్టదు. సెంటిమెంట్‌తో ఏమీ కాదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## ఢిల్లీలో ప్రమాదస్థాయిలో వాయు కాలుష్యం..

ఉదయం 9 గంటలకు వాయు నాణ్యతా సూచి 437గా ఉందని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రకటించింది.

అయితే గత మూడు రోజులతో పోల్చితే ఇది కాస్త తగ్గినా ఇంకా ప్రమాదకర స్థాయిలోనే ఉంది. అంతకుముందు వాయు కాలుష్యంపై ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఇవాళ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి గోపాల్ రాయ్‌తోపాటు రవాణా శాఖ, ఢిల్లీ మున్సిపాలిటీ, పోలీస్, ఇతర శాఖలకు చెందిన సీనియర్ అధికారులు హాజరయ్యారు.కేంద్ర ప్రభుత్వం జారీచేసిన స్టేజ్-4 గ్రేడెడ్ రెస్పాన్స్ ప్లాన్ అమలుపై చర్చించిన అనంతరం సరి-బేసి విధానాన్ని తిరిగి అమలు చేయాలని, స్కూళ్లను ఈనెల 10 వరకూ మూసివేయాలని నిర్ణయించారు. వాయు కాలుష్య నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై ఈ భేటీలో విస్తృతంగా చర్చించారు.

# భార్య ఆత్మహత్య కేసులో మాజీ హోంగార్డుకు జైలు శిక్ష

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/నవంబర్.06/ అక్షరం లీగల్ న్యూస్ : భార్య ఆత్మహత్యకు కారణమైన హోంగార్డుకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జి.భానుమతి సోమవారం జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా... పాల్వంచ మండలం, జగన్నాధపురంకు చెందిన భూక్య లక్ష్మి తన పెద్ద కూతురు ప్రమీలను హోంగార్డు దారావత్ చంద్రుకు ఇచ్చి 15 సంవత్సరాల క్రితం వివాహం జరిపించారు.ప్రమిలకు హోమ్ గార్డ్ చంద్రు కు ఇద్దరు కుమార్తెలు. 16-12-2015 న బాగా త్రాగి వచ్చి చంద్రు భార్య ప్రమీలను కొట్టినాడు, భర్త దెబ్బలు తట్టుకోలేక ప్రమీల తల్లి ఇంటికి వచ్చి పడుకున్నారని, తెల్లవారి పిల్లలను స్కూల్ కు తీసుకొని వెళ్ళుటకు చంద్రు ఇంటికి వెళ్లిందని నిన్న ఎక్కడికి వెళ్లావు అని వ్రాయ లేని బూతులు తిట్టినాడని మనస్థాపం చెంది ప్రమీల చంద్రు ముందే కిరోసిన్ పోసికొని నిప్పు అంటించుకుందని అని17-12-2015 ఫిర్యాదు చేయగా అప్పటి పాల్వంచ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బి. సత్యనారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.అదేరోజు రాత్రి 10 గంటలకు ప్రమీల ప్రభుత్వ ఆసుపత్రి కొత్తగూడెంలో చనిపోయినది. దర్యాప్తు అనంతరం చంద్రు పై కోర్టులో చార్జీ దాఖలు చేయడం జరిగింది. కోర్టులో 10 మంది సాక్షులను విచారించారు. దారావత్ చంద్రుపై పై నేర%శీ% రుజువైనదని కోర్టు పేర్కొంటూ, భారత శిక్షాస్మృతి 306 ప్రకారం ఐదు సంవత్సరములు సాధారణ కారాగార శిక్ష, 3000 రూపాయల జరిమానా మరియు 498(ఏ) ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష, 1000 జరిమానా విధి%శీ%చారు. రెండు శిక్షలు ఏకకాలంలో అనుభవించాలని తీర్పు లో తెలిపారు. ప్రాసిక్యూషన్ ను అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మీరజ్ ఫిర్దౌసి నిర్వహించారు. ప్రస్తుత పాల్వంచ రూరల్ ఎస్సై జె.కార్తిక్, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎం హరి గోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ (పి.సి.)ఎస్.వెంకటేష్ లు సహకరించారు.

## ఎట్టకేలకు కాంగ్రెస్, సీపీఐ మధ్య కుదిరిన పొత్తు

### కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.06/అక్షరం న్యూస్**

హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేసే అంశంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నేత చాడ వెంకట్ రెడ్డితో సుదీర్ఘంగా చర్చించారు. గత కొంతకాలంగా ఇరు పార్టీల మధ్య పొత్తు విషయంపై చర్చలు అవగాహన ఉండటంతో ఫైనల్‌గా సీట్ల పంపకంపై చర్చించారు. ముందు నుంచి అంటున్నట్టుగానే సీపీఐకి కొత్తగూడెం సీటు ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి .దాంతో పాటు సీపీఎం ఎలాగూ పొత్తులో నుంచి బయటకు వెళ్లిపోయింది కాబట్టి వాళ్లకు ఇవ్వాలనుకున్న ఎమ్మెల్సీతో కలిపి రెండూ సీపీఐకే ఇస్తామని చెప్పటంతో కామ్రేడ్లు ఉప్పుకున్నారు. దింతో రేపు కొత్తగూడెం నుంచి పోటీ చేసేందుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సిద్ధమయ్యారు. నేడు నామినేషన్ దాఖలు చేసే అవకాశం ఉందని పార్టీ ముఖ్యనేతలు పేర్కొన్నారు.

## ఒక్క రూపాయి అడిగి మద్దతు కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఉదయ్ కుమార్

### వినూత్న రీతిలో ఓటు అభ్యర్థించిన కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం/నవంబర్ .06/ అక్షరం న్యూస్**

ఓటరు దేవుళ్ళారా.. మీ మనిషిగా మీ ముందుకు వస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త మార్పు తెచ్చేందుకు చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రతి ఒక్కరూ ఒక రూపాయి ఇచ్చి మీ ఓటు మద్దతు తెలపండి. ఐదేళ్లపాటు ఒక్క రూపాయి తీసుకోకుండా సేవకుడిగా పని చేస్తా అంటూ ఆజాద్ అధికార సేన పార్టీ బలపరుస్తున్న కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి ఇమంది ఉదయ్ కుమార్ జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని చిన్న బజార్ పెద్ద బజారులలో సోమవారం వినూత్న రీతిలో తన ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ఓటర్లను ప్రజలను అనేక ప్రలోభాలకు గురిచేసి ఓటు పొందిన పెద్దలు కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో ముఖం చాటేసారని స్వార్థపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి నిస్వార్థంగా సేవ చేసే సేవకుడిగా చేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను మీ అమూల్యమైన ఓటు ఒక్క రూపాయి ఇచ్చి మద్దతు తెలిపి తనను గెలిపించాలని కోరారు. మీరు ఇచ్చే ప్రతి రూపాయికి జవాబుదారీగా ఉంటానని స్వతంత్ర అభ్యర్థిగా అధిక మెజార్టీతో గెలిపించి తనను అసెంబ్లీ మెట్లు ఎక్కించాలని అభ్యర్థించారు. కొత్తగూడెం నియోజక వర్గాన్ని ఎంతోమంది నేతలు పాలించడం మనం చూశాం అభివృద్ధిలో అనేక ప్రాంతాలు ఆమడ దూరంలో ఉన్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా అనేక సమస్యలు నేటికీ వెక్కిరిస్తున్నాయి. ఈ దుస్థితి నుంచి ప్రజలను కాపాడాలంటే సరికొత్త మార్పు తేవాలంటే ఓటర్ దేవుడు ఇచ్చే ఓటు తీర్పుతో మన భవిష్యత్తును మార్చుకుందాం సరికొత్త మార్పును తెచ్చుకుందాం అంటూ ఇమంది ఉదయ్ కుమార్ అన్ని వర్గాల ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈసారి జరిగే ఎన్నికల్లో కొత్తవారికి అవకాశం కల్పించాలని ప్రజల ఆలోచిస్తున్నారని ఉదయన్నకే మా సంపూర్ణ మద్దతుతెలుపుతూ ఓటర్ దేవుళ్ళు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో ఉదయ్ కుమార్ వెంట ఆయన సతీమణి కృష్ణవేణి, ఇమంది గణేష్, సీనియర్ పాత్రికేయులు సీమకుర్తి రామకృష్ణ, చెంగపొంగు సైదులు, దశరథ్ రజువ, కమల్ ,రాకేష్ బిర్రు నరసింహారావు, ఆజాద్ అధికార సేన జిల్లా మహిళా అధ్యక్షురాలు మల్లూరి అనూష గరిమెళ్ళ పాడు గిరిజనం తదితరులు పాల్గొన్నారు.



# నాకు టికెట్ రాలేదని ఎవరు బాధపడొద్దు

### కార్యకర్తలు ధైర్యంగా ఉండాలి
### పార్టీ నిర్ణయానాకి కట్టుబడి ఉందాం టీపీసీసీ: సభ్యులు నాగా సీతారాములు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ సుజాతనగర్/ నవంబర్.06/ అక్షరం న్యూస్**

తనకు అసెంబ్లీ టికెట్ రాలేదని కార్యకర్తలు, అభిమానులు బాధ పడొద్దని, ఏఐసీసీ ఆదేశానుసారం టీపీసీసీ నిర్ణయాన్ని గౌరవించి ముందుకు సాగుదామని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కార్యకర్తలను ఉద్దేశించి ప్రకటన చేశారు . పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పటి నుండి తనకు చేదోడు వాదోడుగా ఉండి నాకు అండగ ఉన్న, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. నాయకుడు పార్టీ మారి వెళ్లిన కూడ మొక్కవోని ధైర్యంతో పార్టీ మీద అభిమానంతో అధికార పార్టీని ఎదిరించి నాతో పాటు జెండా మోసిన కార్యకర్తల సహకారం ఎప్పుడు మర్చిపోనన్నారు. స్థానిక సంస్థలు, మున్సిపల్, పార్లమెంట్ ఎన్నికల సమయంలో తన వెంట నడిచి తనకు ధైర్యాన్ని ఇచ్చిన కార్యకర్తలు, అభిమానులకు ఋణపడి ఉంటానని ఎవరిని మర్చిపోనని, రాబోయే రోజుల్లో కూడ మీకు అండగా ఉంటానని తెలిపారు. ఎవరు ఏ మాత్రం బాధపడొద్దని కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని పొత్తుల్లో భాగంగా అసెంబ్లీ సీటు సిపిఐ కి కేటాయించిందని ఎవరు నిరాశ పడొద్దని, బాధ పడొద్దని అందరం ఒకే కుటుంబంలా కలిసి ఉందామని విజ్ఞప్తి చేశారు.

# సంగెం మండల బిఆర్ఎస్ మత్స్యకారుల సంఘం బిజెపిలో చేరిక.

### -పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మొలుగూరి, డాక్టర్ కాళీ ప్రసాద్ రావు.



**వరంగల్ జిల్లా /సంగెం /నవంబర్ 06/అక్షరం న్యూస్.**

మండలంలో రోజురోజుకు బిజెపి బలం పుంజుకుంటుంది. నియోజకవర్గంలో గ్రామా గ్రామాలు బిజెపి పార్టీలో చేరుతూ పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావును భారీ మెజార్టీతో గెలిపించేందుకు ముందుకు సాగుతుంది. అందులో భాగంగా సోమవారం సంగెం మండలం మత్స్యకార శాఖ అధ్యక్షులు నీరేటి రాజు ఆధ్వర్యంలో వివిధ గ్రామాల మత్స్యకార శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు నార్లవాయి- తాడెం సూరయ్య, కొత్తగూడెం- చిర్రబోయిన కట్టయ్య, గవిచెర్ల- రావుల రాజేష్, ఆశాలపల్లి- గోనెల రవికుమార్, తీగరాజు పల్లి- హంస సంపత్, దాని రాజు, పెద్దపురం- నకినబోయిన రమేష్ లు బిఆర్ఎస్ పార్టీ నుండి బిజెపిలోకి చేరారు.వారికి బిజెపి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించిన పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై నియోజకవర్గంలోని యువకులు, సీనియర్ నాయకులు, ప్రజలు బిజెపి లో చేరుతున్నారని వారందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పరకాల నియోజకవర్గం లో బిజెపి జెండా ఎగరవేసేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్దలై ఉండాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ప్రభారి దేవునూరి మేఘనాథ్, బిజెపి నాయకులు మార్త రాజభద్రయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత నామినేషన్ లకు పటిష్ట బందోబస్త్

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి



**కరీంనగర్ జిల్లా బ్యూరో,06 నవంబర్ (అక్షరం న్యూస్):**

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ మొదలై నందున, ప్రక్రియ ముగిసే వరకు కమిషనరేట్ వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశా మన్నారు.దీనికి గాను అడిషనల్ డీసీపీ (శాంతి భద్రత లు) ఎ.లక్ష్మీనారాయణను నియమించారు. సాధారణ బందోబస్త్ విధుల్లో ఉన్న సిబ్బందితో పాటు, మూడు స్పెషల్ టాస్కోర్స్ టీం లను కేటాయించామని, అందు లో ఒక టీం నామినేషన్ సెంటర్ వద్ద మిగిలిన రెండు టీములు ర్యాలీలతో పాటు, ముగిసేంతవరకు వుండేలా విధులు కేటాయించామన్నారు. నగరంలోని సున్నిత మైన, శాంతి భద్రతలు సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాల్లో రూఫ్ టాపుల్లో సిబ్బందిని కేటాయించి బైనాక్యులర్ ద్వారా పర్యవేక్షించేలా, వీడియోకెమెరాల ద్వారా ర్యాలీని చిత్రకరించేలా చర్యలు తీసుకున్న మన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పూర్తిస్థాయిలో ప్రశాంత వాతావరణంలో నామినేషన్ గడువు, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రత చర్యలు తీసుకున్నామన్నారు.

## కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్

**కరీంనగర్ జిల్లా బ్యూరో,06 నవంబర్ (అక్షరం న్యూస్):**

కరీంనగర్ జిల్లాలోని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల కొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసు కున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేసారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే వ్యక్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలనీ, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము లక్ష రూపాయలు చెల్లించాల్సి వస్తుందని లేనియెడల జైలు శిక్షకూడా విధించబడుతు దని వారికి తెలపలన్నారు. దానితో పాటు వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, అలసత్వం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తప్పవన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావాళిని పక్కడ్బదీగా అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్సై చంద్రశేఖర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం

### లక్ష్మీ తండాలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/ (అక్షరం న్యూస్ )నవంబర్ 6 :**

లక్ష్మి తండాలో గడప గడప ప్రోగ్రాం సోనియా గాంధీ గారు ప్రవేశపెట్టిన 6 పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ..స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం.ఇందిరా ఓటు వేయాలని గడపగడపకు తిరిగి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించడం జరిగింది..ఈ ప్రచారం లో భాగంగా మాజీ సర్పంచ్ దస్రు నాయక్,యువకులు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు, ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదిష్ చందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలోకోళ్ల.రవి గౌడ్,జోగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కావటి.భాస్కర్ యాదవ్,మినుములు వెంకట్ రెడ్డి, గ్యార,నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షులు భీమ నాయక్, పొకల.శ్రీనివాస్,యమంకి శ్రీనివాస్ అయత్ అలీ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు నీలం.యువరాజు యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్.చీటకోయిల కన్ని,అభినయ్,దినేష్ కార్యకర్తలు నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పూర్తి స్థాయిలో భద్రత ఏర్పాట్లు

**ఎన్నికల నియమావళి ఉల్లంఘించే పొలిటికల్ ట్రబుల్ మాంగర్స్ మరియు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే రౌడీ షీటర్స్ కి కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరికలు జారీ.**

**వీణవంక మండలలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్**





**కరీంనగర్ జిల్లా బ్యూరో,06 నవంబర్ (అక్షరం న్యూస్):**

సోమవారంనాడు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని వీణవంక మండలం నందు అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఏ లక్ష్మినారాయణ జెండా ఊపి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అడిషనల్ డిసిపి మాట్లాడుతూ దాదాపు 102 మంది పోలీసులతో వీణవంక మండల కేంద్రంలో ఈ కవాతు నిర్వహించారు. ఈ కవాతులో కేంద్ర సాయుధ బలగాల తో పాటు జిల్లా పోలీసులు , స్థానిక పోలీస్ అధికారులు ,డాగ్ స్క్వాడ్, స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీమ్స్. పాల్గొన్నారు .భద్రత ఏర్పాట్లలో భాగంగా కేంద్ర సాయుధ బలగాలు జిల్లాకు కేటాయించారన్నారు. ఎన్నికల కోడ్ ముగిసే వరకు కేంద్ర సాయుధ బలగాలు జిల్లా అధికారులతో కలిసి పని చేస్తాయన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని భద్రతా దృష్ట్యా ఎనిమిది కేంద్ర సాయుధ బలగాలు జిల్లా కు కేటాయించారని వాటిలో ఇప్పటికే మూడు కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నా యన్నారు వీరిని ప్రస్తుతానికి హుజరాబాద్,చొప్పదండి, కరీంనగర్ లకు కేటాయించామన్నారు. ప్రజల్లో ఎన్నికల నియమావళి, ఉల్లంఘనలపై అవగాహన, 100 డయల్ ,1950 టోల్ ఫ్రీ నెంబర్,సి- విజిల్ ఆప్ లపై అవగాహన కల్పించామన్నారు. ఫ్లాగ్ మార్చ్ యొక్క ముఖ్య ఉద్దేశం ,ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతాభావాన్ని కల్పించడమే కాకుండా చట్టాన్ని, ఎన్నికల నియమాలని ఉల్లంఘించే రాజకీయ ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్స్ ని పిలిపించి ప్రజల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వించి హెచ్చరించా మన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఏసీపీ జీవన్ రెడ్డి,ఇన్ఫసెక్టర్ లు జమ్మికుంట టౌన్ రమేష్, జమ్మికుంట కె కిశోర్, హుజురాబాద్ రమేష్ , వీణవంక ఎస్సై ఎండి అసిఫ్ మరియు పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## నా రక్తమే కాదు, నా జీవితమే కౌశిక్ అన్నకు అంకితం

### నేను కౌశిక్ రెడ్డి డై హార్ట్ ఫ్యాన్ ఠాగూర్



**కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/నవంబర్06 (అక్షరం న్యూస్):**

ఒక మనిషిని ఇంకొరూ ఇష్టపడాలంటే వారిలో కొన్ని లక్షణాలు నచ్చి ఇష్టపడతారు. మరి కొంతమంది మరింత అభిమానం ఉంటే వారిని ఆరాధించడం చూస్తాం. చెప్పలేనంత అభిమానం ఉంటే దేవుడులా కొలిచే వారిని చూశాం, ఇంకొంత మంది తమ అభిమానాన్ని అందరికంటే ఎక్కువ చూపించాలని తమ ఒంటిపై టాటూ వేసుకోవడం చూశాం. అంతే తప్పా ఇంకే విధంగా మనం ఒక వ్యక్తిపై అభిమానాన్ని చూపించడం చూడలేదు. వీటన్నిటికీ భిన్నంగా ఒక యువకుడు తన అభిమానాన్ని వినూత్నంగా చూపించి ఆ నాయకుడితో పాటు అందరి మనసులు గెలుచు కున్నాడు. తను అభిమానించే నాయకుని ఫోటోని రక్తంతో తయారు చేసి ఇవ్వడాన్నీ చూస్తే తనకి ఆ నాయకుడు అంటే ఎంత అభిమానం ఉందనేది అర్థ మవుతుంది. ఆ యువకుని అభిమానానికి నాయకుడు ఒకవైపు రక్తంతో ఫోటో వేయడాన్ని చూసి బాధపడుతూ రెండో వైపు యువకుని అభిమానానికి ముగ్ధుడై హక్కున చేర్చుకున్నాడు. హుజురాబాద్ నియోజక వర్గం వీణవంక లోని రేణిగుంట్ల ఠాగూర్ తన అభిమాన నాయకుడు హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటాన్నీ తన రక్తంతో తీర్చిదిద్ది సోమవారం హుజురాబాద్ లోని కౌశిక్ రెడ్డి నివాసానికి వచ్చి అందించాడు. ఈ సందర్భంగా యువకుడు మాట్లాడుతూ తనకు కౌశిక్ రెడ్డి అంటే ఎనలేని అభిమానమని అందుకే ఇలా చేశాను అన్నారు .నా ఒంట్లో రక్తమే కాదు నా జీవితమే కౌశిక్ అన్న కోసం అంకితం ఇస్తా అన్నాడు. ఒక రోజు నాకు ఆపద వస్తే ఏ నాయకుడికి చెప్పిన సమస్య పరిష్కారం కాలేదని, నేనెవరో తెలియకుండానే అన్న నాకు ఒక ఆపద ఉంది అని ఫోన్ చేశాను. వెంటనే స్పందించి నిమిషాల్లో నాకు వచ్చిన ఆపదను తొలగించాడని అన్నారు.

# సింగరేణి కార్మికన్నలను కడుపులోపెట్టుకుని కాపాడుతున్న సిఎం కేసీఆర్.

**సింగరేణి సంస్థ మనుగడ తెలంగాణ ప్రభుత్వం ద్వారానే సాధ్యం.**

**కారు గుర్తు కు ఓటు వేసి సిఎం కేసీఆర్ రుణం తీర్చుకోవాలి.**

**రామగుండం శాసనసభ్యులు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**









**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 6/అక్షరం న్యూస్:**

సింగరేణి కార్మికన్నలను కడుపులోపెట్టుకుని కాపాడుతుంది సిఎం కేసీఆర్ అని సింగరేణి కార్మికుని బిడ్డగా కార్మికుల కష్టసుఖాలు తెలిసిన వాడిగా ఉద్యమ నాయకుడిగా మీకు మరింత సేవలందించడానికే తపన పడుతున్నానని బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గ అభ్యర్థి,ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.గోదావరిఖని ప్రధాన చౌరస్తా లోని టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం లో ఆర్జీ వన్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిలుగా టిబిజికెఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావు, ఎమ్మెల్యే కోరుకంటి చందర్,టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య,ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మన్ రావు, నూనే కోంరయ్యలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ కోల్ ఇండియాలో ఎక్కడా లేనివిధంగా ఉద్యోగ విరమణ వయస్సును 61 సంవత్సరాలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దే నన్నారు.మారుపేర్ల సవరణ మినహా సాధారణ ఎన్నికలలో,గుర్తింపు కార్మిక సంఘ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి కేసీఆర్,టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవితక్క నెరవేర్చారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పోగొట్టిన వారసత్వ ఉద్యోగ హక్కును మెడికల్ ఇన్ వాలిడేషన్ పేరుతో తిరిగి పునరుద్ధరించడం జరిగిందన్నారు. సింగరేణి కార్మికులు దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులతో సమానమని,వారి ఐటీ రద్దు కోసం అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే,బిజెపి కేంద్ర ప్రభుత్వం దానికి ఆమోద ముద్ర వేయలేదన్నారు. దానికి తోడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి,కుంభకోణాలను సాకుగా చూపి బొగ్గు గనుల ను వేలం పాట ద్వారా ప్రైవేటుపరం చేసే ఎంఎండిఆర్ -2014 యాక్ట్ ను ప్రవేశపెట్టిందన్నారు.గనులను ప్రైవేటుపరం చేస్తే లాభాల వాటా కార్మికులకు ఎలా లభిస్తుందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసేందుకు ఆజ్యం పోస్తున్న కాంగ్రెస్,బిజెపి పార్టీలకు ఈ ఎన్నికలతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలోనూ లేని సంక్షేమ పథకాలను తెలంగాణలో ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు. సంపద పెంచాలి పేదలకు పెంచాలి అనే గొప్ప సంకల్పంతో పాలన చేస్తున్న కేసీఆర్ కి రాష్ట్రసాధనలో ఏ విధంగా అండగా ఉన్నామో,భాగస్వాములమయ్యా మో,బంగారు తెలంగాణ నిర్మాణంలో, అభివృద్ధిలో కూడా భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో గత పాలకులు ఎవరూ చేయని అభివృద్ధిని చేసి చూపించానని,గతంలో మన గోదావరిఖనిలోని వైద్యశాలల్లో కనీసం వెంటిలేటర్ సౌకర్యం కూడా ఉండేది కాదని,కార్మికులకు ఏ జబ్బు వచ్చినా ప్రైవేట్ హాస్పిటల్స్ కి రెఫర్ చేయాల్సిన పరిస్థితి ఉండేదని,కోట్లాది రూపాయలు ప్రైవేట్ హాస్పిటల్లకు ధారా దత్తం చేయాల్సి వచ్చిందన్నారు. చేసిందన్నారు.కార్మికులకు,ప్రజలకుఅనారోగ్యపరమైన ఏ అవస్థ వచ్చినా ఏ ప్రైవేటు హాస్పిటల్ ను ఆశ్రయించాల్సిన అవసరం లేకుండా జిల్లా కేంద్రం కాకపోయినా ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఒప్పించి మెప్పించి,గోదావరిఖనిలో మెడికల్ కళాశాలను తీసుకురావడం జరిగిందన్నారు.330 పడకలు,60 మంది నిష్ణాతులైన ప్రొఫెసర్లు,సింగరేణి కార్మికులకు స్పెషల్ వార్డు,వారి పిల్లలకు ఎంబిబిఎస్ సీట్లలో ఐదు శాతం కోటాను ముఖ్యమంత్రి కేసీఆర్,వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు తో ప్రకటింపజేసిన విషయం గుర్తు తెచ్చుకోవాలన్నారు.నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం ఐటి,ఇండస్ట్రియల్ పార్కులను కూడా త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని,అందుకని ఇటీవలనే గోదావరిఖనికి వచ్చిన ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ తో శంకుస్థాపన చేయించడం జరిగిందన్నారు.రామగుండంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అయిన తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే, రామగుండంను దత్తత తీసుకొని సకల సౌకర్యాలు సమకూరుస్తానని మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీని మరొకసారి స్మరణకు తెచ్చుకోవాలన్నారు.

నా జీవితం ఉన్నంతవరకు మీ సంక్షేమం కోసమే పరితపించే నన్ను,కారు గుర్తుకు ఓటు వేసి మరొకమారు ఎమ్మెల్యేగా గెలిపించి మీకు సేవ చేసే అదృష్టాన్ని కలిగించాలని,తద్వారా కెసిఆర్ ని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా చేసి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో నాయకులు గండ్ర దామ్మెదర్ రావు, కనకం శ్యాంసన్,జహిద్ పాషా,వెంకటేష్,మండ రమేష్ గౌడ్,చెలకలపల్లి శ్రీనివాస్,శేషగిరి,నాయుని మల్లేశ్, బాల రాజ్ కుమార్,దెవ వెంకటేష్,వడ్డెపల్లి శంకర్,పుట్ట రమేష్,కుశనపల్లి శంకర్,మాల్లారెడ్డి,గండు శ్రావన్, దాసరి శ్రీనివాస్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీగా ఓటును వినియోగించుకోవాలి

**ఓటుహక్కు 18సంవత్సరాలు నిండిన వారందరి బాధ్యత**

**మహళలు వారిహక్కులను స్వతంత్ర్యంగా వినియోగించుకోవాలి**

**మెరుగైన సమాజం కోసం అవసరమైన ప్రభుత్వాన్ని ఓటు ద్వారానే ఎంచుకోగలం**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ జిల్లా బ్యూరో,06 నవంబర్ (అక్షరం న్యూస్):**

భారత రాజ్యాంగం చే కల్పించబడిన ఓటుహక్కును డబ్బు, బహుమతి మొదలగు ప్రలోభాలకు లోను కాకుండా నిజాయితీగా వాడుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన స్వీప్ ఓటు అవగాహన కార్యక్రమంలో, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, భారతరాజ్యాంగా ద్వారా పౌరుల కు కల్పించబడిన ఓటు హక్కును తాత్కాలికమైన ప్రలోభాలకు ఆకర్షితులు కాకుండా, రేపటి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అందుకు అనువైన వారిని ఓటు ద్వారా ఎంచుకోవాలని అన్నారు. వాహనాన్ని నడపాలంటే అందుకు డ్రైవింగ్ లైసెన్స్ ఎంత ముఖ్యమో, ప్రభుత్వాలను ఏర్పరచాలంటే ఓటుకూడా అంతే ముఖ్యమని, అందుకు 18 సంవత్సరాలు పూర్తయిన వారందరు ఓటు హక్కు విధిగా పోందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సమాజంలో మహిళలకు కల్పించిన హక్కులను స్వతంత్ర్యంగా వాడుకునే అవకాశాలు కల్పించాలని, పురుషులతో సమానంగా హక్కులను సాధించి ప్రజాప్రతినిధిగా, బాధ్యతాయుత మైన అధికారిగా ఎదిగిన మహిళ తాను నిర్వర్తించాల్సి న బాధ్యతలను వారి తరపున ఆమే భర్త, ఇతరుల ప్రమేయం లేకుండా జరగాలని, ఆ దిశగా ధైర్యంగా విధులను నిర్వర్తించేలా మనల్ని మనం దృడంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు. మెరుగైన సమాజం కొరకు అవసరమైన ప్రభుత్వాన్ని ఓటుద్వారానే ఎంచు కోగలమని, ఆటువంటి ఓటుహక్కును స్వతంత్ర్యంగా వాడుకోవడం మాత్రమే కాకుండా, మన కుంటుంబ సభ్యులు, ఇరుగుపొరుగు వారుకూడా సద్వినియోగం చేసుకునేలా చేసి వంద శాతం ఓటింగ్ సాధించా లన్నారు. ఓటును వినియోగించు కోలేనప్పుడు, ప్రశ్నించి ఎదురించే అధికారాన్ని కూడా కోల్పొతామనే భావన ప్రతిఓక్కరు కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో చివరగా కలెక్టర్ ను శాలువాతో అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మీ, పిడి మెప్మా బి.రవీందర్, ఇతర అధికారులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## నేడు కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా నామినేషన్



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) నవంబర్ 6 :**

స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా ( నేడుమంగళవారం) ఉదయం 11 గంటలకు స్టేషన్ ఘనాపూర్ ఆరో కార్యాలయంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండలం ప్రజా ప్రతినిధులు,గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు హాజరుకావాలని మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియ అనంతరం చౌరస్తాలో గల శివాజీ విగ్రహం వద్ద సమావేశం కలదని ఆయన తెలిపారు

## భద్రాచలం లో 3.70 లక్షల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 6/ అక్షరం న్యూస్ :**

ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు కూనవరం చెక్ పోస్ట్ , భద్రాచలం వద్ద మధు ప్రసాద్ ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది ఎన్నికల విధులలో భాగంగా వాహనాలు తనిఖీ చేస్తుండగా విజయవాడ కు చెందిన పొడి శెట్టి యశ్వంత్, రెడ్డి అశోక్ మరియు గుడి పూడి దుర్గాప్రసాద్ లు విజయవాడ లో కూలి పనులు చేసుకుంటున్నారు, వీరు మోటార్ సైకిల్ పై 13 కిలోల గంజాయి ని ఆంధ్ర ఒరిస్సా సరిహద్దులలోనీ సీలేరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తీ వద్ద కొనుగోలు చేసి విజయవాడ లో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తుల కు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. ఇట్టి పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 13 కిలోల గంజాయి ఒక మోటార్ సైకిల్, రెండు సెల్ ఫోనులను స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటి విలువ 3.70 లక్షలు ఉంటుంది. భద్రాచలం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురిని నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగింది.



## దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కు తప్పక వినియోగించుకోవాలి

**ఓటు హక్కు వినియోగించుకొని యువతకు ప్రేరణగా నిలవాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ జిల్లా బ్యూరో,06 నవంబర్ (అక్షరం న్యూస్):

దివ్యాంగులు వయోవృద్ధులు ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం నగరంలోని గాంధీ రోడ్ లో ఉన్న ప్రభుత్వ దివ్యాంగుల, వయోవృద్ధుల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు, వయోవృద్ధులతో మాట్లాడుతూ 80 ఏళ్ల వయసు పైబడిన వృద్ధులు, పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లలేని దివ్యాంగుల కోసం ఎన్నికల కమిషన్ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే వీలు కల్పించిందని చెప్పారు. అందుకు అర్హత ఉన్న వారంతా '12 డి' ఫారం నింపాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, బిఎల్వోలు సహకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ వికలాంగుల, వయోవృద్ధుల వసతి గృహంలో ఉన్న ఓటర్లు తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగులు, వయోవృద్ధులు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకుని తద్వారా మిగతా ఓటర్లకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ప్రభుత్వం కల్పించిన ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని వయోవృద్ధుల ఆశ్రమాల్లో ఉంటున్న వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రతి పోలింగ్ సెంటర్ వద్ద వయోవృద్ధులు, వికలాంగుల కోసం తాము అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, ఎటువంటి అసౌకర్యం లేకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డిఆర్డిఓ సంధ్యారాణి, డి.ఎస్. టి.డి.ఓ రాజేశ్వరి, ఎఫ్.ఆర్. ఓ స్వర్ణలత, వార్డెన్ రాధిక తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటి ప్రచారంలో ఓడితెల పద్మశ్రీ శ్రీనివాసరావు



**కరీంనగర్ జిల్లా బ్యూరో,హుజురాబాద్/నవంబర్05 (అక్షరం న్యూస్):**

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఇందిరా నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి ఓడితెల ప్రణవ్ బాబు తల్లి పద్మశ్రీ శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని ఆరు గ్యారెంటీ పథకాలను వార్డు. సభ్యులందరికి ఇల్లు ఇల్లు తిరుగుతూ వివరించి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి ప్రణవ్ బాబును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత, జిల్లా ఉపాధ్యక్షురాలు సుశీల, ఎర్ర రవి, తిరుపతి, శ్రీనివాస్ గౌడ్, సునిత,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం పట్టణ ప్రజలకు ఓటర్లకు విజ్ఞప్తి



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 6/ అక్షరం న్యూస్ :**

డాక్టర్ తెల్లం వెంకట్రావు అనే నేను భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను...రాజకీయాలకు అతీతంగా భద్రాచలం నియోజకవర్గం తో అన్ని వర్గాల ప్రజలతో గత 20 ఏళ్లుగా వైద్య రంగంలో ఉండి ప్రజల సేవ చేస్తున్నాను.వైద్య సేవలతో పాటు గత మూడు పర్యాయాలుగా ప్రజలకు సేవ చేద్దామని ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతిసారి నియోజవర్గంలో నేను ఓడిపోయాను. భద్రాచలం నియోజకవర్గంతో సంబంధం లేని వ్యక్తి కనీసం భద్రాచలం మూలాలు తెలియని వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించారు.ఒక అవకాశం నాకు ఇవ్వండి స్థానికుడిగా ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా భద్రాద్రి పట్టణ ప్రజలను ప్రార్థిస్తున్నాను.నేను స్వతహాగా డాక్టర్ ని. డాక్టర్ అనేవాడు పేషంట్ కి అబద్ధాలు చెప్పడు ఉన్నటువంటి రోగాన్ని చెప్పి అట్టి జబ్బులు నయం చేస్తాడు.అలాగే భద్రాచల నియోజకవర్గంలో నేను కూడా ఎటువంటి అబద్దాలు చెప్పకుండా డాక్టర్ గా ఏ విధంగా అయితే ప్రజలకు సేవ చేశాను అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు కూడా నికార్సైన డాక్టర్ గా నికార్సైన భవిష్యత్తు ఎమ్మెల్యేగా సేవ చేసే భాగ్యం కల్పించండి.భద్రాచలంలో తెలంగాణ ప్రభుత్వం ఏమీ అభివృద్ధి చేసింది అని చెప్పే ప్రజలకు విజ్ఞప్తి.ఒక్క సారి అవకాశం ఇవ్వండి.భద్రాచలంను సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తా. ఇది డాక్టర్ తెల్లం వెంకట్రావు గా నా హామీ.

## 25వ వార్డులో బిఆర్ఎస్ జోరుగా ప్రచార హెూరు..



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్ -6 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణ కేంద్రంలోని 25వ వార్డు పద్మ నగర్ లో బిఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్ కుడికాల రవికుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాన రవి ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో మళ్ళీ కేటీఆర్ ని ఎమ్మెల్యేగా గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. మరిన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని, బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో 25వ వార్డు అధ్యక్షులు భారత్ దత్తాద్రి తో మహిళ నాయకులు కర్నే లక్ష్మి, కార్యకర్తలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోహెడ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

**అడుగడుగునా ఘన స్వాగతం పలికిన ప్రజలు**



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 06(అక్షరం న్యూస్)**


కోహెడ మండలం వరుకోలు, రాంచంద్రాపూర్, ఎర్రగుంటపల్లి,వింజపల్లి, చంచల్ చెరువుపల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గం లో జరిగిన అభివృద్ధిని చూడండి, గత రెండు పర్యాయాలు మీ వాడిగా నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించాలంటే మూడవసారి, ఈనెల నవంబర్ 30న జరిగే తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ కారు గుర్తుకే ఓటేసి కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీని మరొకసారి గెలిపించుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో ప్రతి గ్రామంలో ప్రజలు మహిళలు ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు, బీఆర్ఎస్ శ్రేణులకు, మంగళహారతులతో, కోలాటాలతో,డప్పుచప్పులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్ జెడ్పిటిసి నాగరాజు శ్యామల మధుసూదన్ రావు, సహకార సంఘం చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పేర్యాల రాజేశ్వరరావు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మరియు ఆవుల చిన్న మహేందర్, చిట్యాల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పీఠం ఎవరిని వరించునో ..?

- ప్రచారంలో దూసుకెళ్తున్న ప్రధాన పార్టీలు..
- అధికార పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు...
- ప్రజా బాట పట్టిన కాంగ్రెస్, బిఆర్ఎస్
- ఈ నెల 30న ఎన్నికల పోలింగ్...
- సీటు దక్కించుకోవాలని నాయకుల ఆత్రుతం..

వరంగల్, నెక్కొండ, నవంబర్ 06,అక్షరం న్యూస్:-




నర్సంపేట నియోజకర్గంలో ఎన్నికల హవా కొనసాగుతోంది. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నగారా మోగించిన మొదలు.. నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు ప్రచారం బాట పట్టాయి.మొదటి దఫాగా అధికారం చేపట్టిన బీఆర్ఎస్.. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్,కాంగ్రెస్, మధ్యే పోటీ ఉండనుంది. జిల్లాలో యువ ఓటర్లు, మహిళా ఓటర్లే.. అభ్యర్థి ముఖచిత్రాన్ని నిర్ణయించనున్నారు.నర్సంపేట నియోజకవర్గం లో ఓటర్లే ప్రధానంగా అభ్యర్థుల జాతకాన్ని నిర్ణయించనున్నారు.

- ప్రధాన పార్టీలే బరిలో....

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి అభ్యర్థి దొంతి మాధవరెడ్డి, కొసమెరుపుగా పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉంటారని తెలుస్తోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు నర్సంపేట నియోజకవర్గంలో ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ నుండి దొంతి మాధవరెడ్డి, తో సైతం ప్రచారంలో జోష్ పెంచారు.అటు అధికార పార్టీ ఎమ్మెల్యే రోజుకొక మండలంలో పర్యటిస్తూ.. ఓటర్లను ఓట్లు అర్జిస్తున్నారు.

- మరి ఓటర్ మాటేంటి...?

నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు భిన్న కోణంలో ఆలోచిస్తున్నారు.60ఏళ్లు పైబడిన వారి మాట ఒక రీతిగా ఉండగా.. 18 నుంచి 40ఏళ్ల వారి మాట మరోరరకంగా ఉంది.గతంలో 2014,2018లో గుండుగుత్తగా కేసీఆర్‌ను చూసి ఓట్లు వేసిన ఓటర్లు.. ఈ దఫా మాత్రం లోకల్ క్యాండెట్ ను చూస్తున్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ ఊపుతో మూకుమ్మడిగా కేసీఆర్‌కు ఓటు వేసిన ప్రజలు.. ఇప్పుడు మాత్రం నర్సంపేట బరిలో నిలిచిన నేతలనే చూస్తున్నారు.ముఖ్యంగా అధికార పార్టీ నుంచి పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఐదేళ్లు నుంచి చూసామన్న ఆలోచనలో ఓటర్లు ఉన్నారు. వృద్ధుల వరకు కేసీఆర్‌కే ఓటు వేస్తామంటుండగా.. యువజనులు,మధ్యతరగతి వయస్సు గల వారు మాత్రం లోకల్ అభ్యర్థిని బట్టి ఓటేస్తామని చెప్తున్నారు...

- ఏపార్టీకి కలిసొచ్చే మరి....

బీఆర్ఎస్:- నర్సంపేట నియోజకవర్గంలో ఓ వర్గం వరకు అధికార పార్టీపై గుర్రుగా ఉన్నారు.మొదటి దఫాగా అధికారం అప్పజెప్పినా విద్యారంగ సమస్యలు పరిష్కరించలేదని విద్యార్థిలోకం ప్రశ్నిస్తుంది. కేవలం పింఛన్లు,సంక్షేమ పథకాలు చూపిస్తూ ఓట్లు అడుగుతున్న అధికార పార్టీ.. విద్యార్థులను, నిరుద్యోగులను నట్టేటా ముంచిందని వాదిస్తున్నారు.ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపించిందని చెప్తున్నారు.గతేడాది విద్యార్థులు సైతం ఉద్యోగనోటిఫికేషన్లు రావట్లేదన్న మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న ఘటనలు యువతలో మెదులుతున్నాయి.ఇక మనఊరు-మన బడి కింద పనులు పూర్తి కాలేదు అనేక మంది కాంట్రాక్టర్లకు చేసిన పనులకు నిధులు రావడం లేదని వాపోతున్నారు.దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్‌లు అధికార పార్టీ అనుచరులకే ఇచ్చారనే ఆరోపణలు అధికార పార్టీపై ఉన్నాయి.అయితే.. వృద్ధులు, కొంతమంది రైతులు అధికార పార్టీపై సుముఖంగా ఉన్నారనడం సందేహమే.రైతు భీమా,రైతుబంధు, కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ లాంటి పథకాలు ఆసరాగా ఉన్నాయని భావిస్తున్నారు.

కాంగ్రెస్ :- కాంగ్రెస్ యమ జోష్‌లో దూసుకెళ్తుంది. దొంతి మాధవరెడ్డి ఎప్పటి నుంచో.. అధికార పార్టీ తప్పులను ఎత్తిచూపడంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లు వెనకబడినా.. దొంతి మాధవరెడ్డి మాత్రం ప్రజల్లో ఉంటారన్నది ఆ పార్టీకి కలిసొచ్చే అవకాశంగా కన్పిస్తున్నాయి.ఓ కుటుంబంలో విషాదం తలెత్తినా.. నేను ఉన్నానంటూ ఆ కుటుంబాలను పలకరించడం, భరోసాను ఇవ్వడం తోచినంత ఆర్థిక సాయం చేస్తూ ఉండటం దొంతి మాధవరెడ్డి ఎప్పటి నుంచో చేస్తున్నారు. అటు ప్రజానీకంలో కూడా దొంతి చెరుగని ముద్ర వేసుకున్నారు. ఆపదలో అండగా ఉండే నేతగా ఆయన మంచి చోటు సంపాదించారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోకి వెళ్లినా దొంతి మాధవరెడ్డి తెలియని ఇళ్లు ఉండదు.అలా దొంతికి కలిసి వస్తుంది..అటు యూత్ ఫాలోయింగ్ కూడా మెండుగానే ఉందని చెప్పాలి. గిరిజన బంజారా జాతి బిడ్డగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది.కమ్మ సంఘం నేతలు సైతం లోకల్ నాయకుడిగా,బంజారా బాంధవుడిగా పేరు సంపాధించిన మాధవరెడ్డికి మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించడం ఆసక్తిగా మారింది.ఇలా ఒకటి కాదు.. అన్ని వర్గాల ప్రజలు దొంతి వెంటే ఉన్నామంటూ గ్రామాల్లో చర్చించుకోవడం కాంగ్రెస్ పార్టీకి కలిసిరానుంది..


- ఓటింగ్ పై ఉత్కంఠ...

ఏ నాయకుడు ఎంతపెద్దవారైనా.. ఏ నాయకుడు ఎంత ప్రచారం చేసినా వారి భవిష్యత్‌ను నిర్ణయించేది మాత్రం ఓటర్లే.ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌లో నేతల భవితవ్యం తేలనుంది. నర్సంపేటలో ఎమ్మెల్యే పీఠం ఎవరెక్కుతారనేది నియోజకవర్గంలో ఉత్కంఠగా మారింది. మరి ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే మరి..!

# నా బలం బలగం మీరే బీఆర్ఎస్ గెలుస్తుంది

- హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్
- యువ ఆత్మీయ సమ్మేళన సభలో మంత్రి కేటీఆర్

రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ నవంబర్: 6



నా బలం బలగం మీరే అని సిరిసిల్ల ప్రజలు ఆశీర్వదించి నంత కాలం నన్ను ఎవరూ ఆపలేరని బీఆర్ఎస్ గెలుస్తుందని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ విజయం సాధిస్తాడని యువ ఆత్మీయ సమ్మేళన సభలో మంత్రి కేటీఆర్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యువ ఆత్మీయ సమ్మేళన సభను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 11 సార్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి అవకాశం ఇచ్చిన ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. గుంపులుగా పక్క రాష్ట్రాల నుంచి వచ్చి తెలంగాణలో ప్రచారం చేస్తున్న వారికి వచ్చేది గుండు సున్నా మాత్రమేనని పేర్కొన్నారు. డీకే , పీకేలు ఏమి చేయలేరని అన్నారు. సింహం ఎప్పుడు సింగిల్గానే వస్తుందని టిఆర్ఎస్ అత్యధిక మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు కొరత ఉండేదని సాగునీరు,త్రాగునీరు తో ప్రజలు నిత్యం అవస్థలు పడుతుండేదని గుర్తు చేశారు. ఆనాడు ఎగువ మానేరులో నీరు ఎత్తి ఎందుకు పోయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని గుర్తు చేశారు. 93 లక్షల మంది రేషన్ కార్డులు ఉన్న వారందరికీ ఐదు లక్షల రైతు బీమా పథకాన్ని రానున్న ప్రభుత్వంలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రిలిమినరీ ని ప్రక్షాళన చేయడం జరుగుతుందని యువతకు ఉద్యోగ అవకాశాలు, భద్రత కల్పిస్తామని పేర్కొన్నారు. ఇక్కడి ఎంపి ఏ ఒక్క పని కూడా చేయలేదని ఒక్క నవోదయ పాఠశాలను కానీ జిల్లాకు తీసుకు రాలేదని మత విద్వేషాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తుండని దుయ్యబట్టారు. హిందువులు అంటే స్వచ్ఛమైన వ్యక్తులము టిఆర్ఎస్ అని యాగాలు, యజ్ఞాలు అధికసార్లు చేసింది కేసీఆర్ అని పేర్కొన్నారు. అదేవిధంగా రానున్న శాసనసభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, నాఫ్స్కాప్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, టెక్స్టైల్ పార్క్ కార్పొరేషన్ అధ్యక్షులు గూడూరి ప్రవీణ్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు ఎంపీపీ పిల్లి రేణుక, పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, ఎంపీటీసీలు తదితరులు కార్యకర్తలు నాయకులు ప్రజలు యువత పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం అందజేసిన పొదెం వీరయ్య



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 6/ అక్షరం న్యూస్ :

రాజ్యాంగ రూపకర్త, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం అందించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న శాసనసభ్యులుపొదెం వీరయ్య కి ధన్యవాదాలు తెలిపిన భద్రాచలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు, ప్రజలు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు మరియు భద్రాచల ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి సమావేశంలో సంఘాల నాయకులు మాట్లాడుతూ....స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ కమిటీ 1989 వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం శిథిలావస్థకు చేరుకోవడం వల్ల, నూతన విగ్రహ ఏర్పాటు కొరకు అనేక పర్యాయాలు అఖిలపక్ష పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, అంబేద్కర్ వాదులు, ప్రజలతో చర్చలు జరపడం జరిగింది.ఈ చర్చల్లో భాగంగానే పోయిన ఏడు స్థానిక శాసనసభ్యులు పొదెం వీరయ్య దృష్టికి అంబేద్కర్ విగ్రహ పునర్నిర్మాణ విషయం వెల్లడం జరిగింది. విషయాన్ని తెలుసుకున్న వెంటనే రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఇచ్చేందుకు శాసనసభ్యులు వీరయ్య ముందుకు రావడం జరిగింది. కాంస్య విగ్రహం కొరకు ఆంధ్ర రాష్ట్రంలోని అమలాపురం దగ్గర ఉన్న కొత్త పేట గ్రామంలో ప్రసిద్ధ శిల్పకళాకారుడు వడయార్ కి విగ్రహ తయారీ కొరకు అడ్వాన్స్ రూపంగా కొంత మొత్తాన్ని పోయిన సంవత్సరం ఫిబ్రవరిలో ఇవ్వడం జరిగింది. కాంస్య విగ్రహాన్ని తయారు చేయడానికి ఏడూ నుంచి తొమ్మిది నెలల కాలం పడుతుంది. అందుకే ఇంతకాలం విగ్రహం కోసం వేచి ఉండాల్సి వచ్చింది. సమయం ఎక్కువ అయినప్పటికీ కాంస్య విగ్రహం వందేళ్లు కాలం పాటు ఉంటుంది. ఇలా వందేళ్లు ఉండే కాంస్య విగ్రహాన్ని మనకు అందించినటువంటి భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య కి, అంబేద్కర్ వాదులు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్నివర్గాల ప్రజలు, మేధావులు అభ్యుదయవాదులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నట్టు వారు తెలియజేశారు. ఈ సమావేశంలో.... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతరేల రవికుమార్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజ్, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ తోకల ప్రసాద్, బిసి సంఘం నాయకులు బత్తుల తిరుపతయ్య, బసవరాజు, సరెళ్ళ వెంకటేష్, సందీప్, కాపుల శీను, కొత్త శ్రీనివాస్, శ్యామ్, ప్రసాద్, తుమ్మల రాణి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికే ప్రగతికి సోపానం: ఏఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 6/ అక్షరం న్యూస్ : ప్రణాళికే ప్రగతికి సోపానం అని భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్అన్నారు. స్థానిక వీరభద్ర ఫంక్షన్ హాలులో ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ భద్రాద్రి ప్రెసిడెంట్, డైరక్టర్ ఇంటూరి భాస్కర్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన మినీ ఇంపాక్ట్ కార్యక్రమానికి ఏఎస్పీ హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, క్రమశిక్షణతో కష్టపడి, ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. తెలుసుకోవడం, చదవడం, రాయడం, ఇతరులతో చదువుకున్న విషయాలను చర్చించడం ఇది నిరంతరం చేస్తూ ఉంటే జీవితకాలం గుర్తుంటాయన్నారు. ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్, స్పీకర్ శ్రీనివాస్ సోన్, శ్యామ్రాథ్, నరేంద్ర, నళిని, రాముకమల్, మారోజు రమేష్, అంజయ్య, సునీల్కుమార్ గాజుల, పెనుమాండ్ల శ్రీనివాస్లు విద్యార్థినీ, విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్, లక్ష్యసాధన, సమయపాలన, పబ్లిక్ స్పీకింగ్, మానసిక ఒత్తిడిని జయించడం ఎలా..? అనే అంశాలపై చక్కటి ఉదాహరణలతో వివరించారు. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా కూడా తెలిపారు.



## నామినేషన్ పత్రాలు సమర్పించిన బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం,/ నవంబర్ 6/ అక్షరం న్యూస్ :

భద్రాచలం నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న తెల్లం వెంకట్రావ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈరోజు మధ్యాహ్నం తెల్లం వెంకటరావు బీఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి భద్రాచలం రిటర్నింగ్ అధికారి మంగీలాల్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈనెల 9వ తేదీన తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్ తరఫున మరో నామినేషన్ దాఖలు చేయనున్నారు.దీంతో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన తేదీ నుండి ఇప్పటివరకు భద్రాచలం ఎస్టి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వద్ద నాలుగు నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయి.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 06(అక్షరం న్యూస్)

పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓదెల మండలకేంద్రానికి చెందిన మరియు అబ్బిడిపల్లి, నాంసాని పల్లి గ్రామాలకి చెందిన రజక సంఘం అధ్యక్షులు మెడి చెలిమల చంద్రయ్య, మెంబర్ లు సాతల శ్రీను, సాతల విష్ణు, ముదిరాజ్ ఉపాధ్యక్షులు పెండం రాములు, డైరెక్టర్ మంద కృష్ణ మూర్తి, ఆర్ఎంపీలు గొడుగు అయిలయ్య, బుడిగే కొమురయ్య అదేవిధంగా హరిపురం గ్రామానికి చెందిన భోజనం మహేష్ గాజుల రమేష్ గుండేటి రాజ కొమురయ్య గుండేటి సారయ్య తొట్ల రంగులు మాకోటి సదయ్య గంధం మల్లయ్య బండి తిరుపతి గంట శ్రీను ఈగ రవి మాకోటి గుండేటి రాజు లక్ష్మయ్య గాజుల శ్రీను మాధురి లక్ష్మణ్ వదలు జంగమల్లయ్య గాజుల సది గుండేటి సదయ్య గుండేటి లక్ష్మయ్య గుండేటి ముత్యాలు గాజుల రాజల్లు రాజయ్య మారబోయిన మల్లయ్య తోపాటు మద్దెల మహేందర్ జంగస్ ప్రదీప్ జంగా సతీష్ వెంకటేశ్వర బండారు సాయి కృష్ణ బండారి మధు ఈద హరీష్ తుమ్మల అభిలాష్ తదితరులు పెద్దపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాసరి మనోహర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ కునారపు రేణుకాదేవి, గుండేటి మధు యాదవ్ ఆకుల మహేందర్, పచ్చిమట్ల శ్రీనివాస్,కనికి రెడ్డి సతీష్, చింతం మోగిళి, తీగల సదానందం ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## బీఎస్పీ పార్టీలో చేరికల సునామి



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 06(అక్షరం న్యూస్)

ఓదెల గ్రామానికి చెందిన. 6వ. వార్డు సభ్యులు బుద్ధ మహేష్ మాజీ వార్డు సభ్యులు బిఆర్ఎస్ యువజన గ్రామ శాఖ అధ్యక్షులు నూతి సత్యనారాయణ రాచర్ల నిర్మల రాజేశం విశ్వబ్రాహ్మణ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నుండి పెద్దపల్లి బహుజన సమాజ్ పార్టీ బిఎస్పీ అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో పార్టీలో చేరారు ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దాసరి ఉష ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్నా మాకు ఒక మంచి అవకాశం లభించిందని ఒక బీసీ ఆడ బిడ్డను అసెంబ్లీకి పంపించడం కోసం మా సాయ శక్తుల కృషి చేస్తామని అదేవిధంగా వారి యొక్క ఆలోచన విధానం వాటి యొక్క సిద్ధాంతాలు నచ్చి బి ఎస్ పి పార్టీలో చేరడం జరిగిందని తప్పకుండా దాసరి ఉషను గెలిపించడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడి లాగా పోరాడి అత్యధికంగా ఓట్ల మెజార్టీతో గెలిపించుకు తీరుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బోయ సదానందం తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

## చేతిలో చేరికలు వీరారెడ్డిపల్లి 60 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



దుబ్బాక/సిద్దిపేట్,నవంబర్06, (అక్షరం న్యూస్.)

దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ మరియు బిజెపి చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని దుబ్బాక అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో అక్బర్ పేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామనికి చెందిన పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు 60 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా దుబ్బాక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలతో, అమలు చేయని హామీలతో ప్రజలు విసిగిపోయారని, ఈసారి ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్, బిజెపిలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేస్తుందన్నారు నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి దుబ్బాకలో ముత్యం రెడ్డి గారి పాలన రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన తెచ్చుకుందామని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ , మండల అధ్యక్షుడు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్, ఉపాధ్యక్షుడు గజబింకార్ అశోక్, ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి బాలగౌడు, కోరంపల్లి యాదవ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కమటం మల్లేశం అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు చందు, షేర్ పల్లి స్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసీ ఏజెంట్లతో ఆత్మీయ సమావేశం

### తనకు మద్దతు తెలపాలని కోరిన సంధ్యారాణి

**జ్యోతి నగర్ నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని ఎల్ఐసీ ఏజెంట్లతో రామగుండం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల సంధ్యారాణి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారిని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ...రామగుండంలో బిజెపి పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నిరుపేద కుటుంబానికి చెందిన సామాన్య మహిళకు ఒక్క అవకాశం కల్పించాలని కోరారు. రామగుండంలో ఇప్పటికే ప్రజలను కొంత మంది నాయకులకు మోసం చేయడంతో వారు ఆర్ధికంగా నష్టపోయారని కుమారి కొంత మంది ఆత్మహత్య చేసుకున్నారని అన్నారు. ఇప్పటికైనా ఒక్క మంచి పాలన కోసం మార్పు తీసుకరావడానికి బిజెపి పార్టీ పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్బంగా సానుకూలంగా స్పందించిన వారు సంద్యారాణికి మద్దతు ఇస్తామని తెలిపారు. అనంతరం వారికి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

**జనగామ /పాలకుర్తి/ నవంబర్ 06/ అక్షరం న్యూస్**

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన 80 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు
ఎంపిటిసి కమ్మగాని పుష్పలీల నాగన్న ఆద్వర్యంలో సోమవారం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో చేరారు. బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సుభాష్ తో ఎస్సీ కాలనీకి చెందిన గాదెపాక రామచందర్, ఫాస్టర్ కుమార్, ఎడవెల్లి యాకసాయిలు, ఎడవెల్లి పెద్ద సోమయ్య, గాదెపాక మల్లయ్య, గాదపాక మహేందర్, గాదెపాక సోమయ్య, డప్పు కలాకారుల సంఘం అధ్యక్షులు గాదెపాక శ్రీధర్, గాదపాక మమత, వెంకటమ్మ, సోమక్క, గాదెపాక ఐలమ్మ, ఎడవెల్లి సాయమ్మ, గాదెపాక ఇందిర, గాదెపాక ఎల్లమ్మలకు యశస్విని రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అభయమిచ్చారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు కమ్మగాని నాగన్న, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జలగం కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమమల్లయ్య, డాక్టర్ జీ.యాకసోమయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గాదెపాక ఎల్లయ్య, ఎడవెల్లి దండయ్య, కత్తుల నరేష్, పెనుగొండ రమేష్, మామిండ్ల యాకన్న, పన్నీరు వెంకన్న, యువజన నాయకులు ఎడవెల్లి సునీల్ మహాజన్ లు తదితరుల మండల నాయకులు పాల్గొన్నారు.

## దండకారణ్యంలో శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి శిష్యులు

### వికాస తరంగిణి ఆధ్వర్యంలో ఆదివాసీలకు దుస్తులు పంపిణీ








**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 6**

తిప్పాపురం పంచాయతీ పరిధిలోని ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న అత్యంత కికారణ్యమైన ఎర్రంపాడు గ్రామాన్ని శ్రీశ్రీ త్రిడిండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానంద జీయర్ స్వామి సందర్శించారు. శ్రీశ్రీ త్రిడిండి శ్రీమన్నారాయణ రామానుజ దేవానంద జీయర్ స్వామి మొదట సారిగా గిరిజన గ్రామానికి విచ్చేయుచున్న సందర్భంగా గిరిజనులు గిరిజన సంప్రదాయ నృత్యాలతో డోలు వాయిద్యాలతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. కికారణ్యంలో మూడు కిలోమీటర్ల మేర గోత్తి కోయ లతో పాటు స్వామి వారు కూడా అడవి మార్గం గుండా నడచి వెళ్లారు. శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి తిరు నక్షత్ర ( ఈ నెల 12న ) పుట్టినరోజును పురస్కరించుకొని చర్ల కొత్తగూడెం సిద్దిపేట వికాస తరంగిణి ఆధ్వర్యంలో గోత్తి కోయ పిల్లలకు మహిళలకు లక్ష యాభై వేల రూపాయల విలువగల నూతన దుస్తులను చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్వామివారు ఆదివాసీలకు మంగళ శాసనాలు చేశారు. రాముడు నడయాడిన అడవి బిడ్డలకు తాము ప్రార్ధనలు చేస్తామన్నారు. శుభ కృత నామ సంవత్సరం కావడంతో ఆదివాసీలందరూ సంతోషంగా ఉండాలని వారి జీవితాలలో వెలుగు నిండాలని స్వామివారు మంగళ శాసనాలను చేశారు. ఈ కార్యక్రమంలో జీయర్ మఠం అద్యక్షులు గట్టు వెంకటాచార్యులు వికాస తరంగిణి బాధ్యులు రమాదేవి గుంజి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



**జనగామ/పాలకుర్తి/ నవంబర్ 06 / అక్షరం న్యూస్/**

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన 80 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు ఎంపిటిసి కమ్మగాని పుష్పలీల నాగన్న ఆద్వర్యంలో సోమవారం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మామిడాల యశస్విని రెడ్డి సమక్షంలో చేరారు. బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు ఎడవెల్లి సుభాష్ తో ఎస్సీ కాలనీకి చెందిన గాదెపాక రామచందర్, ఫాస్టర్ కుమార్, ఎడవెల్లి యాకసాయిలు, ఎడవెల్లి పెద్ద సోమయ్య, గాదెపాక మల్లయ్య, గాదపాక మహేందర్, గాదెపాక సోమయ్య, డప్పు కలాకారుల సంఘం అధ్యక్షులు గాదెపాక శ్రీధర్, గాదపాక మమత, వెంకటమ్మ, సోమక్క, గాదెపాక ఐలమ్మ, ఎడవెల్లి సాయమ్మ, గాదెపాక ఇందిర, గాదెపాక ఎల్లమ్మలకు యశస్విని రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అభయమిచ్చారు. చేతి గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అద్యక్షులు కమ్మగాని నాగన్న, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, బైరు భార్గవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జలగం కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమమల్లయ్య, డాక్టర్ జీ.యాకసోమయ్య, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గాదెపాక ఎల్లయ్య, ఎడవెల్లి దండయ్య, కత్తుల నరేష్, పెనుగొండ రమేష్, మామిండ్ల యాకన్న, పన్నీరు వెంకన్న, యువజన నాయకులు ఎడవెల్లి సునీల్ మహాజన్ లు తదితరుల మండల నాయకులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహా సభను జయప్రదం చేయండి

### ఏంఆర్ పీస్ జిల్లా నాయకులు మిడత పల్లి యాకయ్య




**మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 06/అక్షరం న్యూస్ :-**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల ఏంఆర్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్య శంకర్ అధ్యక్షతన సోమవారం నాడు కొత్తగూడ గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావే శానికి నికి ముఖ్య అతిధిగా ఎం ఆర్పీఎస్ జిల్లా నాయకులు మిడతపల్లి యాకయ్య పాల్గొని మాట్లాడుతూ ఏంఆర్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో ఈనెల %ా%7 వ తారీకు నాడ మాదిగ ఉపకులాల ఏస్సి వర్గీకరణ కోరకు అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు తలపెట్టిన మహా పాదయాత్ర ముగింపు సభ ఈ నెల 11 న హైదరాబాద్ లో జరగనుంది, కావున ఉమ్మడి కొత్తగూడ మండలం లోని మాదిగలు మాదిగ ఉపకులాల బంధావు లందరు అధిక సంఖ్యలో పాల్గొని హైదరాబాద్ కు వెళ్లి విశ్వరూప మహాసభ ను విజయవంతం చేయాలనీ అని అన్నారు,ఈ కార్యక్రమం లో బాల్య శంకర్,మైసు సమ్మయ్య,తాటి సుదర్శన్,చింత అనిల్, చిరంజీవి, మచ్చ సూరయ్య, రవి, గదారి రాంబాబు, బొజ్జ జంపయ్య,పస్తాం ఎల్లయ్య, మెట్టుపల్లి ఈశ్వరయ్య,కడెం యాదగిరి,కల్తీ శంకర్. కిన్నెరి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్దికోసం కులాల మధ్య కొట్లాటకు నాయకుల చిచ్చు



**జనగామ /పాలకుర్తి/ నవంబర్ 06/ అక్షరం న్యూస్**

రాబోయే ఎన్నికల్లో కులాల మధ్య సిచ్చు పెట్టి ఓట్లు దండుకొనడానికి ఎన్నికల ప్రచారంలో నాయకుల అనుచిత వాక్యాలు మాట్లాడుతూ కులాల మధ్య సిచ్చు పెడుతున్నారని పాలకుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు తెలిపారు.సోమవారం మండల కేంద్రంలోని పారిశ్రామిక సహకార సంఘం భవనములో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీ ప్రచారంలో ముదిరాజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడం సబబుకాదని అన్నారు.
చేపలు పట్టే కులవృత్తి జీవిస్తున్న నిరుపేద కుటుంబలే రాష్ట్రములో ఉన్నాయని,
రాజకీయ ప్రయోజనల కోసం ముదిరాజ్ లను కించప రుస్తున్నారని రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగి రిజర్వేషన్ ప్రకారంగా బీసీ-డి వర్గీకరణతో ఇబ్బంది పడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డీ నుంచి బిసి ఏ కు మార్పు బిల్లు అసెంబ్లీలో ఆమోదించి పార్లమెంటుకు పంపితే ఇప్పటికీ స్పష్టత ఇవ్వకుండా కులవృత్తిలను కనుమరుగు చేసే విధంగా మాట్లాడుతూన్నారని, అన్నారు.ఈ కార్యక్రమంలో కుల సంఘం నాయకులు మామిండ్ల యాకయ్య, శంకటబోయిన రమేష్ జీడీ శోభన్, దాసరి మధు జీడీ మనోహర్, దేశబోయిన అశోక్, జీడీ సమ్మయ్య, జీడీ నాగరాజు, ఆంజనేయులు, మధు, సురేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ గెలుపు తధ్యం...

### - 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపిస్తాం...

### - సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 6/అక్షరం న్యూస్:-**

మానుకోట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ గెలుపు తధ్యమని,50వేల పైచిలుకు మెజారిటీతో గెలిపిస్తామని తౌర్యతండ గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం నాడు మండల కేంద్రంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు.. మురళి నాయక్ గెలుపు ఎప్పుడో ఖరారయిందని,ప్రచారం కేవలం మెజార్టీ కోసమే చేస్తున్నామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజలు అణచివేతకు గురై కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 80 శాతం పైచిలుకు ఓట్లు పడతాయని ధీమా వ్యక్తం చేశారు. శంకర్ నాయక్ వైఖరి నచ్చక ప్రజలు మార్పును కోరుకుంటున్నారని చెప్పారు.వారం రోజుల్లో కారు ఖాళీ అవుతుందని పేర్కొన్నారు.విద్యావంతుడు, వైద్యుడు,సేవాగుణం కలిగిన మురళి నాయక్ కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో మహమూద్ పట్నం గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకుబ్,భూక్య రామ్ తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రమేష్,ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు చీట్ల సంపత్,కేసముద్రం విలేజ్ యూత్ అధ్యక్షుడు ఎన్నమల మహేందర్,యువజన నాయకులు వాంకుడోత్ వీరన్న,అజ్మీరా రమేష్ తదితరులు పాల్గొన్నారు...

## ఖమ్మం త్రీ టౌన్ వ్యవసాయ మార్కెట్ ను నా ప్రాణం ఉండగా బయటకు పోనీయను... పువ్వాడ

**ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 6 అక్షరం న్యూస్ :/**

ఖమ్మం నగరం త్రీ టౌన్ లోని మిర్చి మార్కెట్ నందు సాయి కోల్డ్ స్టోరేజ్ నందు చాంబర్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ త్రీ టౌన్ ప్రాంతం ఖమ్మం నగరంకు గుండెకాయ లాంటిదని, ఇక్కడ జరుగుతున్న వ్యాపారాలపై వేల మంది కార్మికులు, కర్షకులు జీవనోపాధి పొందుతున్నారు.నేను ఉన్నంత కాలం ఈ మార్కెట్ ను ఇక్కడి నుండి ఎవ్వరు కదిలించలేరు. వేల మంది కార్మికులు మార్కెట్ వల్ల సొంతోషంగా ఉన్నారని అన్నారు.ఇక్కడ జరుగుతున్న అభివృద్ది కొనసాగాలి అంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు ఆర్ జె సి కృష్ణ, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వేములపల్లి వెంకన్న గీతా వెంకన్న నున్నా మాధవరావు యర్రా అప్పారావు, సోమ నరేష్, మాటేటి నాగేశ్వరరావు, పత్తిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టపగలే మహిళ మెడలో నుండి పుస్తెలతాడు అపహరణ



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

వెలగటూర్ మండల కేంద్రంలో పట్టపగలే ఓ ఇంట్లో దొంగ చొరబడి మహిళ కళ్ళకు మట్టి కొట్టి మెడలో నుండి పుస్తెలతాడు దొంగిలించుకొని వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గరిమెళ్ళ సురేష్ వ్యాపారం నిమిత్తం రోజు షాప్ నడిపించుకునేవాడు ఇంటి వద్ద భార్య సౌజన్య ఒక్కతే ఉంటుంది రోజు మాదిరిగానే ఆమె పూజ గదిలో పూజలో నిమగ్నమై ఉండగా అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లో చొరబడ్డాడు.ఎవరో వచ్చారని పూజ గది నుంచి బయటికి వచ్చే క్రమంలో దొంగ వెంట తెచ్చుకున్న మట్టిని ఆమె కళ్ళల్లో కొట్టి మెడలో ఉన్న పుస్తలతాడును తెంపుకొని గోడదూకి పారిపోయాడు.అట్టి విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగను పట్టుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాలను గాలించారు.ముఖానికి మాస్క్ చేతిలో మట్టితో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఈ ఘటనకు పాల్పడ్డాడని బాధిత మహిళ తెలిపింది.కాగా గరిమెళ్ళ సురేష్ సౌజన్య ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్వేత తెలిపారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంతో పాటు ప్రజలు తిరుగుతున్న సమయంలోనే దొంగలు దొంగతనాలకు పాల్పడుతుండడంతో మండలంలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## సరిహద్దు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో సహకారం అందించాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మంలో నవంబర్ 6 (అక్షరం న్యూస్)

స్వేచ్ఛ న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు సరిహద్దు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో సహకారం అందించాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్.టి.ఆర్., ఏలూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లి ఎన్నికలకు ఈ నెల 3న గెజిట్ నోటిఫికేషన్ విడుదలయి నామినేషన్లు పది వరకు స్వీకరించబడుచున్నాయని అన్నారు. ఈ నెల 30 పోలింగ్ చేపట్టబడునని ఆయన తెలిపారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రలోభాలను నియంత్రించి ఓటర్లు స్వేచ్ఛగా న్యాయబద్ధంగా తమ ఓటు హక్కును వినియోగించు కునేలా చర్యలు చేపడ్తున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా, సత్తుపల్లి, మధిర, పాలేరు నియోజకవర్గాలు ఎన్టిఆర్ జిల్లాతో సరిహద్దులు కలిగి ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నిబంధనలు అమలులో ఉండడంతో సరిహద్దు రాష్ట్రంలో నిల్వలు వుంచి అక్కడి నుండి తరిలించే నగదు, మద్యం తరలించే అవకాశాలు ఉన్నాయన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని వేర్‌హౌస్‌లు, గోడౌన్‌లు, ఫంక్షన్ హాల్లలో తణిఖీలు చేపట్టి నిల్వలపై చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు మండలాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. అనుమానిత బ్యాంకు లావాదేవీలు, ఒక ఖాతా నుండి ఒకేరోజు పదికంటే ఎక్కువ ఖాతాలకు యుపిఐ ద్వారా నగదు బదిలీ, బల్క్ మొత్తంలో నగదుడ్రా పర్యవేక్షణ చేసి చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు గ్రామాల ప్రజలకు సి విజిల్ యాప్‌పై అవగాహన కల్గించి విస్తృత ప్రచారం ద్వారా చైతన్యన తేవాలన్నారు. సమావేశంలో ఖమ్మం పోలీసు కమీషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ, అంతర్‌రాష్ట్ర జిల్లాల సమన్వయం కొరకు, ఎన్నికలలో డబ్బు, మద్యం నియంత్రణకు చర్యలకై సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాకు 266 కిలోమీటర్ల నిడివితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరు, ఎన్టిఆర్ జిల్లాల సరిహద్దు ఉందన్నారు. 12 మేజర్ రహదారులపై చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు 24 గంటలు నిరంతర నిఘా పెట్టినట్లు తెలిపారు. సరిహద్దు రాష్ట్ర జిల్లాల అధికారులు అవసరం దృష్ట్యా ఎక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలో చేసి 24 గంటల నిఘా ఉంచాలన్నారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు సరిహద్దు గ్రామాల్లో పెట్రోలింగ్ చేపట్టాలని, అనుమానిత చర్యలు సోషల్ మీడియాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వెంటనే చర్యలు తీసుకోవాలనా ఆయన అన్నారు. సరిహద్దు రాష్ట్రాల అధికారులు ఒకరినొకరు తమ కాంటాక్ట్ నెంబర్లు ఇచ్చిపుచ్చుకొని అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలన్నారు.

**మద్యం రవాణాపై గట్టి నిఘా పెట్టాలి**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఆ%శీ%ధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు, ఏఎస్ఆర్, చత్తిస్‌ఘడ్‌లోని సుఖుమా జిల్లాల సరిహద్దులు ఉన్నాయన్నారు. మద్యం రవాణాపై గట్టి నిఘా పెట్టాలన్నారు. అక్రమ మద్యం చాలా తక్కువ సీజ్ అవుతున్నట్లు దీనిపై గట్టి నిఘా పెట్టాలన్నారు. సమాచారం ఇచ్చిపుచ్చుకోవాలన్నారు.

**చెక్‌పోస్టులలో తణిఖీల డేటా ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తుంది**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ, చెక్‌పోస్టులలో తణిఖీల డేటా ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తున్నట్లు తణిఖీలు సీరియస్‌గా చేపట్టాలన్నారు. సమావేశంలో ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు మాట్లాడుతూ, సరిహద్దు జిల్లాల సహకారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఎస్టిలు ఏర్పాటు చేసి వాటికి తగినంత సిబ్బందిని నియమించి, ఏ రోజు సీజింగ్ వివరాలు ఆరోజు సమాచారం ఇస్తామన్నారు. యూపిఐ లావాదేవీలు, బ్యాంక్ లావాదేవిలు పర్యవేక్షణ చేస్తామన్నారు. సమస్యాత్మక రహదారులపై టిమ్‌లను ఏర్పాటు చేస్తామని, బాధ్యతాయుతంగా నిబద్ధతతో విధులు చేపట్టి సహకరిస్తామని అన్నారు. సమావేశంలో ఎన్టిఆర్ జిల్లా డిసిపి అజిత మాట్లాడుతూ, జిల్లాలో 12 ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసామన్నారు. తెలంగాణాతో ఉన్న 239 కి.మి సరిహద్దులో 9 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. 8 వందలకు పైగా వ్యక్తులను బ్కెండోవర్ చేశామన్నారు. అంతర్ జిల్లాల అధికారులతో 20 కి పైగా సమావేశాలు నిర్వహించి అక్రమ మద్యం అదుపుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఏలూరు జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ, తెలంగాణతో ఏలూరు జిల్లాకు 11 సరిహద్దు గ్రామాలు ఉన్నాయన్నారు. 7 చెక్‌పోస్టులు పెట్టి 24 గంటల నిఘా చేపట్టామన్నారు. మద్యం, అనుమానిత నగదు లావాదేవిలపై నిఘా పెడతామన్నారు. ఏరోజుకు ఆరోజు నివేదికలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ డి. మదుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అడిషనల్ డిసిపి ప్రసాదరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఎన్టిఆర్, ఏలూరు జిల్లాల రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, బ్యాంకింగ్, కోఆపరేటివ్, అధికారులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎర్రబెల్లి దయాకర్ రావు..



మహబూబాబాద్/ పెద్దవంగర/ నవంబర్06/అక్షరం న్యూస్/. పెద్దవంగర మండలంలోని చిన్న వంగర గ్రామానికి చెందిన పాకనాటి సత్యనారాయణ రెడ్డి సోమవారం నాడు అకాల మరణం చెందగా ఎర్రబెల్లి దయాకర్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అధైర్య పడొద్దు మీ కుటుంబానికి బి ఆర్ ఎస్ అండగా ఉంటుందని అన్నారు. రైతు కోఆర్డినేటర్ పాకనటి సోమారెడ్డి, మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బిఆర్ఎస్ నాయకులు జలగం శేఖర్, పాకనాటి సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గణిత ప్రతిభా పరీక్షలో జిల్లా ప్రథమ స్తానంలో నిలిచిన సిరిపురం సంతోష్ కి అభినందనలు

**అభినందనలు తెలిపిన ప్రదానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి**



చొప్పదండి / కరీంనగర్ , నవంబర్ 06(అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని బాలుర ఉన్నత పాతశాల విద్యార్తి సిరిపురం సంతోష్ సధిష ఫౌండేషన్ వారు నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో జిల్లా స్తాయిలో ప్రథముడి గా నిలిచినందుకు పాతశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సధిష ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరము పదవ తరగతి చదువుతున్న విద్యారతులకు గణిత ప్రతిభా పరీక్షలు నిర్వహించి,అందులో అత్యంత ప్రతిభా కనబరిచిన విద్యార్థులకులకు కార్పొరేట్ కళాశాలల్లో రెండు సంవశ్చరాలు ఇంటర్మీడియెట్ విద్యతో పాటు ఎంసెట్, జీ , మెయిన్స్ , నీట్ మొదలగు ఎంట్రన్స్ పరీక్షలలో ఉచితముగా కోచింగ్ అందచేస్తున్నారని తెలిపారు. ఇది ఆర్దికముగా వెనకబడిన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందని తెలిపారు. సదిశ ఫౌండేషన్ వారు నిర్వహించిన ప్రతిభా పరీక్షలో జిల్లా స్తాయిలో తమ పాఠశాల విద్యార్థి జిల్లా స్తాయిలో ప్రథమ స్తానం రరావటం ఎంతో గర్వకరణంగా వుందని అన్నారు . ఈ సందర్భముగా విద్యార్థి సిరిపురం సంతోష్ మాట్లాడుతూ గణిత ఉపాధ్యాయులు ఆర్. నాగభూషణం, కె. సమత లు గణితం లో ఇచ్చిన శిక్షణ ఉపయోగపడిందని , అలాగే పాఠశాల ప్రదాన ఉపాధ్యాయుల సలహాలు కూడా ప్రథమ స్తానంలో నిలవడానికి కారణం అని తెలియచేసారు. ఈ సందర్భముగా విద్యార్థి సంతోష్ ను ఉపాధ్యాయులు ప్రత్యేకముగా అభినందహించినారు.

## ఇంటింటికి కందాల కుటుంబం..



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 6 అక్షరం న్యూస్ :/

పెద్ద తండా గ్రామ పంచాయతీ పరిధిలో పాలేరు నియోజకవర్గపార్టీ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి తరుపున ఆయన సతీమణి విజయమ్మ కుమార్తెలు దీపిక, దీప్తి ఇంటింటి ప్రచారం చేస్తూ జరిగిన అభివృద్ధిని వివరిస్తూ మరోసారి కందాల కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంపీపీ బెల్లం ఉమా, సూడా డైరెక్టర్ సంజీవరెడ్డి, రెడ్డి నాయక్ మాజీ ఎంపిటిసి బానోత్ కృష్ణ గడ్డ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఈ గ్రామంలో ప్రతి ఒక్కరిని ఓటు అడిగే హక్కు నాకుంది.... కందాల



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 6 అక్షరం న్యూస్:/

మీ గ్రామంలో ప్రతి ఇంటిని, ప్రతి ఓటర్ ఓటు అడిగే హక్కు నాకు ఉందని, పార్టీలకు,కులాలకు మతాలకి అతీతంగా ప్రతి ఒక్కరికి పనిచేశానని పాలేరు ఎమ్మెల్యే టిఆర్ఎస్ అభ్యర్థి కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మల్లెపల్లి జక్కేపల్లి ఇర్మాన్ తండా భగవాన్ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వాళ్లు వచ్చి దశావతారం సినిమాలో కమలహాసన్ యాక్టింగ్ చేసి మాట్లాడుతున్నారు అన్నారు. ఈ గడ్డమీద పుట్టిన, లోకల్ బిడ్డని, బయట వాళ్ళు వచ్చి మాయమాటలు చెబుతున్నారని, అలాంటి వారు నమ్మొద్దని కాంగ్రెస్ వాళ్లు కూడా తనకే ఓటు వేయాలని కందాల కోరారు. నేను మాటల మనిషిని కాదు చేతల మనిషిఅని పచ్చని చెట్ల లాంటి నేనుండగా మాటలు చెప్పే నాయకుడు కావాలా, చేతలలో చూపే నాయకుడు కావాలా అని ప్రజలు ఆలోచించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే చంద్రావతి కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్ జడ్పిటిసి ఇంటూరు బేబీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ బాలకృష్ణ రెడ్డి, మహమ్మద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజల సంక్షేమమే తెలంగాణ లక్ష్యం

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 06/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వి ఇంచార్జ్ శ్రావణ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీలో పంచవటికాలనీ లో ఇంటింటి ప్రచారంలో నిర్వహించారు. ఈ సందర్బంగా శ్రావణ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అణువణువు ప్రజలకు అర్థమయ్యే రీతిలో నెమ్మదిగా ఓపికగా ప్రజలకు వివరిస్తూ వారి హర్షద్వారాల మధ్య ఆయా పథకాలను ప్రజలకు వివరిస్తునాంన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరోసారి పట్టం కట్టాలని, అభివృద్ధి యధావిధిగా కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి రావాలని అన్నారు. రోజురోజుకు ప్రచార పర్వాన్ని ఉధృతం చేస్తూ సుడిగాలి పర్యటనలు చేస్తూ విపక్ష పార్టీలను కకావికలం చేస్తున్నారు. ఈక్రమంలోనే సోమవారం ఆయన పలు కాలనీ లో పర్యటిస్తూ ఓ కొబ్బరి బొండాల షాప్ వద్ద ఆగి కొబ్బరి బోండా కోటి అక్కడ ఉన్నవారికి ఇచ్చి వినూత్నంగా కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. ఈ కార్యకర్తలు లో తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి శ్రీ , తదితరులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్ బాడీ ఆటో యూనియన్ అధ్యక్షునిగా రామడుగు కనకయ్య ఎన్నిక

చొప్పదండి /కరీంనగర్, నవంబర్ 06 (అక్షరం న్యూస్ )



కరీంనగర్ జిల్లా చొప్పదండి మండదళం గుమ్లాపూర్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర ఆటో యూనియన్ కార్యావర్గముని సోమవారం రోజున నూతన కార్యవర్గం ని ఎన్నుకున్నారు. ఉపాధ్యాక్షులుగా కునుమల్ల మధు, కోశాదికారిగా గుండ్ల శేఖర్,ప్రధాన కార్యదరిగా కాశావేణి మల్లేశం, ప్రచార కార్యదర్శి గా కోట రమణ లను ఎన్నుకున్నారు . కార్యవర్గ సభ్యులుగా కోలాపూరి అజయ్ కుమార్ ,పాలమాకుల శ్రీనివాస్ , కోట తిరుపతి, గడుగు శ్రీనివాస్, చీరరా వెంకటేశం లను ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా వేదిర సత్తయ్య, ముద్ధం కుమార్,బత్తుల నరసింగం, కోట శ్రీనివాస్,చీర్ర మల్లేశం,గుమ్ముల సత్యం లను ఎన్నుకున్నారు .

## దళిత అభ్యున్నతికి కోసం కేసీఆర్ ఆరాటం - ఎమ్మెల్యే చల్లా



వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్: పరకాల నియోజకవర్గంలోని గీసుగొండ మండలం మచ్చపూర్,హర్జ తండా గ్రామంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పరకాల బి.ఆర్.యస్.పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసత్యాలు, అబద్దాలు మాత్రమే ప్రతిపక్షాల ఆయుదాలని, అభివృద్ధి సంక్షేమ పథకాలే బీ.ఆర్.యస్. ఆయుధాలనున్నాడు .ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అబద్ధాలను తిప్పికొట్టాలని ప్రతి ఒక్కరికి రాష్ట్రంలో అమలవుతున్న , బీ.ఆర్.యస్.పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని అన్నాడు .ఢిల్లీ దొంగలను నమ్మితే తెలంగాణ భవిష్యత్ అంధకారమవుతుందని,నేటికి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం మీద సవతి ప్రేమ చూపిస్తుంది ,మోదీ కి తెలంగాణ రాష్ట్రం మీద ఎలాంటి ప్రేమ లేదని అన్నాడు .దళిత బంధుతో దళిత అభ్యున్నతి కోసం దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ దళిత బంధు పథకాన్ని తీసుకొచ్చారాని,ఎస్సిలకు ఇచ్చిన అసైన్డ్ భూములను పట్టా భూములుగా గుర్తిస్తామని బి.ఆర్.యస్.ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టారని అన్నాడు .50 ఏండ్ల పాలనను కాంగ్రెస్ కు అప్పగించారు.బీ.ఆర్.యస్. అధికారంలో ఉండి పదేండ్ల అవుతున్నది. ఆ రోజుకు ఈ రోజుకు తేడా ఏమిటో , అభివృద్ధి ఎలా జరిగిందో ప్రజలే గమనించాలి అన్నాడు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు , కార్యకర్తలు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన జిల్లా గ్రామీణ అభివృద్ది అదికారి శ్రీలత ,జిల్లా మార్కెటింగ్ డీపీమ్ ప్రవీణ్

చొప్పదండి/కరీంనగర్ , నవంబర్ 06 ( అక్షరం న్యూస్ )మహిళా గ్రామైక్య సంఘాల ద్వారా నిర్వహించే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున చొప్పదండి మండలంలోని 12 గ్రామాలలో ప్రారంభించినారు .1. భూపాలపట్నం2. చిట్యాల పల్లి3. దేశాయిపేట4. గుమ్లపుర్5. కట్నపల్లి6. కొలిమికుంట7. కోనేరుపల్లి8 .మంగళపల్లి9. పెద్ద కుర్మపల్లి10.రేవెల్లి11. సాంబయ్య పల్లి12. వేదురుగట్టపై గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంబించినారు . ఈసారి వరి ధాన్యం ఏ గ్రేడ్ క్వింటాలుకి 2203.00 రూపాయలు , కామన్ క్వింటాలుకి 2183.00 రూపాయలు చెల్లించడం జరుగుతుందని అడికారులు తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత కొలిమికుంట , భూపాలపట్నం సెంటర్ లను సోమవారం రోజున పరిశీలించారు . . అదేవిధంగా జిల్లా మార్కెటింగ్ డిపిఎం ప్రవీణ్ , ఏపియం. రాజేశం , సీసీలు వివోఏలు కమిటీ మెంబర్లు పాల్గొన్నారు .

## పనిచేసే వారికే పట్టం కట్టండి: ఎమ్మెల్యే చల్లా



వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /అక్షరం న్యూస్ :

ఇంటింటి ప్రచారంలో భాగంగా పనిచేసే వారికే పట్టం కట్టాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం గీసుగొండ మండలం ఆరేపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తానుచేసిన అభివృద్ధిని చూసి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిం చారని, మరోసారి ఆశీర్వదిస్తే మిగిలిన పనుల్ని పూర్తిచేసి నియోజకవర్గాన్ని నంబర్వన్ స్థానంలో నిలుపుతానని అన్నాడు. ఎన్నికలు రాగానే సాధ్యంకాని హామీలతో గ్రామాల్లోకి వస్తున్న కాంగ్రెస్,బిజెపి నాయకులను తెలంగాణ రాష్ట్రానికి ఏమిచేసారో చెప్పాలని నిలదీయాలని అన్నాడు .తెలంగాణ ద్రోహులైన బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్రంలో స్థానం లేదన్నాడు .వచ్చే ఎన్నికల్లో ఆ రెండు పార్టీల అడ్రస్ గల్లతవ్వడం ఖాయమని కేసీఆర్ భరోసాలో పొందిపర్చిన 17 అంశాలు చూస్తే ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్ అయ్యిందన్నాడు .ప్రజలు ఆలోచించి పనిచేసే బి.ఆర్.ఎస్ పార్టీకే మద్దతు తెలపాలని కోరాడు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బి.ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

- **మోసపోయి ఓటేస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అయితది.**
- **ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి.**



నాగర్ కర్నూల్ /తెలకపల్లి/నవంబర్ 6 (అక్షరం న్యూస్) తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు ఎన్నో రకాల సంక్షేమాలను అందించిందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కమ్మారెడ్డి పల్లి . గౌరెడ్డిపల్లి గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దని,అన్నారు. మరింత అభివృద్ధి కోసం మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని ఆయన అన్నారు దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తున్నారని తనను మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నాగర్ కర్నూల్ కు ఇంజినీరింగ్ కళాశాల పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కృషి చేస్తానని హామీ ఇచ్చారు గ్రామాలలో సర్పంచులు పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి బి ఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమాలను వివరించి మరొకసారి ఎమ్మెల్యేగా మర్రి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బైకాని శ్రీనివాస్ యాదవ్ , మాజీ జెడ్పిటిసి మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరేందర్ రెడ్డి గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు పార్టీ మండల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సంక్షేమ పథకాలే గ్రామీణ ప్రాంతాలకు ఆదర్శం.

బీఆర్ఎస్ పార్టీ లో చేరిన బిజెపి గ్రామ అధ్యక్షుడు, కిషన్ మోర్చా అధ్యక్షుడు.యువకులు




దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్,06(అక్షరం న్యూస్)

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు నిరుపేదల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలెంల రామచంద్ర రెడ్డి అన్నారు. మెదక్ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గెలిపే లక్ష్యంగా దుబ్బాక మండలం హబ్షీపూర్ గ్రామ బిజెపి ఇందురి భాస్కర్,బిజెపి కిషన్ మోర్చ గ్రామ అధ్యక్షుడు బొంగరం ఎల్లారెడ్డి, తో పాటు కలిసి సోమవారం బిజెపి పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలెంల్ల రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాలెంల రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ.పేదల అ భ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్ దే అని రైతులకు నిరంతరం కరెంట్ అం దిరిచారన్నారు. అన్ని నియోజ కవర్గ లలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిం చడమే లక్ష్యంగా సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులకు అండగా బీఆర్ ఎస్ పార్టీ ఉందన్నారు. బీఆర్ఎస్ అధికార లోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయా యన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం, డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మి స్తున్నదని అన్నారు. గ్రామ పంచా యతీల అభివృద్ధి కోసం అధిక మొత్త లో నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామాల్లో గతంలో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళ తో దర్శన మిస్తున్నాయన్నారు. అనేక గ్రామా ల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదన్నారు. ప్రతీపల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. గ్రామా ల్లోనూ మెరుగైన వైద్యసేవలు అందుతు న్నాయన్నారు. రైతులకు పంట పెట్టు బడిసాయం చేయాలనే ధృఢ సంక ల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయ న్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా మేనమామ కట్నంగా ప్రభుత్వం ఒక లక్ష రూపాయల నూట పదహారు నుండి కొత్త మ్యానిఫెస్టోలో రెండు లక్షల వరకు పెంచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అస్క శ్రీనివాస్,ఎంపీటీసి అస్క రవి, మాజీ జెడ్పిటిసి అబ్బుల రాజలింగం గౌడ్, వార్డు మెంబర్లు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం మండల ఎన్నికల ప్రచారంలో పొంగులేటి

- మీ వద్దకే అధికారులు అక్కడిక్కడే సమస్యలు పరిష్కారం
- పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఇది నా హామీ.
- ఇందిరమ్మ రాజ్యంతోనే మీ సమస్యలకు మోక్షం.

ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 6 అక్షరం న్యూస్:/

పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను మీ ఆశీస్సులు, దీవెనలు అందించి గెలిపించండి. నేను గెలిచి తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చాక మీ వద్దకే అధికారులను పిలిపిస్తా అక్కడిక్కడే మీరు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయబద్ధమైన మీ కోరికలను పరిష్కారం చేయిస్తానని పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని రావిచెట్టు తండా, పడమటి తండా, హైదర్ సాయి పేట, జల్లేపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అభివాదం చేస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి ప్రతి గ్రామంలోనూ ఘనస్వాగతం లభించింది. ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంలో పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక బాగునాది ఒక కల్వకుంట్ల కుటుంబం మాత్రమేనని విమర్శించారు.



ఆ కుటుంబానికి వారి బంధువులకు మాత్రమే న్యాయం చేకూరిందని ఆరోపించారు. కొడుకు, కూతురు, అల్లుడు ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన సన్నిహితులే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి ఎదిగారన్నారు. అవినీతి ఇంటికి సాగనంపి,మీ సమస్యలన్నింటికీ మోక్షం కలిగించే ఇందిరమ్మ రాజ్యానికి ప్రజలంతా ఓట్లు వేసి దీవించాలని కోరారు. గెలిచాక కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో పాటు ఇంకా అనేక రకాల పథకాలను ప్రజలు దరిచేరుస్తామని హామీ ఇచ్చారు. పాలేరు నియోజకవర్గ అభివృద్ధి కూడా కాంగ్రెస్ హాయంలోనే జరిగిందనే విషయాన్ని మరోమారు గుర్తు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం పలువురు బీఆర్ఎస్ పార్టీ, ఇతర పార్టీలకు చెందిన స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటితో పాటు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాయల నాగేశ్వరరావు, రాంరెడ్డి చరణ్ రెడ్డి, బెల్లం శ్రీను, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### 100కు పైగా కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక.

కూసుమంచి మండలంలోని గైగోళ్లపల్లి, చింతలతండా గ్రామాలకు చెందిన 100కు పైగా కుటుంబాలు బీఆర్ఎస్, ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరాయి. వీరికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా చేరిన వారికి పొంగులేటి హామీ ఇచ్చారు. వీరంతా మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.

# టిఆర్ఎస్ జనప్రవాహానికి కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బెజరు..

వరంగల్ జిల్లా/ గీసుకొండ మండలం / ఎలుకుర్తి హవేలీ / పరకాల నియోజకవర్గం :అక్షరం న్యూస్ :

నమ్మిన నర్సంపేట,హనుమకొండ ప్రజలను మోసం చేసిన ద్రోహి రేవూరి..పరకాల అభివృద్ధి చెందలేదని అన్న సన్నాసులు పరకాల వారుకారు..నియోజకవర్గ భౌగోళికస్వరూపం తెలియని వారు పరకాల అభివృద్ధి చెందలేదంటే విడ్డూరంగా ఉంది..పరకాల నియోజకవర్గ ప్రజలను అడిగి తెలుసుకోండి..కాంగ్రెస్ ప్రభుత్వంలో పరకాల అభివృద్ధి చెందిందా..బి.ఆర్.ఎస్. ప్రభుత్వం హయాంలో అభివృద్ధి చెందిందా..లిమీ స్వార్థ రాజకీయ లబ్ధికోసం పరకాల నియోజకవర్గాన్ని విచ్ఛిన్నం చేసింది కాంగ్రెస్ పార్టీ..రెండు నియోజకవర్గాల ప్రజలు తరిమికొడితే దిక్కులేక పరకాలకు వచ్చినవ్..ఇక్కడ కూడా నీకు అదే పరిస్థితి వస్తది..పనిచేసే బి.ఆర్.ఎస్.పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు..గ్యారంటీ లేని కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు..కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో చెప్పిన హామీలు నెరవేర్చి ఇక్కడికిరా...ఎలుకుర్తి గ్రామంలో



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..పరకాల నియోజకవర్గ బి.ఆర్.ఎస్. అభ్యర్థి,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఎన్నికల ప్రచారం గీసుగొండ మండలం ఎలుకుర్తి గ్రామంలో జోరుగా సాగుతోంది.గ్రామానికి వచ్చిన చల్లా ధర్మారెడ్డి కి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. మహిళల మంగళ హారతులతో,పార్టీ శ్రేణులు కేరింతలతో కోలాహలంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగలేదని అంటున్న కాంగ్రెస్ నాయకులు కళ్లుండి చూడలేని గుడ్డివారన్నాడు. వెనుకబడిపోయిన పరకాల నియోజకవర్గాన్ని సిఎం కేసీఆర్ చొరవతో నేడు ఆదర్శ నియోజకవర్గంగా అవిర్భవించడానికి అడుగులు వేస్తుంట్టె ఎక్కడ చెల్లని వారు ఇక్కడ ఎదో చేస్తా అంటే నమ్మేస్థితిలో పరకాల ప్రజలులేరని అన్నాడు. పరకాల ప్రజలు చైతన్య వంతులు వారు కాంగ్రెస్,బిజెపి పార్టీలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మరని అన్నాడు .పరకాల నియోజకవర్గాన్ని విచ్ఛిన్నం చేసి తీరని అన్యాయం చేసింది కాంగ్రెస్,బిజెపి పార్టీలేనని అన్నాడు. ప్రజలు ఓటు ఆయుధాన్ని సద్వినియోగం చేసుకొని మంచి చేసే బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపించి కేసీఆర్ ని మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి సిద్దంగా ఉన్నారన్నాడు. ప్రజాప్రతినిధులు ,బి.ఆర్.ఎస్. నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లెటూరు ప్రసాద్ నామినేషన్ దాఖలు

- యువత ఒక్కసారి ఆలోచిద్దాం..
- అదిగో ఉద్యోగం ఇదిగో నోటిఫికేషన్ అంటూ కాలయాపన..



దుబ్బాక/సిద్దిపేట, నవంబర్ 06, (అక్షరం న్యూస్.)

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని ఎమ్మెల్యే స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లెటూరు ప్రసాద్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది పల్లెటూరు ప్రసాద్ 2018 సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక జనరల్ స్థానంలో పోటీ చేసి 3822 ఓట్లు సాధించి ప్రత్యర్థుల జాబితాలో నిలిచిపోయారు. మొత్తం 22 మంది పోటీలో ఉండగా పల్లెటూరు ప్రసాద్ మొదటి నాలుగవరుసలో నిలిచారు దుబ్బాక నియోజకవర్గం లో పోటీ చేసిన రాజకీయ పార్టీల కంటే స్వతంత్ర అభ్యర్థిగా ఎక్కువ ఓట్లు సాధించిన పోటిదారులుగా ఉన్నారు. దుబ్బాక నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే దుబ్బాక నియోజకవర్గం ప్రజల ప్రేమతోనే ఇన్ని ఓట్లు సాధించడానికి సహకరించాలని మద్దతుగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతగా ఉంటానని పల్లెటూరు ప్రసాద్ ప్రకటించారు.

పేదలకు విద్యా వైద్యం దూరం చేయాలనే కుట్రతోనే పాలక ప్రభుత్వాలు పాలక నేతలు చూస్తున్నారని ఉద్యోగ నోటిఫికేషన్లు వేయకుండా బార్ అండ్ వైన్స్ నోటిఫికేషన్లు వేసి వాటిని వెంటనే పూర్తిచేసిన ప్రభుత్వాలు నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్లు వేసి పేపర్ లీకేజీలు చేస్తూనే ఉంది కానీ ఎక్కడ కూడా ప్రక్రియ పూర్తయిన దాఖలాలు లేవు. అదిగో ఉద్యోగం ఇదిగో నోటిఫికేషన్ అంటూ కాలయాపనలు చేస్తూనే కష్టపడి చదివిన యువత కాటక్కినాక కూడా కనికరించని ప్రభుత్వాలయే ఒక్కసారిగా ఆలోచిద్దాం. యువత ఒక్కసారి ఆలోచిద్దాం.విద్యావంతుడు ఒక్కసారి ఆలోచిద్దాం. ప్రభుత్వ పాలన వ్యవస్థను ఎందుకు ఇలా జరుగుతుంది.మనం ఎందుకు ఉద్యోగం కోసం పోరాటం చేయద్దు అదే రాజకీయ యుద్ధం అదే రాజకీయ ఉద్యోగం కోసం పదవ తరగతి ఫెయిల్ అయినవాడు రాజకీయం చేస్తే వాడికి విద్యా విలువ ఉద్యోగ విలువ తెలువదు. అదే ఉన్నత చదువులు చదివిన యువత రాజకీయాల్లో పోటీచేసి ప్రభుత్వాలు చేసే శాసనాల్లో మిళితమైతేనే కిందిస్థాయి నిరుద్యోగ యువతకు విద్యావంతులకు అవకాశాలు వచ్చేలా చట్టాలను చేసే అవకాశం ఉంటుందని మనం గమనించాల్సిన అవసరం ఉన్నది. ఒక్కసారి ఆలోచించండి దుబ్బాక ప్రజలారా దుబ్బాక నియోజకవర్గం లో చెరుకు ముత్యంరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన రోడ్లే ఇప్పటికి ఉన్నాయి తప్ప మరో రోడ్లు కొత్తగా నిర్మించినవి కానీ రోడ్డు మరమ్మతులు చేసిన కూడా లేకుండా పోయింది ప్రభుత్వం పేదలకు విద్య వైద్యం అందిస్తున్నామని చెప్తూనే దుబ్బాక నియోజకవర్గం లో ఉన్న ఏ ఒక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్గ్రేడ్ ఆరోగ్య కేంద్రాలుగా చేసి 24 గంటల ఆరోగ్య కేంద్రాలుగా చేయాలని ఎన్నిసార్లు పోరాడిన ఇప్పటికే చేసిన దాఖలాలు లేవు.దుబ్బాక నియోజక వర్గంలో ప్రతి మండలానికి డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తామని చెప్పి ఆ కాలేజీలని మిరుదొడ్డి ,దుబ్బాక కేంద్రాల్లో ఏర్పాటు చేస్తూనే ఇది ఒక ప్రైవేటు కళాశాల యాజమాన్యానికి అందిస్తూ దుబ్బాక నియోజకవర్గం డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం పూర్తిస్థాయి వసతులు కల్పించలేకపోయింది.అంటే విద్య పట్ల పాలకులకు ఎంత వివక్షతుందో మనకు అర్థం అవుతుంది.దుబ్బాక నియోజకవర్గం ప్రజలారా మేల్కోండి విద్య వైద్యాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయి.

దుబ్బాక నియోజకవర్గం లో రోడ్లు చూసుకుంటే అధ్వానం గా మారాయి పాలకులు రోడ్డు మీద నూనె వేస్తేనే ఎత్తుకునేలా రోడ్లు ఉన్నాయని ప్రకటించుకోవడమే తప్ప ప్రసవానికి పోయేటోల్లు కూడా ప్రయాసపడతారని ఆలోచన లేకుండా ఉన్న ప్రభుత్వాలు రోడ్డు వెంబడి పోతున్న ఫీట్ల కొద్ది గుంతలు తప్ప మరి ఏం లేవు.అంటే అభివృద్ధి అంటే ఇదేనా బంగారు తెలంగాణ అంటే ఇదేనా రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పాలితంగా ఉన్న జిల్లాలోని పరిస్థితి ఉంటే మరో ప్రాంతంలో ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజలారా ఆలోచిద్దాం.దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం వస్తున్న. దుబ్బాక రెవెన్యూ డివిజన్ కోసం పోరాడిన ఇప్పటికీ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కకపోయే.పేదల వైద్యంపై చిన్నచూపు చూడటం, గ్రామాల్లో ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్వాడీ కేంద్రాల కు సొంత భవనాలు లేక అవస్థలు పడుతున్నారు. మెట్టు నుండి అల్వాల్ రోడ్డు ప్రారంభించి ఏళ్లు నిండిన పూర్తికాలేదు.మల్లన్న సాగర్ నీళ్లు మండుటెండల్లో కుడెల్లి పారేల చేశామని చెప్పుకున్నట్టు ఆల్వాల వాగు వంతెన నిర్మాణం చేయలేదు అని చెప్పుకోవడం లేదు.

దుబ్బాక నియోజకవర్గలో కేజీ టూ పీజీ స్కూల్ ఏర్పాటు ఎందుకు చేయలేదని ప్రశ్నిస్తున్న.దుబ్బాక నియోజకవర్గ పరిధిలో సాంఘిక సంక్షేమ హాస్టల్ ఏర్పాటుకు ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదు.దుబ్బాక నియోజకవర్గ కేంద్రంలో 25లక్షల రూపాయల తో ప్రెస్ క్లబ్ నిర్మాణ అనుమతులు ఇచిన్నట్టే ఇచ్చి కాగితాలకే పరిమితం చేశారు..

# ఎంపీ స్వగ్రామం పోతారం నుండి బిఆర్ఎస్ కి బిగ్ షాక్

**కాంగ్రెస్ పార్టీలో చేరిన 25 మంది గ్రామస్తులు**



దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్06(అక్షరం న్యూస్)

బిఆర్ఎస్ మరియు బిజెపి చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వచ్చే ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీయే అని దుబ్బాక అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో దుబ్బాక మండలం పోతారం గ్రామనికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు 25 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దుబ్బాక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ బిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఇచ్చిన మోసపూరిత వాగ్దానాలతో, అమలు చేయని హామీలతో ప్రజలు విసిగిపోయారని, ఈసారి ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్, బిజెపిలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేస్తుందన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ఓటు వేసి దుబ్బాకలో ముత్యం రెడ్డి పాలన రాష్ట్రంలో ఇందిరమ్మ పాలన తెచ్చుకుందామని తెలియజేశారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్ దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగారి రవి మండల ఉపాధ్యక్షుడు కే .నరేందర్ రెడ్డి, బాల్రెడ్డి అనంతుల రాజు సంజీవులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యాసర్ల బీరయ్య కాంగ్రెస్ పార్టీలో చేరిక...



దుబ్బాక/సిద్దిపేట్,నవంబర్06(అక్షరం న్యూస్)

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట 8వ వార్డులో గల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యాసర్ల బీరయ్య దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు..వారిని కాంగ్రెస్ పార్టీలోకి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది..ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంగారి రవి, దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్మేట ఎసురెడ్డి, దుబ్బాక మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మాస్టర్ బురాని శ్రీకాంత్,%బాజ% సెల్ దుబ్బాక మున్సిపల్ ఉపాధ్యక్షులు గట్టు శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాస మధు సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, కళాదర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,శివారజం గౌడ్, నస్కాంటి నర్సింలు, తదితరులు పాల్గొన్నారు..

## బహుజనల బిడ్డ మీ ముందుకు వస్తుంది ఒక్కసారి ఆశీర్వదించండి

**తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ మద్యానికి అంబాసిడర్ గా తయారు చేశాడు.**



దుబ్బాక/సిద్దిపేట్, నవంబర్ 06, (అక్షరం న్యూస్)

దుబ్బాక నియోజకవర్గ డిఎస్పీ పార్టీ అభ్యర్థి వేముల వెంకట ప్రసన్నసమ్మక్క సారలమ్మ ల కూతురు అని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారాదన్ మహారాజ్ అన్నారు. దుబ్బాక లో ఆయన మాట్లాడుతూ...రాష్ట్రంలో మూడున్నర కోట్ల జనాభా ఉన్న ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలు ఏమి చేయలేకపోతున్నారని 50 లక్షల జనాభా ఉన్న రెడ్డి రావులే రాష్ట్రాన్ని ఏలుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ మద్యానికి అంబాసిడర్ గా తయారు చేశారని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ మామూళ్ల మత్తులో తూగుతూ రాష్ట్రాన్ని అదం పాతాళానికి తొక్కుతున్నారని దుయ్యబట్టారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ప్రజలు ఏకమై రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేయాలని సూచించారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికి రెడ్డి రావుల చేతిలో అధికారం ఉందన్నారు. దుబ్బాక నియోజకవర్గం లో 90 శాతం బహుజనులు ఉన్న ఇప్పటివరకు బీసీలు ఎస్సీలు ఎస్టీలు గానీ ఎమ్మెల్యేగా గెలుపొందిన దాఖలాలు లేవని అన్నారు. దుబ్బాక లో పోటీ చేస్తున్న టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థు లు తమ నామినేషన్ లను వెనక్కి తీసుకుని డిఎస్పీ పార్టీ కి మద్దతు ఇవ్వాలని కోరారు.

## ఖానాపూర్‌లో బీ ఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 06/ అక్షరం న్యూస్ : దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ సర్కారు తెలంగాణ అమలు చేసిందని గండిపేట్ మండల అధ్యక్షుడు రామేశ్వరం నరసింహ అన్నారు. రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ గౌడ్ తరుపున ఖానాపూర్ లో ఇంటింటికి తిరుగుతూ తెలంగాణ లో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ సందర్బంగా నర్సింహా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్ల కాలంలో మన నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన కల్యాణ, లక్ష్మి షాదీ ముబారక్ ,పింఛన్లు వంటివి ప్రజలకు అందిస్తూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి చూసి ఓర్వలేక బీజేపీ, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ప్రతి కార్యకర్త తిప్పికొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం త్రీ టౌన్ వ్యవసాయ మార్కెట్ ను నా ప్రాణం ఉండగా బయటకు పోనీయను.... పువ్వాడ



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 6 అక్షరం న్యూస్ :/

ఖమ్మం నగరం త్రీ టౌన్ లోని మిర్చి మార్కెట్ నందు సాయి కోల్డ్ స్టోరేజ్ నందు చాంబర్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ త్రీ టౌన్ ప్రాంతం ఖమ్మం నగరంకు గుండెకాయ లాంటిదని, ఇక్కడ జరుగుతున్న వ్యాపారాలపై వేల మంది కార్మికులు, కర్షకులు జీవనోపాధి పొందుతున్నారు. నేను ఉన్నంత కాలం ఈ మార్కెట్ ను ఇక్కడి నుండి ఎవ్వరు కదిలించలేరు. వేల మంది కార్మికులు మార్కెట్ వల్ల సొంతోషంగా ఉన్నారని అన్నారు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలి అంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నామా నాగేశ్వరరావు ఆర్ జె సి కృష్ణ, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, వేములపల్లి వెంకన్న గీతా వెంకన్న నున్నా మాధవరావు యర్రా అప్పారావు, సోమ నరేష్, మాటేటి నాగేశ్వరరావు, పత్తిపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల సమక్షంలో బి ఆర్ఎస్‌లోకి చేరికలు



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన నాయకులు యువకులు ధర్మపురిలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి కొప్పుల ఈశ్వర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని, కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనుగోటి విజయ రంగారావు, సర్పంచ్ మెరుగు కొమురయ్య, ఉపసర్పంచ్ పుదారి రాజేందర్, గ్రామశాఖ అధ్యక్షులు బోగే రాజయ్య, యూత్ అధ్యక్షులు నైనాల అజయ్, అలునూరి సతీష్ కలు నారాయణ, నైనాల మల్లారెడ్డి, మోకనాపెల్లి బాబు, మెరుగు కుమార్ మొక్కనపెల్లి సాగర్ ఇంజాపూరి అనిల్ మొక్కనపెలి రఘుమెరుగు ప్రకాష్ కాశ నరేష్ కాశ రాజేందర్ శంకరయ్య కలు ప్రశాంత్ తర్లల శివకుమార్ కలు ప్రవీణ్ ముప్పిడి పవన్ దంక ప్రవీణ్ రాజేందర్ విష్ణు అశోక్ మల్లేష్ శివ సురేష్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## సైదన్న గెలుపే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం



న రా ర్యా ే ప ట / నేరేడుచర్ల/ నవంబర్ 6 (అక్షరం న్యూస్):6

నేరేడుచర్ల బి ఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శానంపూడి సైదిరెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ భారీ మెజార్టీ తో గెలిపించాలని మూడవసారి ముఖ్యమంత్రిగా కల్వకుంట చంద్రశేఖర రావు కి సైదిరెడ్డి ని గెలిపించి బహుమతిగా అందజేయాలని తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలే మళ్లీ అధికారంలోకి తీసుకొని వస్తాయని, కాంగ్రెస్, బిజెపి పార్టీ ల మోసపూరిత మాటలు నమ్మి తెలంగాణ బంగారు భవిష్యత్ ని ఆగం చేయవద్దని ఇంటింటా ప్రచారం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు,కార్యదర్శులు, చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 47 వసంతాలు పూర్తి చేసుకున్న ఎన్టిపిసి...

- 200 మెగావాట్ల నుంచి 73,874 సామర్థ్యానికి జైత్రయాత్ర...
- నేడు 47 ఆవిర్భావ దినోత్సవం

జ్యోతి నగర్ నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి లిమిటెడ్ ఆవిర్భవించి నేటికీ 47 సంవత్సరాలు పూర్తయ్యాయి. స్వాతంత్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ అవసరాల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 1975లో దేశంలోని అన్ని రాష్ట్రాల అవసరాల నిమిత్తం ఎన్టిపిసి లిమిటెడ్ అనే ప్రభుత్వ రంగ సంస్థను ప్రారంభించింది. బొగ్గు ఆధారిత థర్మల్ పవర్ స్టేషన్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన ఎన్టిపిసి 200 మెగావాట్ల బ్రదర్ పూర్ పవర్ స్టేషన్ ను టేక్ ఓవర్ చేసింది. 1978లో రామగుండం థా ర్మేర్ కోర్బా మూడు పవర్ స్టేషన్ నిర్మాణానికి పూనుకున్నది. అక్కడి నుంచి మొదలైన జైత్రయాత్ర నేటికీతన స్థాపిత సామర్థ్యాన్ని 73,874 మెగావాట్ల కు చేరుకుంది. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణమే కాకుండా సోలార్ పవన గ్యాస్ జల విద్యుత్ పవన విద్యుత్ రంగంలోకి అడిగింది ప్రస్తుతం బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాన్ని తగ్గించుకొని సాంప్రదాయ ఇంధన వనరులైన సోలార్ పవన జల అను విద్యుత్ ఉత్పాదక యూనిట్ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించుకున్నది. అను విద్యుత్తు ఉత్పత్తి కోసం పూర్తిస్థాయి కార్యాచరణ రూపొందించింది అంతే కాకుండా గ్యాస్ ఆధారిత పవర్ స్టేషన్లలో మిథనాల్ ఉత్పత్తి చేయడానికి సంకల్పించింది. ఎన్టిపిసి బహుముఖాలుగా విస్తరించింది. అంతేకాకుండా బొగ్గు ఉత్పత్తి రంగంలోకి అడిగింది 9 బొగ్గు బ్లాక్ ల నిర్వహణను చేపట్టింది. ఇప్పటికే మూడు బ్లాకు నుంచి ఉత్పత్తి చేసి తన బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మగరాలకు సరఫరా చేస్తుంది గుజరాత్ లోని దయాపూర్ విండ్ పవర్ 50 మెగావాట్ల మొదటి ప్రాజెక్టు శనివారం కమర్షియల్ ఆపరేషన్స్ డిక్లేర్ చేయడంతో ఎన్టిపిసి స్థాపిత సామర్థ్యం 73,874 మెగావాట్లకు చేరగా




రినోవబుల్ ఎనర్జీలో 3364 మెగావాట్లకు చేరుకుంది. సాంప్రదాయ అయిందని వనరులతో సౌర విద్యుత్ పవన విద్యుత్తు కలిపి ప్రస్తుతం ఎన్టీపీసీ 3364 మెగావాట్ల సామర్థ్యానికి చేరింది అంతేగాక మరో 15 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి వీటి సామర్థ్యం 6210 మెగావాట్లు. ఎన్ టి పి సి లిమిటెడ్ 2020 అక్టోబర్ 7న తనకు అనుబంధంగా ఆర్ఇసి రేణువులు ఎనర్జీ కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుంది. 2032 నాటికి 60 వేల మెగావాట్ల సాంప్రదాయ అయిందన్న వనరులను విద్యుత్తు చేరుకునే దిశగా ముందుకు పోతోంది. కాగా గుజరాత్లో నిర్మించే 450 మెగావాట్ల పవన విద్యుత్ కాంప్లెక్స్ లో మొదటి యూనిట్ 50 మెగావాట్లు ప్రారంభం కావడంతో ఎన్టిపిసి పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 100 మెగావాట్లు చేరుకుంది. బహుముఖంగా విస్తరించిన ఈ సంస్థ మహారత్న కంపెనీగా ఆవిర్భవించింది. 200 మెగావాట్ల యూనిట్ నిర్మాణంతో పాటు కాలక్రమమైన 500 ఆ తర్వాత 660 మెగావాట్లు ప్రస్తుతం 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ యూనిట్ల నిర్మాణానికి పూనుకున్నది. విద్యుత్తు రంగంలోనే కాకుండా 9 బొగ్గు బ్లాక్ ల తవ్వకలను ప్రారంభించి ముందుకు పోతోంది. ఒరిస్సా ఛత్తీస్గడ్ జార?ండ్లో బొగ్గు గనులు ఎన్టిపిసి ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రస్తుతం ఎన్ టి టి సి లిమిటెడ్ అనేక ప్రయోగాలకు నిలయంగా మారింది. సౌర విద్యుత్ పవన విద్యుత్ జల విద్యుత్తులో కొత్త లక్ష్యంతో ముందుకు పోతోంది 20 32 నాటికి లక్ష 32 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా భావించిన ఎన్టిపిసి ఇందులో 60 వేల మెగావాట్ల సాంప్రదాయ ఇందన విద్యుత్పత్తికి శ్రీకారం చుట్టి సరికొత్తగా అను విద్యుత్ లోకి ప్రవేశించింది. కాలక్రమీణా హైడ్రోజన్ విద్యుత్తు ఉత్పత్తిలో ఎన్టిపిసి అగ్రగామిగా అందించే అవకాశం ఉంది. భారతదేశంలో 26% విద్యుత్తు అందిస్తున్న లిమిటెడ్భారతదేశంలో అతిపెద్ద విద్యుత్ సంస్థ. %8158% కంపెనీ మొత్తం జాతీయ సామర్థ్యంలో సుమారుగా 16% కలిగి ఉంటుంది, అధిక సామర్థ్య స్థాయిలలో (జాతీయ %గాళీ% రేటు 64.5కి వ్యతిరేకంగా సుమారు 80.2%) దాని పవర్ ప్లాంట్‌లను నిర్వహించడంపై దృష్టి పెట్టడం వల్ల మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 25%కి పైగా ఇదిదోహదపడుతుంది. %). %చీూజ% ప్రస్తుతం నెలకు 25 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. %8%ఆధారం అవసరం%రి ప్రస్తుతం 55 పవర్ స్టేషన్లను నిర్వహిస్తోంది: 24 బొగ్గు, ఏడు కంబైండ్ సైకిల్ గ్యాస్ మరియు ద్రవ ఇంధనం, రెండు హైడ్రో పవర్, ఒక విండ్ టర్బైన్ మరియు 11 సౌర ప్రాజెక్టులు. అదనంగా, ఇది జైంట్ వెంచర్లు లేదా అనుబంధ సంస్థల యాజమాన్యంలో 9 బొగ్గు మరియు 1 గ్యాస్ స్టేషన్‌ను కలిగి ఉంది. ఇది 1975లో భారత ప్రభుత్వంచేస్థాపించబడింది , ఇది 2004, 2010, 2013, 2014, 2016 మరియు 2017లో తన వాటాను ఉపసంహరించుకున్న తర్వాత ఇప్పుడు దాని ఈక్విటీ షేర్లలో 51.1% %860% ఉంది. మే 2010లో, %చీూజ% హోదాను పొందింది. భారత కేంద్ర ప్రభుత్వం, ఈ హోదా పొందిన నాలుగు కంపెనీలలో ఒకటి. %878% ఇది 2016లో ఫోర్బ్స్ గ్లోబల్ 2000లో 400వ స్థానంలో ఉంది.

# ఎన్నికల్లో అక్రమాలపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు

- ఓటుహక్కు వినియోగంపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి...
- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల...

భద్రాద్రిజిల్లా /కొత్తగూడెం /నవంబర్ 6/అక్షరం న్యూస్ :

తనిఖీలలో పట్టుబడిన 109 కేసులకు సంబంధించి రెండు కోట్ల 45 లక్షల 76 వేల రూపాయల్లో 2 కోట్ల 15 లక్షల 62 వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా ఇప్పటివరకు 2 కోట్ల 45 లక్షల 76 వేల రూపాయలు నగదు పట్టుకున్నట్లు చెప్పారు. పట్టుకున్న నగదుకు సంబంధించి సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటి, 2 కోట్ల 15 లక్షల 62 వేల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తు తగు చర్యలు



తీసుకుంటున్నామని పట్టుకున్న సమయంలో ఇచ్చిన రసీదు, తగిన ఆధారాలతో ఐడిఓసి కార్యాలయంలోని గ్రీవెన్స్ కమిటికి దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఎన్నికల్లో అక్రమాలపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని చెప్పారు. ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు, డబ్బులు ఆశ చూపడం, మద్యం సరఫరా చేయడం, నేరపూరిత చర్యలకు పాల్పడినా, ఎన్నికల ప్రవర్తన నియమావళికి విరుద్ధంగా ప్రచారం చేసినా ఫొటోలు, వీడియోలు తీసి ఈ యాప్ లో ఫిర్యాదు చేయొచ్చునని చెప్పారు. సి విజిల్, 1050 కంట్రోల్ రూములకు వచ్చిన ఫిర్యాదులను జిల్లాలోని కమాండ్ కంట్రోల్ రూం సిబ్బంది ఎప్పటి కప్పుడు పరిష్కరిస్తారని చెప్పారు. వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోకపోతే అధికారులు బాధ్యులవుతారని ఆమె పేర్కొన్నారు. ఓటుహక్కు వినియోగంపై కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుతో పాటు సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. మున్సిపాలిటీల్లోనిప్రధాన కూడల్లులో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలన్నారు. స్వీప్ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగాలని, పోలింగ్ తక్కువ జరిగిన పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగంపై కళాజాత కార్యక్రమాలు ద్వారా విస్తృత ప్రచారం చేయాలని డిపిఆర్వో ను ఆదేశించారు. షాపింగ్ మాల్స్ వద్ద సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేపించాలని స్వీప్ నోడల్ అధికారిని ఆదేశించారు.

# అభివృద్ధి కులంగా.. సంక్షేమమే మతంగా.. కేసీఆర్ పరిపాలన

- కాంగ్రెస్ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైతం.
- రాష్ట్రంలో బిఆర్ఎస్ 100 గెలుసుడే
- బడే నాగజ్యోతి









మహబూబాబాద్ జిల్లా/ గంగారం /నవంబర్, 06(అక్షరం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమైపోతామని బడే నాగజ్యోతి అన్నారు. ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ప్రజలు ఒక్కసారి ఆలోచిం చాలని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. ములుగు నియోజకవర్గ లోని మెడికల్ కాలేజీ ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు నేతలు బడే నాగజ్యోతి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో ఎటు చూసిన పచ్చదనం, సాగు నీరు, తాగునీరు, సమృద్ధిగా కరెంటు, సుభిక్షంగా పంటలు పండుతున్నాయని, కడుపునిండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఈ తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ ఒక్కసారి కూడా కులాల పేరుతో కుంపట్లు పెట్టలేదని, మతాల పేరుతో మంటలు పెట్టలేదని చెప్పారు. ప్రాంతం పేరుతో పంచాయతీలు పెట్టే ప్రయత్నం చేయలేదని తెలిపారు. అభివృద్ధే కులంగా, సంక్షేమమే మతంగా పరిపాలన సాగించారని వెల్లడించారు. అలాంటి నాయకుడిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు చాలా మంది చాలా ప్రయత్నాలు, ప్రయోగాలు చేస్తున్నారని విమర్శించారు. మన బతుకులు బాగుచేసిన, తాగు నీరు, సాగునీరు ఇచ్చి మన కండ్లముందే వ్యవసాయాన్ని బాగుచేసిన కేసీఆర్ గురించి తప్ప మరొకరి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదన్నారు. కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్, బీజేపీ చేతిలో పెడితే ఆగమైతదని చెప్పారు. ఈ ఎన్నికల్లో సిరిసిల్ల నుంచి మొదలయ్యే జైత్ర యాత్రతో అత్యధిక మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. ములుగు జిల్లాలో నియోజకవర్గంలో మొదటి సారి గులాబీ జెండా ఎగరాలని చెప్పారు. కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఏది మంచి, ఏది చెడో ములుగు నియోజకవర్గ ప్రజలకు తెలుసని బడే నాగజ్యోతి అన్నారు. బిఆర్ఎస్ గెలుపు కోసం తిరగవలసి వస్తుందని ప్రజలు ఎవరు కూడా అపోహ వద్దని మీ అందరిపై విశ్వాసం ఉందని ములుగు అభివృద్ధి ఎలా జరిగిందో మీ అందరికీ తెలుసన్నారు. ఇటీవల జరుగుతున్న ప్రపంచ వరల్డ్ కప్ లో విరాట్ కోహ్లీ సెంచరీ కొట్టినట్లు రాష్ట్రంలో 100 సీట్లు సాధిద్దామని ప్రజలను ఉత్తేజపరిచారు. నూటికి నూరు శాతం మెజార్టీ సాధిద్దామని పిలుపునిచ్చారు. 100 రూపాయల నోటుతో కేసీఆర్ ను పోల్చుతూ...మనం జేబులో 100 రూపాయలు పెట్టుకుని రహదారి వెంట పోతుంటే రోడ్డుపై ఒక రూపాయి దొరికితే వంగి తీసుకుంటే ఏమైతదని సభకు హాజరైన వారిని అడిగారు. వారు జేబులో ఉన్న 100 రూపాయలు కింద పడతాయని చెప్పడంతో.. కెసిఆర్ వంద రూపాయల నోటువంటి వారని ఎవరో చెప్పనవసరం లేదన్నారు. అలాంటి వాటికి ఆశపడితే చిల్లర మాటలకు లొంగిపోతే ఆగమవుతామన్నారు. ఒక కుటుంబంలోని నలుగురు ఉంటే నాలుగు పంచాయతీలు ఉంటాయని పార్టీ అన్నప్పుడు వ్యక్తిగత పంచాయతీలు చిన్నచిన్న లోసగులు ఉండే ఉంటాయని చెప్పుకొచ్చారు. కేసీఆర్ సారుపై ఒక సంస్థ సర్వేలో ముఖ్యమంత్రి కేసీఆర్ పై అలక ఉన్న, గులుగుడు గులుగుడే ఓట్లు గుద్దుడు గుద్దుడే అని ప్రజలు చెప్పడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి యాదగిరి జిల్లా నాయకులు ఈసం సమ్మయ్య ఉమ్మడి మండలాల సహకారసంఘం చైర్మన్ శ్రీ నివాస్ రెడ్డి మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య సర్పంచ్ లు ఈసం కాంతారావు కాంతారావు గోగ్గెల సుగుణ ఇర్ప సూరయ్య ఇస్లావత్ బాలాజీ బాలకృష్ణ ఈసం సారయ్య సారక్క ఉపసర్పంచ్ లు ముడిగె లక్ష్మి నారాయణ జెజ్జరి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి న్యాయం జరగాలంటే బీఆర్ఎస్‌ను గద్దె దించాలి

- కాంగ్రెస్ కు, బీ ఆర్ ఎస్ కు తేడా కడెం ప్రాజెక్టు ను, కాళేశ్వరం ప్రాజెక్టు ను చూస్తే తెలుస్తుంది.
- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



హన్మకొండ /ఎల్కతుర్తి /నవంబర్ 06 (అక్షరం న్యూస్) పేదవాడికి న్యాయం జరగాలంటే, కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకువచ్చి బీ ఆర్ ఎస్ ను గద్దె దించాలనీ హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. విజయ భేరి యాత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ సోమవారం ఉదయం ఎల్కతుర్తి మండలంలోని సూరారం, దండేపల్లి, వీరనారాయణపూర్, కోతుల నడుమ, వల్భాపూర్ గ్రామాల్లో పర్యటించారు. గ్రామస్తులు, మహిళలు పొన్నం కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి బీఆర్ ఎస్ పాలన ను అంతమొందించాలని అన్నారు. ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ లాంటి పథకాలు ప్రవేశ పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. డబుల్ బెడ్ రూమ్, ఇంటికి ఉద్యోగం , దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మాయ మాటలు చెప్పి కేసీఆర్ అధికారం లోకి వచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనతో విసిగి పోయిన ప్రజలు, ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటున్నారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ కి మధ్య తేడా చూడాలంటే కడెం ప్రాజెక్టు కాలుష్యాన్ని చూస్తే సరిపోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో నిర్మించిన కడెం ప్రాజెక్టు ఉక్కులా నిలిచిందని, బిఆర్ఎస్ పాలనలో కెసిఆర్ కట్టిన కాలేశ్వరం ప్రాజెక్టు కుంగిపోవడమే టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యానికి పెద్ద నిదర్శనమని అన్నారు. దివంగత నేత చొక్కా రావు, వెంకట స్వామి ల శిష్యరికం లో ప్రజా సమస్యలు తీర్చి, ప్రజలకు ఎలా సేవ చేయాలో నేర్చుకున్నానని ఆయన అన్నారు. ఊరి లో ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వని బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాం లో బెల్టు షాపులు మాత్రం ఎక్కువగా వెలిశాయని అన్నారు. దండేపల్లి కి రోడ్డు వేయకుండా ఊర్లో అడుగు పెట్టను అనీ హామీ ఇచ్చిన స్థానిక ఎమ్మెల్యే ఆ ఊరికి ఎలా వస్తారనీ ప్రశ్నించారు. ఎంపీగా ఆశీర్వదించి పార్లమెంటుకి పంపితే ప్రత్యేక తెలంగాణ కోసం పార్లమెంటులో పోరాడానని, హుస్నాబాద్ శాసన సభ్యుడిగా గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. సోనియమ్మ విజయ భేరి సభలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుం దని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. 4 వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రచార కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ తో పాటుగా పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు సుకినే సంతాజి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్, బిసి సెల్ అధ్యక్షులు నరేష్ గౌడ్, పలు గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

- జిల్లా కలెక్టర్ గౌతమ్
- తల్లాడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గౌతమ్



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 6 (అక్షరంన్యూస్) ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం తల్లాడ మండల కేంద్రం, కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలచే ఏర్పాటు చేసిన 2023-24 ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఇబ్బందులు కల్గకుండా, ప్రతి సంవత్సరం లాగే, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. జిల్లాలో 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రాలకు రానున్నట్లు అంచనా వేసినట్లు, అందుకు అనుగుణంగా గన్ని బ్యాగులు, తూకం, తేమ పరీక్ష యంత్రాలు సిద్ధంచేసి, నిల్వకు ఏర్పాట్లు చేసినట్లు, ట్రాన్స్పోర్టర్లు, మిల్లులు టై అప్ చేసినట్లు ఆయన తెలిపారు. మిల్లర్లచే కోతకు ఆస్కారం లేకుండా తూర్పారబట్టి, తాల్ లేకుండా, తేమ శాతం సరిచూసి, ఎఫ్ఏక్యూ నిబంధనల మేరకు ధాన్యం కేంద్రాలకు తేవాలన్నారు. ప్రతి కేంద్రంలో నీడకు షామియానా, కుర్చీలు, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు ఆయన తెలిపారు. ప్యాడి క్లినర్లకు ట్రాక్టర్ మౌంటెడ్ ఫ్యాన్స్ అన్ని కేంద్రాల్లో అందుబాటులో పెట్టనున్నట్లు ఆయన అన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, సి గ్రేడ్ ధాన్యానికి రూ. 2183 లు కనీస మద్దతు ధర ఉందని, నాణ్యమైన ధాన్యం తెచ్చి, కనీస మద్దతు ధర పొందాలని అన్నారు. ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ల వద్ద వద్ద వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి, ఇతర రాష్ట్రాల ధాన్యం ఇక్కడ అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. త్వరలో రాబోయే ఎన్నికల పండుగలో ఓటు హక్కు వున్న ప్రతిఒక్కరు ఓటువేయాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులకు ఓటు ఉన్నది, ఎక్కడ ఉన్నది చూడడంపై అవగాహనకు శిక్షణ ఇవ్వాలన్నారు. సి విజిల్ యాప్ డౌన్లోడ్ చేయించి, యాప్ పై చైతన్యం తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పౌరసరఫరాల అధికారిణి గంట శ్రీలత, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, అధికారులు, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి,మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్, పంచాయతీరాజ్ ఏఈ ఆశోక్, ఏపీవో కోటయ్య, ఏపిఎం శ్రీనివాసరావు, సొసైటీ సీఈవో నాగబాబు, ఏఈఓ గురుమూర్తి, రైతులు పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేస్తున్నా బి అర్ ఏస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు మొదట పోచమ్మ తల్లి ఆలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ మరొకసారి ఎమ్మెల్యేగా గెలవాలని ప్రత్యేక పూజలు చేశారు. వార్డుల్లో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించుకుంటు,ఇంటింటికి తిరిగి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు అందజేశారు. ఈ నెల 30 న జరిగే శాసనసభ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్,ఎంపిటిసి పెద్దూరి హారిక భరత్,ప్యాక్స్ చైర్మన్ గోళి రత్నాకర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చల్లూరి రాంచెందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,జీవిఆర్ ట్రాన్స్పోర్ట్ అధినేత,బిఆర్ఎస్ యువ నాయకులు గంద్ర విష్ణు వర్ధన్ రావు,మాజీ సర్పంచ్ బండమీది ముత్తయ్య,ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు కొప్పుల సురేష్ ,బండ మీది గోపి,బందెల రాజయ్య,ఎర్రోళ్ల మహేష్,బందెల నర్సయ్య, మెరుగు అశోక్ గౌడ్,గాలిపల్లి మహేష్, మల్యాల కుమార్,మూగల భాను,ద్యావన పల్లి రాజయ్య,పెద్దూరి సంతోష్, బండ మీది మల్లిక, లావణ్య,ద్యావన పల్లి శ్రీనివాస్, ఎర్రోళ్ల రాంలాల్,పోనగంటి గంగయ్య,మంత్రి నరేష్,గౌరు అరవింద్,పచ్చునూరి యాదగిరి, మంత్రి రాజు,పోనగంటి అనిల్ తేజ,కొప్పుల ప్రవీణ్,కొంద సాయినాథ్,పందిరి వెంకటేష్,గుమ్ముల తిరుపతి,లతో పాటు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి మాట్లాడు..

- పోటీ చేసే సత్తా లేక కాంగ్రెస్ పంచన చేరావు..
- జడ్పిటిసి సభ్యుడు వంగ రవీందర్



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 6 (అక్షరం న్యూస్) తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షులు ముద్దసాని కోదండరామిరెడ్డి ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచే సత్తా లేక పొత్తుల పేరుతో పారిపోయాడని భీమదేవరపల్లి జెడ్పిటిసి సభ్యుడు, బి ఆర్ ఎస్ నాయకుడు వంగ రవీందర్ అన్నారు. మండలంలో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ పై ప్రొఫెసర్ కోదండరాం చేసిన వ్యాఖ్యలను జడ్పిటిసి వంగ రవీందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సోమవారం మీడియాతో మాట్లాడుతూ బూర్జువా సిద్ధాంతాలు కలిగిన కోదండరాం కాంగ్రెస్ పార్టీతో పొత్తు ఎలా పెట్టుకుంటారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు కోదండరాం ను ఆదరిస్తే, ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో ప్రజలకు చెప్పాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల ద్వారా ప్రజా క్షేత్రం లోకి వచ్చి గెలిచి చూపాలని స్పష్టం చేశారు. డబ్బులకు ఆశపడి కాంగ్రెస్ పార్టీ పంచన చేరిన కోదండరాం, నేడు కెసిఆర్ ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ ప్రజలు కోదండరాం ను నమ్మే పరిస్థితి లేదని, అందుకే ఎన్నికల్లో తన పార్టీ అభ్యర్థులను ప్రకటించడం లేదని పేర్కొన్నారు.

# పాలకుర్తి నియోజకర్గాన్ని,కొడకండ్ల మండలాన్ని దయన్న ఎనలేని అభివృద్ధి చేశాడు

**అభివృద్ధి,సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన ధ్యేయం**

**ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఛైర్మన్ డా.ఎన్. సుధాకర్ రావు**



కొడకండ్ల, నవంబర్06(అక్షరం న్యూస్):

బిఆర్ఎస్ సర్కార్ లోనే తెలంగాణ సమగ్రంగా అభివృద్ధి చెందిందని, తెలంగాణ అభివద్ధి అద్భుతం అని ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఛైర్మెన్ డా.ఎన్. సుధాకర్ రావు అన్నారు. సోమవారం మండలంలోని ఏడునూతుల,రంగాపురం, రామన్న గూడెం,మొండ్రాయి గ్రామాలలో ముఖ్య కార్యకర్తలు,నాయకులతో ఎర్రబెల్లి దయాకర్ రావుకి మద్దతుగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కెసిఆర్ పాలన సాగిస్తున్నారని, గడిచిన తొమ్మిదేళ్ళ కెసిఆర్ పాలనలో జరిగిన సంక్షేమ కార్య క్రమాలను ప్రజలు గుర్తించి,కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని గుర్తు చేశారు.ఆసరా పింఛన్లు,కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్,ఆరోగ్యలక్ష్మీ, కెసిఆర్ కిట్,రైతు బంధు,రైతు బీమా,24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు,కంటి వెలుగు లాంటి పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ప్రపంచ దేశాలకే తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని కొని యాడారు.కారు గుర్తుకు ఓటు వేసి పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుని మరొకసారి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ ఛైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి,ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ,మార్కెట్ ఛైర్మన్ పేరం రాము,భానుకిరణ్ రావు,ఆసిఫ్, కుమార్,ప్రేమ్ కుమార్,సతీష్,అన్ని గ్రామాల ఇంచార్జిలు,సర్పంచ్ లు,ఎంపీటీసీలు,అధ్యక్షులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన పినపాక స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గ...



భద్రాద్రికొత్తగూడెం, పినపాక, నవంబర్06(అక్షరంన్యూస్ ):రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభమైంది. పినపాక నియోజకవర్గం నుండి సామాజిక కార్యకర్త కర్నె రవి బలపరుస్తున్న స్వతంత్ర అభ్యర్థిగా పాల్వంచ దుర్గా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు మణుగూరు తహసిల్దార్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్ దాఖలు చేసే ముందు తెలంగాణ తల్లి,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి , కొమరం భీం, విగ్రహానికి పూలమాలలు వేయడానికి పైకి ఎక్కడానికి కనీసం మెట్లు లేకపోవడం చాలా దారుణం, సిగ్గుచేటు అని స్వతంత్ర అభ్యర్థి పాల్వంచ దుర్గా తీవ్రంగావిమర్శించారు. కొంతమంది నాయకులు పినపాక నియోజకవర్గాన్ని చాలా గొప్పగా అభివృద్ధి చేశామని సంకలు గుద్దుకుంటున్నారని ఆమె ఏద్దేవా చేశారు.. అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రశ్నించారు.గతం లో బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ పార్టీలు కూడా ప్రజల అభివృద్ధిని మరిచి సొంత అభివృద్ధియే ఏజెండాగా మారింది అని అన్నారు.కాబట్టి మణుగూరు పట్టణ ప్రజలు ఒకసారి ఆలోచించాలి ఒక గిరిజన స్త్రీగా ఒక్క అవకాశం కల్పించి నన్ను ఆశీర్వదించండి అని ఆమె కోరారు.గిరిజనుల తో బాటుగా గిరిజనేతరులకు కూడా ప్రభుత్వ పథకాలు అందజేయాలి అని ఆమె అన్నారు..నియోజకవర్గంలో ఉన్నటువంటి గిరిజన ముద్దు బిడ్డలకు నా అండదండలు ఎల్లపుడు ఉంటాయి అని ఆమె తెలిపారు

# ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీల పై స్పెషల్ ఫోకస్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 6 అక్షరం న్యూస్: అధికారంలోకి వచ్చేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్ నేతలు కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటా తిరుగుతూ హస్తం పార్టీకి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కార్డులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, మండల యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పులి ఇందాకరణ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్, ఎనగంటి రవి, మాజీ ఎంపిటిసి బంగారి రమేష్, రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్, కల్వల శ్యామ్, మాజీ ఎంపిటిసి పొట్టల మండయ్య, ఎనగంటి నవీన్, దాగేటి రామచంద్రం, తాండ్ర గోవర్ధన్,పాల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ బిఆర్ఎస్ కే ఓటు వేసి నన్ను శాసనసభకు పంపండి

**నల్లమోతు భాస్కర్ రావు**



నల్గొండ/ అడవిదేవులపల్లి/ నవంబర్ 6/ అక్షరం టౌన్ న్యూస్:

ప్రతి తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుదే అని మన మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని నడిగడ్డ జాలకోటి తండా సారె గూడెం నల్లమిట్ట బంగారు కుంట తండా చింత చెట్టు తండా ముల్కచెర్ల బాల్నెంపల్లి చిట్యాల ముది మాణిక్యం గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే గిరిజన తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయినయని అన్నారు అలాగే గత 40 సంవత్సరాల నుండి ఈ గిరిజన తండాలపై ఈ గ్రామపంచాయతీలపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ప్రజల స్థితిగతులు తనకు తెలుసు అన్నారు అలాగే అన్ని గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టనన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలంటే నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మూడోసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్ జడ్పిటిసి కుర్ర సేవ్య నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల చిన్న రామయ్య సర్పంచులు కొత్త మర్రెడ్డి భీమ్లా నాయక్ కుర్ర సుజాత బాలు నాయక్ తుమ్మల ఏడుకొండలు టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను కుర్ర కృష్ణ కాంత్ ఎంపీటీసీ కుర్ర కాంతి కృష్ణ కాంత్ నాయకులు పిల్లి వెంకటేశ్వర్లు రాజలింగం ఎంపీటీసీలు ఉపసర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడియం సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు



జనగామజిల్లా /రఘునాథపల్లి /( అక్షరంన్యూస్ ) నవంబర్ 6: మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన కురుమ సంఘం నాయకులు సోమవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, స్థానిక సర్పంచ్ విజయ నాగేశ్వరరావు, ఎంపీటీసీ రమ్య రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు జోసెఫ్ ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సమక్షంలో 30 మంది పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన పలు సంక్షేమ,అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరుగుతూ సీఎం కేసీఆర్ పలు సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేస్తూ స్టేషన్ఘన్పూర్ బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించేలా ఎంపీటీసీలు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులుకృషి చేయాలని అన్నారు

## రజకులను ఎస్సి జాబితాలో చేర్చాలని వినతి

- ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర రజక సంఘం నాయకులు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్07/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

రజకులను ఎస్సి జాబితాలో చేర్చాలని వినతి ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన రాష్ట్ర రజక సంఘం నాయకులు. అనంతరం సోమవారం అలంపూర్ నియోజకవర్గం లోని రాజోలి మండలం తుమ్మలపల్లె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం లో ఉన్న ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఏ సంపత్ కుమార్ కు రాష్ట్ర రజక సంఘం తరపున తెలంగాణ రాష్ట్రం లోని రజకులను ఎస్. సి జాబితాలో చేర్చడానికి, కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో లో ఉంచవలసిందిగా అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. ఇప్పటికే దేశంలో 18 రాష్ట్రాలలో 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో రజకులు ఎస్సి లుగా గుర్తింపు లో వున్నారని కేవలం దక్షిణ భారత దేశం వైపు మాత్రమే రజకులను ఎస్సి లుగా గుర్తించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. 1982 లోనే అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అధికారికంగా ఒక జి.ఓ. ను పాస్ చేసినా ఇప్పటికి చాలా రాష్ట్రాలలో సరైన గుర్తింపు లేక మరుగున పడిపోయారన్నారు.జనాభా దామాషా ప్రకారం రజకులకు దక్కవలసిన కనీస రిజర్వేషన్ లు దక్కకుండా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్ని విధాలా నష్టపోయినా జాతి ఏదైనా ఉంది అంటే అది కేవలం ఒక రజక జాతి మాత్రమే అని ఆవేదన వెలిబుచ్చారు. గతంలో రజకుల తరపున రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టినప్పటికి సరైన గుర్తింపు లేదని. ఇప్పటికి దుర్భర పరిస్థితులలో తమ జీవనాన్ని నెట్టుకొస్తునే వున్నారు. రాబోయే ప్రభుత్వం లోనైనా బి. సి రిజర్వేషన్ లో వున్న రజకుల 3?% శాతం రిజర్వేషన్ ను ఎస్సి జాబితాలో కలిపి రజకులను తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సి లుగా గుర్తించేటట్టు చర్యలు తీసుకోవాలని కోరారు. షాద్ నగర్ పట్టణ రజక సామాజిక వర్గానికి చెందిన చెందిన వీర్లపల్లి శంకర్ కు కాంగ్రెస్ పార్టీ టికెట్ ను కేటాయినందుకు సంపత్ కుమార్ కు రజక జాతి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమం లో అయిజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్ అప్నా ధోభి సమాజ్ జాతీయ కో ఆర్డినేటర్ మల్లేష్ కుమార్, మన రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరికంటి రవీందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వెంకట్రాములు, రాష్ట్ర కోశాధికారి ఎం నరసింహులు,రాష్ట్ర ఆర్గనైజషన్ కార్యదర్శి కె రాఘువేంద్ర తదితరులు పాల్గొన్నారు..

## పట్టపగలే మహిళ మెడలో నుండి పుస్తెలతాడు అపహరణ



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-వెలగటూర్ మండల కేంద్రంలో పట్టపగలే ఓ ఇంట్లో దొంగ చొరబడి మహిళ కళ్ళకు మట్టి కొట్టి మెడలో నుండి పుస్తెలతాడు దొంగిలించుకొని వెళ్లిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గరిమెళ్ళ సురేష్ వ్యాపారం నిమిత్తం రోజు షాప్ నడిపించుకునేవాడు ఇంటి వద్ద భార్య సౌజన్య ఒక్కతే ఉంటుంది రోజు మాదిరిగానే ఆమె పూజ గదిలో పూజలో నిమగ్నమై ఉండగా అదే సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లో చొరబడ్డాడు.ఎవరో వచ్చారని పూజ గది నుంచి బయటికి వచ్చే క్రమంలో దొంగ వెంట తెచ్చుకున్న మట్టిని ఆమె కళ్ళల్లో కొట్టి మెడలో ఉన్న పుస్తలతాడును తెంపుకొని గోడదూకి పారిపోయాడు.అట్టి విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగను పట్టుకునేందుకు చుట్టుపక్కల ప్రాంతాలను గాలించారు.ముఖానికి మాస్క్ చేతిలో మట్టితో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఈ ఘటనకు పాల్పడ్డాడని బాధిత మహిళ తెలిపింది.కాగా గరిమెళ్ళ సురేష్ సౌజన్య ఫిర్యాదుల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్వేత తెలిపారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంతో పాటు ప్రజలు తిరుగుతున్న సమయంలోనే దొంగలు దొంగతనాలకు పాల్పడుతుండడంతో మండలలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.



## నియోజక వర్గాన్ని రెండు పార్టీలు నాశనం చేస్తున్నాయి మాజీ మంత్రి డి. కె. అరుణ

మద్నూర్ / నవంబర్ 06(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

బీజేపీ పార్టీ జాతీయ ఉపాధ్యక్షయురాలు మాజీ మంత్రి డి. కె. అరుణ జుక్కల్ నియోజక వర్గం అసెంబ్లీ అభ్యర్థిగా అరుణ తారకు మద్దతుగా నామినేషన్ కేంద్రానికి చేరకోవడం జరిగింది. సోమవారం రోజున నియోజక వర్గం బీజేపీ పార్టీ క్రియ శిలా నాయకులు భారీ ఎత్తున మద్నూర్ కేంద్రానికి చేర్కొని డి. కె. అరుణ , మాజీ ఎమ్మెల్యే అరుణ తార నామినేషన్ కు ర్యాలీగా రావడం జరిగింది. ఎన్నికల అధికారికి మను చౌదరి కు బీజేపీ పార్టీ తరుపున డి. కె. అరుణ ఆధ్వర్యంలో అరుణ తార నామినేషన్ అందజేయడం జరిగింది. నామినేషన్ కేంద్ర సమీపంలో బీజేపీ పార్టీ కార్యకర్తలు ఒక పండుగ వాతావరణం లాగా జాతర లాగా ఏర్పడ్డారు. మీడియా పత్రిక రిపోటర్ల తో జాతీయ బీజేపీ పార్టీ ఉపాధ్యక్షురాలు డి. కె. అరుణ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే అరుణ తార నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. ఈ జుక్కల్ నియోజక వర్గంకు అరుణ తార చేసినటువంటి సేవాలను ప్రజల యొక్క మద్దతు వారి యొక్క ఆశీర్వాదలతో కచ్చితంగా జుక్కల్ గడ్డ మీద బీజేపీ పార్టీ విజయం సాధించి నియోజక వర్గం అభివృద్ధి కొరకు నిరంతరం సేవాలు అందిస్తారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీర్ ఎన్నికలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు మోసాలు చేసి వారి యొక్క నమ్మకాలను పోగొట్టుకోవడం జరిగిందని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గంలో 15 సంవత్సరాల నుండి అభివృద్ధి లేక ప్రజలు తీవ్రమైన నిరాశతో ఉన్నారని తెలిపారు. ప్రజలకు చేసినటువంటి మేలు లేదని తెలిపారు. ఇప్పటి వరకు జుక్కల్ నియోజక వర్గంలో ప్రజలకు ఇస్తా అన్నా డబుల్ బెడఉరూం కట్టడాలు దాకాలు లేవని తెలిపారు. దళిత కుటుంబాల జీవితాలు మెరుగు పడటానికి ఒక్క కుటుంబం కు 3 ఎకరాల భూమి ఇస్తా అన్నా ఇప్పటి వరకు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. దళితులు కూడా ఈ ప్రభుత్వం పై నిరాశ తో ఉన్నారని తెలిపారు. ఎన్నికలో ఆయా పార్టీలకు తగిన బుద్దిలు ఓట్ల రూపంలో ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరొక పార్టీ కాంగ్రెస్ కు కూడా ప్రజలు నమ్మరని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో కూడా జుక్కల్ నియోజక వర్గం వెనక బదడ్డదాని తెలిపారు. కాంగ్రెస్ వాళ్ళు మరోసారి ప్రజలకు మోసాలు చేయడానికి ఆరు సూత్రాల ద్వారా ప్రజలకు , ఓటర్లకు మభ్య పెట్టడానికి రావడం జరుగుతుందని తెలిపారు. ఈ నియోజక వర్గం అభివృద్ధి కి పాటుపడిన బీజేపీ పార్టీ అభ్యర్థి అరుణ తారకు నియోజాక వర్గం అన్ని వర్గాల వారు ఆశీర్వదించి నియోజక వర్గం రూపు రేఖలు , గ్రామాలకు మహర్దాషాలు ఏర్పడే విధంగా అరుణ తార కు భారీ మద్దతు తో గెల్పించి అసెంబ్లీ కు సాగ పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో బీజేపీ పార్టీ జాతీయ అధ్యక్ష్యురాలు డి. కె. అరుణ, బీజేపీ పార్టీ అభ్యర్థి అరుణ తార, బద్దం మహిపాల్ రెడ్డి , బీజేపీ పార్టీ నాయకులు ప్రసన్న జిత్ కాలే, అరుణ్ పటేల్( మొఘ ), ధనంజయ్, హన్మాండ్లు (కేలూరు ), కంచిన్ యదారవు, సంతోష్ తులావార్, హన్మాండ్లు చాట్ల వార్, నియోజక వర్గం బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా అధికార ప్రతినిధిగా బెంద్రం రాజిరెడ్డి నియామకం

జ్యోతి నగర్ నవంబర్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్-: కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అధికార ప్రతినిధిగా బెంద్రం రాజిరెడ్డి ని నియమిస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రాజిరెడ్డికి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఎన్ టి పి సి ఏ కు చెందిన రాజిరెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసేవారు అయితే గత మూడు నెలల క్రితం టిఆర్ఎస్ లో చేరారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు కాంగ్రెస్ పార్టీ జిల్లాల అధికార ప్రతినిధిగా గౌరవం ఇవ్వడం విశేషం.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



కొడకండ్ల,నవంబర్06(అక్షరం న్యూస్):

జనగామ జిల్లా కొడకండ్ల మండలం లోని వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఝాన్సి రెడ్డి సమక్షంలో బోడోని కుంట తండా నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యులు మరియు 60 మంది బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పార్టీ నాయకులు.పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు బానోతు రామోజీ, వస్రం నాయక్ మరియు రాజు నాయక్ అదేవిధంగా కొడకండ్ల మాజీ ఎఫ్ఏ సిఎస్ డైరెక్టర్ నేతి కృష్ణ,నర్సింగాపురం మాజీ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మధు,వెంకన్న తదితరులు చేరారు. ఈ కార్యక్రమం లో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమనర్సయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం మోహన్,పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా,ఎస్సీ సెల్ అధ్యక్షుడు దర్మరపు బిక్షపతి,బిసి సెల్ అధ్యక్షులు వలబోజు రమేష్, కొడకండ్ల పట్టణ అధ్యక్షులు రవీందర్,డైరెక్టర్ శ్రీనివాస్,బొడొని కుంట తండా గ్రామ అధ్యక్షులు బానోత్ రవి,యూత్ అధ్యక్షులు సురేష్,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీ సిపిఎం ను గెలికిపించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్**



జనగామ/పాలకుర్తి /నవంబర్ 06/ అక్షరం న్యూస్ /ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే ఎన్నికల్లో ప్రజాతంత్ర. సామాజిక. లౌకిక పోరాట శక్తులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు.సోమవారం మండలంలోని మంచుపుల గ్రామంలో సిపిఎం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకర్ల బాబు అధ్యక్షత వహించగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ. మూడు నినాదాలతో సిపిఎం ఎన్నికల్లో ప్రజల ముందుకు పోతుందని చెప్పారు. సిపిఎం కు అసెంబ్లీలో ప్రాతినిద్యం ఇవ్వండి. అని అడుగుతామని అలా ప్రాతినిధ్యం ఇస్తే కార్మికులు, రైతులు. వ్యవసాయ కూలీల మహిళలకు. బడుగు బలహీన వర్గాలకు. విద్యార్థులు. యువకులు. దళితులు. గిరిజనులు వంటి సామాన్యుల హక్కుల కోసం చట్టసభల్లో పోరాడుతామన్నారు. భవిష్యత్ పోరాటాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తుందని. మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని. నియంత్రిత చట్టాలను తీసుకువస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులన్నీ అదాని అంబానీ లాంటి కార్పొరేట్ కుబేర్లకు కట్టబెడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో కేంద్రంలో ఉన్న పార్టీని గద్దదించటం అవసరమని స్పష్టం చేశారు. బిజెపి గెలవకుండా చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు.బిజెపి భావాజలాన్ని ప్రజల మనసుల నుంచి తొలగించేందుకు వివిధ రూపాల్లో ప్రచారం నిర్వహిస్తామన్నారు. గతంలో శాసనసభలో పార్లమెంటులో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్రకు గణనీయమని చరిత్ర ఉందని వివరించారు. కమ్యూనిస్టులు బలంగా చట్టసభల్లో ఉన్న కాలంలోనే ఉపాధి హామీ చట్టం. సమాచార హక్కు చట్టం. అటవీ హక్కుల చట్టాలు వచ్చాయన్నారు.ఆర్థిక సంస్కరణలో ప్రైవేటీకరణకు పెద్దపీట వేయకుండా అడ్డుకట్ట వేసింది కమ్యూనిస్టులేనని అన్నారు. ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల్ని కార్మికుల్ని కాపాడే పోరాటాలు నిర్వహించామన్నారు. ఆ పోరాట చరిత్రను తెలంగాణ ప్రజలు మననం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, కాకర్ల పెద్ద సోమయ్య, కాకర్ల రమేష్, కాకర్ల పద్మ, ఎల్లయ్య, కాకర్ల పెద్దబాబు, కొండయ్య, బిక్షపతి, లక్ష్మి, యాకలక్ష్మి, యాదమ్మ, లచ్చమ్మ, బుచ్చమ్మ, వెంకటయ్య, కాకర్ల ప్రవీణ్, చంద్రమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు

## కేసముద్రం మండలంలో బలంగా వీస్తున్న కాంగ్రెస్ గాలి...

- పార్టీలో చేరుతున్న నాయకులు...
- పెరుగుతున్న కాంగ్రెస్ గ్రాఫ్.ఇతర పార్టీలతో ప్రజల బ్రేకప్...
- కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమిస్తున్న కార్యకర్తలు...
- మురళి నాయక్ గెలుపు ఖాయమంటున్న పరిశీలకులు...



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 6/అక్షరం న్యూస్:-కేసముద్రం మండలంలో కాంగ్రెస్ ఉరకలు వేస్తుంది.రోజురోజుకి ఇతర పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ గూటికి చేరుతున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టి కాంగ్రెస్ నీడన సేద తీరాలని ముందడుగు వేస్తున్నారు.కాగా సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీ యూత్ వైస్ ప్రెసిడెంట్ తోట అఖిల్ తో పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన 60 మంది జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం తోట అఖిల్ మాట్లాడుతూ..మానుకోట నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళి నాయక్ తోనే సాధ్యమవుతుందనే విశ్వాసంతోనే కాంగ్రెస్లో చేరడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా బిఆర్ఎస్ బిజెపి రెండు ఒకటేనని ఈ రెండు పార్టీలు గల్లీలో కొట్లాడుకుంటూ ఢిల్లీలో దోస్తీ చేసుకుంటాయని అన్నారు.బిఆర్ఎస్ కి ఓటేస్తే బిజెపికి ఓటు వేసినట్టేనని పేర్కొన్నారు.నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం మభ్య పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగుల సమస్యలను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో నిరుద్యోగులందరూ బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో అల్లం నాగేశ్వరరావు,బండారు వెంకన్న, చిన్న వెంకన్న,మురళి,గణేష్,సేవల్,మనీకంఠ తదితరులు పాల్గొన్నారు....

## ఇంటింటా తిరుగుతూ ప్రచారం చేస్తున్నా బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు...



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:- మండలంలోని రాజక్కపల్లి లో సోమవారం ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ప్రస్తుత రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామంలోని ఇంటింటికి బి ఆర్ ఏస్ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ వార్డుల్లో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించుకుంటు,ఇంటింటికి తిరిగి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు అందజేశారు,ఈ నెల 30 న జరిగే శాసనసభ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా కొప్పుల ఈశ్వర్ మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల సతీష్ ,గ్రామ సర్పంచ్ బోడకుంటి రమేష్, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఉప సర్పంచ్ మోత్కూరి మంగశేఖర్, బి ఆర్ఎస్వి నాయకులు బొడ్డు సంతోష్,టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్రి పోచయ్య,వార్డు సభ్యులు పత్తిపాక మనోహర్ ,పత్తిపాక సురేష్,సైరా యూత్ అధ్యక్షులు బొడ్డు రమేష్, గౌడ సంఘం ఉప అధ్యక్షులు బూరగడ్డ సంతోష్,మరియు వెంకటేష్,శేఖర్,మధు వెంకటేష్,లక్ష్మణ్,లక్ష్మరాజం లక్ష్మణ్, మరియు యూత్ సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు.వార్డుల్లో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించుకుంటు.ఇంటింటికి తిరిగి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కర పత్రాలు అందజేశారు.ఈ నెల 30 న జరిగే శాసనసభ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా కొప్పుల ఈశ్వర్ గారికి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు, పాటు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత దంతవైద్య శిబిరం




భద్రాద్రికొత్తగూడెం జిల్లా /కొత్తగూడెం /నవంబర్ 6/అక్షరంన్యూస్ :

నవ లిమిటెడ్, పాల్వంచ వారి కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి కార్యక్రమాలలో భాగంగా నవభారత్ ఉన్నత పాఠశాల తెలుగు మీడియం ప్రభుత్వ విద్యార్థులకు నవ లిమిటెడ్ పాల్వంచ వారు, రోహిణి ఫౌండేషన్ హైదరాబాద్ వారు సంయుక్తంగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా రోహిణి ఫౌండేషన్ డైరెక్టర్ డా.సి.హెచ్. సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఈ దంత వైద్య శిబిరంలో "ఒరల్ కేర్, ఐరన్ హెల్దీ చైల్డ్ "అనే కార్యక్రమంతో విద్యార్ధిని విద్యార్థులకు సంబందించిన దంత పరీక్షలు అన్ని నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపటం, ఇలాంటి దంత వైద్య శిబిరాన్ని నవ లిమిటెడ్ ఏర్పాటు చేయటం ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి జనరల్ మేనేజర్ హెచ్.ఆర్. శ్రీ వి.వి రాజేశ్వరరావు, చీఫ్ ఆడ్మినిస్ట్రేటర్ సి.యస్.ఆర్, డి.శ్యామ్ సుందర్, నవభారత్ పబ్లిక్ స్కూల్ - ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్.వి.ఎస్ రెడ్డి, నవభారత్ ఉన్నత పాఠశాల హెడ్ మిస్ట్రెస్ జ్యోతి, డా?విమలా రెడ్డి, రోహిణి ఫౌండేషన్ వైద్య సిబ్బంది, ఉన్నత పాఠశాల సిబ్బంది, పాఠశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## డీసీసీబీ వైస్ చైర్మన్ మరియు బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు




కొడకండ్ల, నవంబర్06 (అక్షరం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గంలోని కొడకండ్ల మండలం నర్సిగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూనేముంతల గోపాల్, గోపాల్దాస్ శ్యాంసుందర్,చెన్న బోయిన మల్లయ్య,డీసీసీబీ వైస్ చైర్మన్ కుందురు వెంకటేశ్వర్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.సిందె రామోజీ వారికి బిఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్,సీనియర్ నాయకులు బాకీ ప్రేమ్ కుమార్,మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్,ఉప సర్పంచ్ కప్పల శ్రీను,ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ బూర్గు సోమేశ్,రైతు బంధు అధ్యక్షులు కప్పల లింగయ్య,రైతు బంధు అధ్యక్షులు కె.లింగయ్య, వార్డ్ మెంబర్ గోపాల్దాస్ భాను,కె రాజలు,పి.యాకేశ్,పి.కిరణ్,జి. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే

**సిపిఎం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి. ..**



జనగామ జిల్లా/తరిగొప్పుల/అక్టోబర్ 6/అక్షరం న్యూస్:ప్రజల పక్షాన అనునిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని వామపక్ష, ప్రజాతంత్ర, సామాజిక, లౌకిక, పోరాట శక్తులకు మద్దతు ఇచ్చి అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కనకా రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంలో గతంలో కాంగ్రెస్ ,టీఆర్ఎస్ కు అవకాశం ఇచ్చారని ఈసారి సిపిఎం అభ్యర్థి అయిన మోక కనక రెడ్డి తనను ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కలిసి ఓటును అభ్యర్థించారు. అనంతరం సిపిఎం తరిగొప్పుల నర్మెట్ట మండలాల పార్టీ ఇంఛార్జి భూక్యా చందు నాయక్ అధ్యక్షత వహించగా సిపిఎం జనగామ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అనునిత్యం ప్రజా పోరాటాలలో ప్రజల పక్షుల పోరాడుతున్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇస్తే కార్మికులు, రైతులు , వ్యవసాయకూలీలు మహిళలకు, బడుగు,బలహీన వర్గాలకు, విద్యార్థులు, యువకులు, దళితులు, గిరిజనులు వంటి సామాన్యుల హక్కుల కోసం చట్ట సభల్లో పోరాడుతానన్నారు.భవిష్యత్ పోరాటాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. గతంలో శాసన సభలో పార్లమెంట్‌లో కమ్యూనిస్టులు నిర్వహించిన పాత్రకు గణమైన చరిత్ర ఉందని వివరించారు. కమ్యూనిస్టులు బలంగా చట్టసభల్లో ఉన్న కాలంలోనే ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల చట్టాలొచ్చాయన్నారు. ఆర్థిక సంస్కరణల్లో ప్రయివేటీకరణకు పెద్ద పీట వేయకుండా అడ్డుకట్ట వేసింది కమ్యూనిస్టులేనన్నారు. ఎల్ఐసీ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగుల్ని, కార్మికులను కాపాడే పోరాటాలు నిర్వహించామన్నారు. ఆ రకంగా కమ్యూనిస్టుల పోరాట చరిత్ర మరవలేనిదన్నారు. ఆ పోరాట చరిత్రను జనగామ ప్రజలు మననం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలోనే రాబోయే కాలంలో శాసన సభలో కమ్యూనిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ ప్రజల ముందుకు వస్తున్నామని చెప్పారు. గతంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రస్తుతం రాష్ట్రాన్ని దేశాన్ని బారాస, బీజేపీ పాలిస్తున్న ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నామని ఈ దేశాన్ని చిన్నాభిన్నం చేస్తున్నదనీ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నదనీ, నియంతృత్వ చట్టాలను తీసుకొస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులన్నీ అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కుబ్జేరులకు కట్టబెడుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో టిఆర్ఎస్ బిజెపిలను గద్దెదించటం అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న, మండల నాయకులు మహేందర్ ,పాండ్యాల అంజయ్య, చింతల బుచ్చయ్య శ్రీనివాస్, పాండ్యాల రమేష్, చింతల రాజు, యోహాన్, సమ్మయ్య, గట్టయ్య, నరసింహులు, పర్షి, చామంతుల సంపత్, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# ఆవుల రాజిరెడ్డి బీఆర్ఎస్ పార్టీకి కోవర్టు...?

**.నర్సాపూర్ ప్రెస్ మీట్ లో గాలి అనిల్ కుమార్, ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి**

**ఈ నెల 8న నామినేషన్ వేస్తాం**



మెదక్ బ్యూరో/ నర్సాపూర్/ నవంబర్06( అక్షరం న్యూస్ ):

మెదక్ జిల్లా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీకి కోవర్టుగా వ్యవహరిస్తున్నాడని, అధిష్టానం పునరాలోచన చేసి గాలి అనిల్ కుమార్ ను అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ సీనియర్లు ముక్తకంఠంతో పేర్కొన్నారు. సోమవారం నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో గాలి అనిల్ కుమార్, ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి.. తీవ్ర స్వరంతో మాట్లాడారు.... మొదటినుంచి ఆవుల రాజిరెడ్డి, కంటారెడ్డి తిరుపతిరెడ్డి వీరు ఎరువులు బిఆర్ఎస్ పార్టీకి కోవర్ధులుగానే వ్యవహరించారని విమర్శించారు. కాంగ్రెస్ నుండి టిఆర్ఎస్ పార్టీలో చేరేందుకే ఆవుల రాజిరెడ్డి ఒంటెద్దు పొగడలు పోతున్నారని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుండి ఇప్పటివరకు ఎవరితో కూడా సంబంధం పెట్టుకోకుండా ఒంటరిగానే గ్రామాల్లో తిరుగుతూ ప్రచారం చేయడం ఏమిటని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెట్టి ఎందుకే అవునా రాజిరెడ్డి దొంగ దారిలో వెళ్లి అభ్యర్థిగా ప్రకటించుకున్నారన్నారు.

**ఈనెల 8వ తేదీన గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు...**

నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గాలి అనిల్ కుమార్ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆంజనేయులు గౌడ్, రవీందర్ రెడ్డి ప్రకటించారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని భరోసానిచ్చారు. కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని అన్ని విధాల ముందుకు నడిపించిన గాలి అనిల్ కుమార్ వెంటే ప్రజలు ఉన్నారని వారు పేర్కొన్నారు.



## కాంగ్రెస్, బిజెపిల నుండి గులాబీ పార్టీలోకి వలసలు వెల్లువ..

హనుమకొండ/ పరకాల/ నవంబర్ 06, అక్షరం న్యూస్.

ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేకపోవడంతో గులాబీ పార్టీలోకి పెద్ద ఎత్తున కాంగ్రెస్, బిజెపి నాయకులు చేరుతున్నారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామం నుండి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన యువ నాయకులు ఆ పార్టీలకు రాజీనామా చేస్తూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బి.ఆర్.ఎస్.లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మోసపూరిత రాజకీయాలు,బిజెపి మత రాజకీయాలు నచ్చకనే ఆ పార్టీలను వీడుతున్నారన్నారు. బి.ఆర్.ఎస్.ప్రభుత్వంతోనే యువతకు బంగారు భవిష్యత్ ఉంటుందని బి.ఆర్.ఎస్.గెలుపుకోసం యువత ముందుండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, మండల నాయకులు నందికొండ గణపతి రెడ్డి, నందికొండ జైపాల్ రెడ్డి, సర్పంచ్ తిప్పర్తి సాంబశివ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కొడేపాక కుమారస్వామి,గ్రామ అధ్యక్షులు తాల్లపెళ్ళి రమేష్, నాయకులు పాడి చంద్రారెడ్డి, వర్దం శ్రీధర్ రెడ్డి, తాళ్లపెల్లి రవీందర్, వర్ణం సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి...



సూర్యాపేట/నేరేడుచర్ల/నవంబర్ 6 (అక్షరం న్యూస్):-

మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విశ్వరూప మహాసభ కార్యక్రమంలో భాగంగా ఏబిసిడి వర్గీకరణ చట్టబద్రత కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తూ నవంబర్ 11వ తారీఖున చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభ పర్యటన గ్రామంలో విజయవంత చేయాలని అనుబంధాల సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడవల్లి చంద్రయ్య మాదిగ మండల టౌన్ కన్వీనర్ ఇంజమూర్ పున్నయ్య మాదిగ మండల కన్వీనర్ ఎడవల్లి అరుణ్ మాదిగ మండల నాయకులు ఉబ్బ పెల్లి సైదులు మాదిగ నేరేడుచర్ల మండలాలలో మండలంలో దాసారం ముకుందపురం కల్లూరు గ్రామాలలో ఎమ్మార్పీఎస్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది పలు గ్రామాల ఎంఆర్పిఎస్ నాయకులు నగరికంటి దానియేలు రాకేష్ హుస్సేను లక్ష్మయ్య గజగంటి సుదర్శన్ పాత కోటి అర్జున్ ఉప్పెల్లి ప్రవీణ్ పల్లె నాగయ్య శీను అన్ని గ్రామాల పెద్దలు ఎంఆర్పిఎస్ మహిళా కార్యకర్తలు విద్యార్థి విద్యార్థులు మేధావులు అందరూ పాల్గొని పోస్టర్ ఆవిష్కరణ విజయవంతం చేసి విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుకున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609